


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :19 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 21 - సెప్టెంబర్- 2025

## తొక్కుకుంటూ వెళ్లాల్సిందే: కవిత


2

- రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరన్న జాగృతి అధ్యక్షురాలు
- కాంగ్రెస్ లోకి వెళ్లే ఆలోచన తనకు లేదని స్పష్టత
- చింతమడకలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటానని వెల్లడి

### సుప్రీం తీర్పు తర్వాతే "స్థానిక ఎన్నికలు"

## 'కవిత పార్టీ'పై సీఎం రేవంత్ ఏమన్నారంటే!

- 2018 ఎన్నికల్లో తెలంగాణలోనూ ఓట్ల చోరీ
- మీడియాతో ఇష్టాగోష్టిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణ విషయంలో వేచిచూస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.
- రాష్ట్ర ప్రభుత్వంపై రైతుల్లో వ్యతిరేకత సృష్టించి తద్వారా బీఆర్ఎస్‌కు మేలు చేయాలనుకుంటోందని అన్నారు.



హైదరాబాద్ : రాష్ట్రపతి, గవర్నర్లు తమ ముందుకు వచ్చిన బిల్లులపై 90 రోజుల్లోపు నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వుపై రాష్ట్రపతి స్పష్టత కోరిన నేపథ్యంలో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తుది తీర్పు వచ్చే వరకూ తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణ విషయంలో వేచిచూస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఢిల్లీలోని అధికార నివాసంలో సీఎం విలేకర్లతో నిర్వహించిన చిట్?చాట్?లో మాట్లాడారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులతోపాటు, రాష్ట్రంలో రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తూ పంపిన మరో బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్ద పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. మిగతా..2లో

### బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకుంటున్నట్లు

## బీఆర్ఎస్ దొంగ వీడియోలు..

### మంత్రి సీతక్క తీవ్ర ఆరోపణలు



- మహిళలకు ఉచిత ప్రయాణంపై బీఆర్ఎస్ వాళ్లు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు.
- మహిళల బాగు కోరే ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అని, దొంగ వీడియోలను బీఆర్ఎస్ మాయ మాటలను మహిళలు నమ్మొద్దని సూచించారు. మిగతా..2లో

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ. 12 కోట్ల గంజాయి స్వాధీనం

- సంచిలో కోట్లాది రూపాయల విలువైన హైడ్రోఫోనిక్ గంజాయి తరలింపు
- దుబాయ్ నుంచి వచ్చిన ప్రయాణికురాలి వద్ద నుండి స్వాధీనం
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు రూ. 12 కోట్ల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒక సంచిలో తరలిస్తున్న మిగతా..2లో

## తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి

- ప్రకృతిని ఆరాధించే గొప్ప వేడుకగా అభివర్ణన
- రాష్ట్ర ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమన్న ముఖ్యమంత్రి
- తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని వెల్లడి
- తొమ్మిది రోజుల పాటు వేడుకలు వైభవంగా జరపాలని ఆకాంక్ష



హైదరాబాద్: తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతిని, పూలను ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, మహిళల ఔన్నత్యానికి ప్రతీక అని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల ఐక్యతకు, కష్టసుఖాలను కలిసి పంచుకునే వారి సామూహిక జీవన విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు. మిగతా..2లో

## కర్నూలు ఉల్లి రైతులకు శుభవార్త.. అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం


2


- ఉల్లి రైతులకు చంద్రబాబు సర్కార్ భరోసా..
- హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం
- 24,218 మంది రైతులకు లబ్ధి చేకూర్చనున్న ప్రభుత్వ నిర్ణయం
- కిలో రూ.12 చొప్పున ఉల్లి కొనుగోలుకు సర్కార్ చర్యలు
- జగన్ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారన్న టీడీపీ విమర్శ
- రాయలసీమకు హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా నీటిని విడుదల చేశామన్న తిక్కారెడ్డి
- రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టీకరణ

అమరావతి : రాష్ట్రంలో ఉల్లి ధరల పతనంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కర్నూలు జిల్లా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. రైతుల కన్నీళ్లు తుడిచేందుకు హెక్టారుకు రూ.50,000 చొప్పున ఆర్థిక సాయం

# మాచర్లలో స్వచ్ఛాంధ్ర

# స్వర్ణాంధ్ర ప్రజావేదిక సభ

- మాచర్లలో అరాచకాలను సహించబోమని గట్టి హెచ్చరిక
- పల్నాడు జీవనాడి వరికెపుడిశెల ప్రాజెక్టు పూర్తికి చంద్రబాబు హామీ
- మాచర్ల మున్సిపాలిటీకి రూ. 50 కోట్ల అదనపు నిధులు
- మాచర్లలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు నిర్ణయం
- 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్న సీఎం


2లో

అమరావతి : "మాచర్లకు అసలైన స్వాతంత్ర్యం వచ్చింది... ఇక్కడి ప్రజల ముఖాల్లో కనిపిస్తున్న సంతోషం శాశ్వతంగా ఉండాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో నిర్వహించిన 'ప్రజావేదిక' సభలో ఆయన ప్రసంగిస్తూ, ఈ ప్రాంతంలో గతంలో జరిగిన అరాచకాలపై తీవ్రంగా స్పందించారు. రౌడీయిజం, విధ్వంసాలకు పాల్పడితే ఇకపై చూస్తూ ఊరుకోబోమని, అలాంటి వారి ప్రవర్తన మార్చుకోకపోతే ప్రజలు క్షమించరని ఆయన గట్టిగా హెచ్చరించారు. తనను గతంలో మాచర్లకు రానీయకుండా ఇంటికి తాళ్లు కట్టిన వారే, తమ మెడలకు ఉరితాళ్లు వేసుకున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పరిసరాల్లోని చెత్తతో పాటు రాష్ట్రంలోని రాజకీయ చెత్తను కూడా పూర్తిగా తొలగిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

పలనాడు అభివృద్ధి నా బాధ్యత

పల్నాడు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "పల్నాడులో తలసరి ఆదాయం తక్కువగా ఉంది.

## తిరుమల పరకామణిలో వంద కోట్ల రూపాయల దోపిడీ జరిగిందన్న లోకేశ్


2

- దొంగతనం వెనుక వైసీపీ నేతల హస్తం ఉందని ఆరోపణ
- మాజీ సీఎం జగన్, భూమనపై లోకేశ్ ఫైర్
- దోచిన సొమ్ముతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని ఆరోపణ

అమరావతి : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి పరకామణిలో వంద కోట్ల రూపాయలకు పైగా

### పరాధీనతే మన నిజమైన శత్రువు

## అన్న ప్రధాని మోదీ

- ఆత్మనిర్భర్ భారత్‌తోనే ప్రపంచంలో గౌరవం అని స్పష్టం
- విదేశీ షిప్పింగ్‌పై ఏటా రూ.6 లక్షల కోట్ల భారీ వ్యయం
- మన రక్షణ బడ్జెట్‌కు సమానమైన మొత్తమని వెల్లడి
- కాంగ్రెస్ విధానాలతోనే షిప్పింగ్ రంగం కుప్పకూలిందని విమర్శ



ఢిల్లీ : భారతదేశానికి అసలైన శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ బలోపేతానికి, ప్రపంచ గౌరవానికి స్వావలంబన ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు. హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ, గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో శనివారం జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రపంచంలో మనకు పెద్ద శత్రువులెవరూ లేరు. ఇతర దేశాలపై ఆధారపడటమే మన ఏకైక నిజమైన శత్రువు. ఈ పరాధీనత అనే శత్రువును మనమందరం కలిసి ఓడించాలి" అని మోదీ పిలుపునిచ్చారు. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుందని, 140 కోట్ల మంది ప్రజల భవిష్యత్తును

### ట్రంప్ H-1B బ్లండర్

## భారత్‌కు గోల్డెన్ ఛాన్స్

ట్రంప్ ఒక్క తప్పుతో భారత్‌కు సువర్ణ అవకాశం- భారతీయ ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, వైద్యులు, స్టార్టప్ ఫౌండర్స్ స్వదేశానికి తిరిగొచ్చే ఛాన్స్- భారత్ జీడీపీ 1 శాతం పెరిగే ఛాన్స్?!

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఒక తప్పుడు నిర్ణయం భారత్‌కు కలిసిరానుంది. హెచ్-1బీ వీసా ఫీజును రూ.6 లక్షల నుంచి రూ.88 లక్షలకు అమెరికా పెంచడం అనేది మన దేశానికి గోల్డెన్ ఛాన్స్‌లా మారనుందని నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ సహా పలువురు పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మరోవైపు విదేశీ నిపుణుల రాకను నియంత్రిస్తే, దాని వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతుందని అమెరికా కాంగ్రెస్ చట్టసభ సభ్యుడు రాజా కృష్ణమూర్తి అంచనావేశారు. ఇక హెచ్1బీ వీసా ఫీజు పెంపు వల్ల అమెరికా సాంకేతిక రంగంలో సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని జో బైడెన్‌కు సలహాదారుగా వ్యవహరించిన అజయ్ భూటోరియా తెలిపారు. ఓవరాల్?గా చూసుకుంటే ట్రంప్ చేసిన తప్పిదం వల్ల భారత్?కు సువర్ణావకాశం వచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.


రిటర్న్? టు ఇండియా

రానున్న మూడేళ్లలో హెచ్-1బీ వీసాల గడువు ముగిస్తే, లక్షలాది మంది భారతీయ టెక్, ఐటీ నిపుణులు స్వదేశానికి తిరిగొస్తారు. వీరంతా ప్రస్తుతం ఇంజినీర్లు, మిగతా..2లో

### భారత్‌కు బలహీనమైన ప్రధాని

## వీసా రుసుము పెంపుపై కాంగ్రెస్ విమర్శలు

- వీసా రుసుమును ట్రంప్ పెంచడాన్ని ఖండించిన కాంగ్రెస్?- మోదీపై విమర్శలు
- భారత్‌కు ఒక బలహీనమైన ప్రధాని ఉన్నారని లోక్‌సభ విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శించారు.


2

ఢిల్లీ : హెచ్1బీ వీసాల దరఖాస్తు ఫీజును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా పెంచిన వేళ ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్‌కు ఒక బలహీనమైన ప్రధాని ఉన్నారని లోక్‌సభ విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 2017లో ఇప్పటికే పెట్టిన పోస్ట్?ను ట్యాగ్? చేశారు. అప్పుడు వీసా సమస్యపై ట్రంప్?తో డొనాల్డ్ ట్రంప్?తో చర్చించనందుకు ప్రధాని ప్రశ్నించారు. ఇప్పుడు "నేను మళ్లీ చెబుతున్నాను. దేశానికి బలహీనమైన ప్రధానమంత్రి ఉన్నారు" అంటూ రాహుల్ పోస్ట్ చేశారు.

### బర్త్‌డే రిటర్న్ గిఫ్ట్ భారతీయులను ఆందోళనకు గురిచేస్తోంది!

అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్ నుంచి వచ్చిన బర్త్‌డే రిటర్న్ గిఫ్ట్ భారతీయులను ఆందోళనకు గురిచేస్తోందని

## మొదటి పేజి తరువాయి

### శంషాబాద్ విమానాశ్రయంలో రూ. 12 కోట్ల గంజాయి స్వాధీనం

భారీ విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని డీఆర్ఐ అధికారులు సీజ్ చేశారు. దుబాయ్ నుంచి వచ్చిన ఒక ప్రయాణికురాలి వద్ద దీనిని గుర్తించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గంజాయి తరలించిన ప్రయాణికురాలిని ఎన్డీపీఎస్ చట్టం 1985 కింద అరెస్టు చేసి విచారణ చేస్తున్నారు. హైడ్రోఫోనిక్ గంజాయి ఒక నిషేధిత మత్తు పదార్థం. దీని అక్రమ రవాణా, నిల్వ, విక్రయంపై భారతదేశంలో కఠినమైన శిక్షలు అమల్లో ఉన్నాయి. ఈ నేరం యొక్క తీవ్రతను బట్టి కోర్టు విచారణ కొనసాగుతోంది.

### తిరుమల పరకామణిలో వంద కోట్ల రూపాయల దోపిడీ జరిగిందన్న లోకేశ్

భారీ దొంగతనం జరిగిందని, దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని సహజ వనరులతో పాటు చివరకు భక్తులు పవిత్రంగా భావించే శ్రీవారి సొత్తును కూడా వదల్లేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. జగన్... దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ చేశారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్... చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. కోట్ల సొత్తు కొల్లగొట్టారు. ఈ డబ్బు రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టారు. ఇందులో వాటాలను తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు టీటీడీ చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించారు. అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్ళవద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దు అని.. నాడు జగన్మోహన్ రెడ్డికి బతిమాలి చెప్పారు చంద్రబాబు గారు... అయినా వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామీ... ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా ఏం జరుగుతుందో తెలిసినప్పటికీ జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడి, గుడిలో హుండీని దోచేసిన పాపాల గత పాలకుడు జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. రేపు నిందితులే వైసీపీ పాపాల చిట్టా విప్పబోతున్నారు" అంటూ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు వీడియోను కూడా పంచుకున్నారు.

### పరాధీనతే మన నిజమైన శత్రువు అన్న ప్రధాని మోదీ

ఇతరుల చేతుల్లో పెట్టలేమని ఆయన అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశం తప్పనిసరిగా ఆత్మనిర్భర్‌గా మారాలని ఆయన అభిప్రాయపడ్డారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలపై ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో నౌకా నిర్మాణాన్ని ప్రోత్సహించకుండా, విదేశీ నౌకలకు అద్దె చెల్లించడానికే వారు ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. దీనివల్ల దేశంలో షిప్పింగ్ రంగం పూర్తిగా కుప్పకూలిందని, 90 శాతం వాణిజ్యం కోసం విదేశీ నౌకలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. "ప్రపంచవ్యాప్తంగా సరుకు రవాణా కోసం విదేశీ షిప్పింగ్ సంస్థలకు భారత్ ఏటా దాదాపు రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తోంది. ఈ మొత్తం మన రక్షణ బడ్జెట్‌తో దాదాపు సమానం" అని మోదీ వివరించారు. అమెరికా ఇటీవల హెచ్-1బీ వీసాలపై భారీగా ఫీజులు విధించడం, భారత దిగుమతులపై సుంకాలు కొనసాగించడం వంటి పరిణామాల నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

### తొక్కుకుంటూ వెళ్లాల్సిందే: కవిత

హైదరాబాద్: రాజకీయాల్లో ఎవరూ ఎవరికీ చోటివ్వరని, తొక్కుకుంటూ ముందుకు వెళ్లాల్సిందేనని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు విషయమై ఇంకా ఆలోచించలేదని చెప్పారు. కాంగ్రెస్ లోకి వెళతారన్న ప్రచారాన్ని కవిత తిప్పికొట్టారు. తనకు ఆ ఆలోచనే లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఎవరూ తనను సంప్రదించలేదని తేల్చిచెప్పారు. హరీశ్ రావుతో విభేదాలపై స్పందిస్తూ.. కాళేశ్వరం అంశంలో తప్ప హరీశ్ రావుపై తనకెలాంటి కోపంలేదన్నారు. నీటిపారుదల శాఖలో ఫైళ్లు నేరుగా ముఖ్యమంత్రి వద్దకే వెళుతున్నాయని 2016లోనే తాను కేటీఆర్ కు సూచించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ, హరీశ్‌రావు, సంతోష్ సోషల్ మీడియాలు తనపై చేస్తున్న దాడిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కాగా, ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకలకు తాను హాజరవుతానని కవిత తెలిపారు.

#### ఆల్మట్టి విషయంలో సుప్రీంకు వెళతాం..

ఆల్మట్టి ఆనకట్ట పెంపు విషయంలో కర్ణాటక ప్రభుత్వ తీరుపై కవిత మండిపడ్డారు. సుప్రీంకోర్టు స్టే విధించినా అక్కడి సర్కారు లెక్కచేయడంలేదని విమర్శించారు. కర్ణాటకను అడ్డుకోకుంటే కృష్ణా నదిలో నీటి చుక్క కూడా మిగలదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టిపై వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. లేదంటే జాగృతి తరఫున తామే అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని ప్రభుత్వాన్ని కవిత హెచ్చరించారు.

### బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకుంటున్నట్లు బీఆర్ఎస్ దొంగ వీడియోలు..

హైదరాబాద్: బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకుంటున్నట్లు బీఆర్ఎస్ వాళ్లు దొంగ వీడియోలు క్రియేట్ చేస్తున్నారని మంత్రి సీతక్క ఆరోపించారు. మహిళలకు ఉచిత ప్రయాణంపై బీఆర్ఎస్ వాళ్లు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని మండిపడ్డారు. శనివారం యూసుఫ్ గూడాలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో జరుగుతున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళల బాగు కోరే ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అని, దొంగ వీడియోలను బీఆర్ఎస్ మాయ మాటలను మహిళలు నమ్మొద్దని సూచించారు.

ఎక్స్‌లో న్యూడ్ వీడియోలు, న్యూడ్ వీడియో కాల్.. రూ.3.80 కోట్లు కొల్లగొట్టిన స్కామర్లు

నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల పట్ల దుర్మార్గంగా వ్యవహరించిందని ఆరోపించారు. మహిళలు రూపాయి రూపాయి ఆదా చేసుకొని అభయహస్తం ద్వారా రూ. 1800 కోట్లు జమ చేస్తే.. ఆ డబ్బులు కూడా కేసీఆర్ ప్రభుత్వం మింగేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు. దాదాపు రూ.3,500 కోట్ల మేర వడ్డీ రుణాలు ఎగొట్టిందని ఆరోపించారు. ఏడాదికి రూ.100 బతుకమ్మ చీర ఇచ్చి 100 సార్లు ప్రచారం చేసుకున్నారని, నాసిరకం చీరలు ఇచ్చి మహిళలను అగౌరపరిచారని అన్నారు. ప్రజా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసే పాటలు రాయిస్తున్నారు. బతుకమ్మ పండుగను రాజకీయాలతో కలుషితం చేస్తున్న దుర్మార్గులు బీఆర్ఎస్ నాయకులు అని ఫైర్ అయ్యారు.

తెలంగాణలో దారుణం.. సాక్షాత్తు కలెక్టరేట్‌లో లైంగిక వేధింపులు

బతుకమ్మ పాటలు కాకుండా బీఆర్ఎస్ పాటలతో బతుకమ్మలాడుతూ బతుకమ్మను అవమానిస్తున్న బీఆర్ఎస్‌కు మహిళలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అందరూ సంతోషంగా ఉంటే బీఆర్ఎస్‌కు నచ్చదన్నారు. వాళ్లకు అధికారం పోయింది కాబట్టి అన్ని అనర్థాలే కనిపిస్తాయన్నారు. సొంత ఆడబిడ్డ కవిత ఫోన్లు టాప్ చేసిన బీఆర్ఎస్ పెద్దలు.. తెలంగాణ ఆడబిడ్డల మంచిని ఎట్టి పరిస్థితుల్లో కోరుకోరని సీతక్క చెప్పుకొచ్చారు.

### ఉల్లి రైతులకు చంద్రబాబు సర్కార్ భరోసా.. హెక్టారుకు రూ.50,000 ఆర్థిక సాయం

అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన వెల్లడించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై రూ.100 కోట్లకు పైగా భారం పడినా, రైతుల సంక్షేమానికే ప్రాధాన్యత ఇచ్చిందని కొనియాడారు. ఖరీఫ్ సీజన్‌లో కర్నూలు జిల్లా వ్యాప్తంగా 45,278 ఎకరాల్లో ఉల్లి సాగు చేసిన 24,218 మంది రైతులకు ఈ సాయం ద్వారా లబ్ధి చేకూరుతుందని తిక్కారెడ్డి వివరించారు. అంతేకాకుండా, ఉల్లి ధర కిలోకు రూ.12 కంటే తగ్గకుండా చూసేందుకు ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తోందని, తద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతు పక్షపాతిగా నిలుస్తోందని అన్నారు. గత జగన్ ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారని తిక్కారెడ్డి ఆరోపించారు. "జగన్ రెడ్డి హయాంలో ఉల్లి ధరలు కిలోకు రెండు, నాలుగు రూపాయలకు పడిపోయి రైతులు రోడ్డున పడ్డారు. క్వింటా ధర రూ.517కు పడిపోవడంతో కూలీ ఖర్చులు కూడా రాని దయనీయ పరిస్థితిని ఎదుర్కొన్నారు. ఎన్నికల ముందు రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి, రైతులను మోసం చేశారు" అని ఆయన విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2016, 2018 సంవత్సరాల్లో మార్కెట్ జోక్యం చేసుకుని లక్షల క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఉల్లి రైతులే కాకుండా, అన్ని రకాల రైతులను ఆదుకుంటోందని తిక్కారెడ్డి తెలిపారు. ఏడాదికి రూ.20,000 పెట్టుబడి సాయం హామీలో భాగంగా ఇప్పటికే తొలి విడతగా రూ.7,000 జమ చేసిందని, మామిడి, పొగాకు, కోకో, కాఫీ రైతులకు సైతం అండగా నిలుస్తోందని చెప్పారు. రాయలసీమ రైతుల ప్రయోజనాల కోసం హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు ద్వారా కేవలం 100 రోజుల్లో 1,800 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి చంద్రబాబు చారిత్రక ఘనత సాధించారని ప్రశంసించారు. టమాటా రైతుల కోసం పత్తికొండలో త్వరలోనే టమాటా జ్యూస్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నారా లోకేశ్ కృషి చేస్తున్నారని, కర్నూలును ఇండస్ట్రీ హబ్‌గా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తిక్కారెడ్డి పేర్కొన్నారు.

### తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి

రాష్ట్రంలోని ఆడపడుచులందరూ ఈ పూల పండుగను సంతోషంగా, కలిసికట్టుగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ తొమ్మిది రోజుల ఉత్సవాలను రాష్ట్ర ప్రజలందరూ ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# మాచర్లలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రజావేదిక సభ

## మొదటి పేజి తరువాయి

మాచర్ల, గురజాల ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఇతర ప్రాంతాలతో సమానంగా నిలుపుతాం," అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ప్రాంత రైతుల జీవనాడి అయిన వరికెపుడిశెల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్ష మందికి తాగునీరు అందుతుందని వివరించారు. మొదటి దశలో 1.45 టీఎంసీలు, రెండో దశలో 6.3 టీఎంసీల సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. అలాగే, జల్ జీవన్ మిషన్ ద్వారా రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని తెలిపారు.

పోలవరం నుంచి నదుల అనుసంధానం వరకు

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం విధ్వంసం చేసిందని చంద్రబాబు ఆరోపించారు. "మేం 76 శాతం పనులు పూర్తి చేస్తే, ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలుపెట్టి



పోలవరం డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయేలా చేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు పునర్నిర్మాణ పనులు చేపట్టింది. 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం" అని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోని నదుల అనుసంధానంపై కూడా ఆయన కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే గోదావరి-కృష్ణా నదులను కలిపామని, త్వరలోనే గోదావరిని వంశధారతో, ఆ తర్వాత పెన్నా నదితో అనుసంధానిస్తామని తెలిపారు. సమర్థవంతమైన నీటి నిర్వహణ వల్లే ఈ ఏడాది రాష్ట్రంలోని 94 శాతం రిజర్వాయర్లు నిండాయని గుర్తుచేశారు.

#### రైతులకు, స్థానిక ప్రజలకు వరాలు

ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గానికి పలు వరాలు ప్రకటించారు. మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి అదనంగా రూ. 50 కోట్లు కేటాయిస్తున్నామని, వంద పడకల ఆసుపత్రిని కూడా మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి నిర్మించాలనే ఆలోచన ఉందన్నారు. రైతుల కోరిక మేరకు ఈ ప్రాంతానికి మిర్చి బోర్డు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పంట నాణ్యతపై దృష్టి పెట్టాలని రైతులకు సూచిస్తూ, అధిక దిగుబడి కోసం యూరియా వంటివి వాడొద్దని, ఇప్పుడు అంతర్జాతీయంగా పంటలను పరీక్షించాకే కొనుగోలు చేస్తున్నారని గుర్తుచేశారు. చారిత్రక పల్నాటి వీరారాధన ఉత్సవాలను ఇకపై ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుందని ఆయన ప్రకటించారు.

# భారత్‌కు బలహీనమైన ప్రధాని- వీసా రుసుము పెంపుపై కాంగ్రెస్ విమర్శలు

## మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. హెచ్1బీ వీసాలు పొందుతున్న వారిలో 70 శాతం మంది భారతీయులే ఉండటంతో ఆ ప్రభావంపై దేశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే 50 శాతం సుంకాల కారణంగా 10 రంగాల్లో భారత్ 2 లక్షల 17 వేల కోట్ల సంపద కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. హౌడీ మోదీని ఉద్దేశిస్తూ, విదేశాంగ విధానం ఈవెంట్లను ఏర్పాటు చేసేదిగా కాకుండా దేశ ప్రయోజనాలను రక్షించేలా ఉండాలని ఖర్గే విమర్శించారు. కౌగిలింతలు, నినాదాలను పక్కనపెట్టి దేశానికి ప్రాధాన్యమిచ్చే విదేశాంగ విధానాన్ని అమలు చేయాలని ఖర్గే పేర్కొన్నారు. "భారత జాతీయ ప్రయోజనాలు అత్యున్నతమైనవి. హగ్స్, నినాదాలు, కచేరీలు విదేశాంగ విధానం కాదు! విదేశాంగ విధానం అంటే మన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడం, భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచడం, సమతుల్యతతో స్నేహాలను నడిపించడం" అని ఆయన అన్నారు.

భారత్?తో అమెరికా యుద్ధం!

అమెరికా ఉద్దేశపూర్వకంగా భారతదేశంతో యుద్ధం చేస్తోందని ఎంపీ మనీశ్ తివారీ ఆరోపించారు. "వాషింగ్టన్ క్రమపద్ధతిలో దాడి చేస్తోంది. వీసా విషయంలో జరిగినది యాదృచ్ఛికం కాదు. మీరు దానిని సందర్భోచితంగా పరిశీలిస్తే, పాకిస్థాన్? ప్రోద్బలంతో అమెరికా చేసిన ముందస్తు కాల్పుల విరమణ ప్రకటన, వైట్ హౌస్‌లో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్‌ను సత్కరించడం, ఆ తర్వాత అమెరికా విధించిన 50% సుంకాలు, సౌదీ- పాక్? రక్షణ భాగస్వామ్యం, ఇవన్నీ అమెరికా మద్దతు లేకుండా జరిగేవి కావు. కాబట్టి, చాలా క్రమబద్ధమైన పద్ధతిలో అమెరికా ఉద్దేశపూర్వకంగా భారత్?తో యుద్ధానికి పాల్పడుతోంది. ఇది ద్వైపాక్షిక సంబంధాలకు మంచిది కాదు" అంటూ ఆయన అభిప్రాయపడ్డారు.

#### దేశం మొత్తం నేడు ప్రధాని మోదీని ప్రశ్నిస్తోంది!

మరో కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా కూడా స్పందించారు. దేశం మొత్తం నేడు ప్రధాని మోదీని ప్రశ్నిస్తోందని అన్నారు ."ఇది కొత్త పరిణామం కాదు. 2017 జులై 5న రాహుల్ గాంధీ ట్వీట్ చేసి, ఇది జరగబోతోందని, ఏదో ఒకటి చేయబోతోందని ప్రధాని మోదీని హెచ్చరించారు. కానీ ఆయన అప్పట్లో, నేటికీ బలహీనమైన ప్రధాని. ఈ రోజు ఫలితమిది. దేశంలోని కోట్లాది మంది యువత నష్టపోనున్నారు. ట్రంప్ రోజూ మనల్ని అవమానిస్తున్నారు. కానీ ప్రధాని మౌనంగా ఉన్నారు" అని ఆయన అన్నారు.

# సుప్రీం తీర్పు తర్వాతే "స్థానిక ఎన్నికలు" – 'కవిత పార్టీ'పై సీఎం రేవంత్ ఏమన్నారంటే!

## మొదటి పేజి తరువాయి

42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో తాము సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పును బట్టి తదుపరి కార్యాచరణ చేపట్టి ముందుకు వెళ్లనున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఉత్తర్వులపై ఏం చేయాలన్న విషయంపై న్యాయనిపుణులతో చర్చించి తగిన విధంగా స్పందిస్తామన్నారు. అవసరమైతే హైకోర్టుకు ఇప్పుడున్న పరిస్థితులు పూర్తిగా వివరించి మరింత గడువు కోరనున్నట్లు వెల్లడించారు. యూరియా విషయంలో రాష్ట్రంపై కేంద్రం కక్ష సాధింపు : బీఆర్?ఎస్?కు మేలు చేయడానికే కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా యూరియా కొరత సృష్టిస్తోందని ఈ విషయంలో కేంద్రం తెలంగాణపై రాజకీయ కక్షసాధింపునకు దిగుతోందని సీఎం రేవంత్? రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంపై రైతుల్లో వ్యతిరేకత సృష్టించి తద్వారా బీఆర్?ఎస్?కు మేలు చేయాలనుకుంటోందని అన్నారు. ఈ సీజన్‌లో రాష్ట్రానికి మొత్తం 9.8 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా, ఇప్పటికి 2 లక్షల టన్నుల కొరత ఉందని తెలిపారు. కేంద్రం ఈ తీరుగా వ్యవహరిస్తుండడంతో మళ్లీ దొరుకుతుందో లేదోనన్న భయంతో రైతులు ఎక్కువ కొనుగోలు చేస్తున్నారని దీనికితోడు రాష్ట్రంలో యూరియా లేదని బీజేపీ, బీఆర్?ఎస్?లు కూడబలుక్కొని ప్రకటనలు చేస్తుండటంతో ప్రజలు వారి వలలో చిక్కుకుంటున్నారని చెప్పారు. హైడ్రాను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు : హైదరాబాద్‌లో ఆక్రమణల తొలగింపునకు ఏర్పాటుచేసిన హైడ్రాను ప్రజలు ఇప్పుడు అర్థం చేసుకుంటున్నారని, నగరంలో ఆక్రమణలు, ముంపు నుంచి కాపాడాలన్న ఉద్దేశం తప్పితే ఇందులో తన వ్యక్తిగత ఎజెండా ఏమీ లేదని రేవంత్? రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులన్నీ రోజుకు 2 సెంటీమీటర్ల వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసినవేనని కానీ ఇప్పుడు కేవలం రెండు గంటల్లోనే 30 నుంచి 50 సెంటీమీటర్ల కుండపోత వర్షం కురుస్తోందన్నారు. ఓ మైనార్టీ నేత మంత్రి అవుతారు : రాష్ట్ర కేబినెట్?లోకి కచ్చితంగా ఒక మైనార్టీ వస్తారని అది ప్రస్తుత ఎమ్మెల్సీ అజారుద్దీనా ఇంకెవరైనానా అన్నది తనేమీ చెప్పలేనని రేవంత్? రెడ్డి తెలిపారు. చట్టసభలో సభ్యుడు కాని వ్యక్తిని కూడా మంత్రివర్గంలోకి తీసుకొని ఆరునెలల్లోపు చట్టసభకు పంపే అవకాశం కూడా ఉంటుంది కదా అని వ్యాఖ్యానించారు. నాడు కొడంగల్‌లోనూ 15 వేల ఓట్ల చోరీ : దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందన్న కాంగ్రెస్? అగ్రనేత రాహుల్‌గాంధీ వాదనల్లో నిజం ఉందని రేవంత్? రెడ్డి అన్నారు. 2018 ఎన్నికల సమయంలో తెలంగాణలో 28 లక్షల ఓట్లు తీసేసినట్లు అప్పటి ఎలక్షన్? అధికారి రజత్‌కుమార్ నాడు అంగీకరించారని గుర్తుచేశారు. తన కొడంగల్ నియోజకవర్గంలో కూడా 15 వేల ఓట్లు తొలగించినట్లు చెప్పారు. ఆనాడు తాను ఈ విషయాలన్నీ బయటపెట్టినట్లు గుర్తుచేశారు. ప్రతిచోటా 5 నుంచి 10 శాతం ఓట్ల చోరీ జరుగుతోందని, ఇది లక్షల మెజార్టీతో గెలిచే అభ్యర్థులపై ప్రభావం చూపకపోయినా 5 నుంచి 10 వేల ఓట్ల తేడా ఉన్న చోట అభ్యర్థుల విజయావకాశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు. కవిత పార్టీ పెడితే ఏం జరుగుతుందో తెలియాలంటే మూడేళ్లు ఆగాలి : మాజీ సీఎం కేసీఆర్ చేసిన పాపాలకు రాష్ట్రంలో ఎంతోమంది యువకులు బలయ్యారని, వాటి కారణంగానే ఇప్పుడు ఆ కుటుంబంలో ముసలం పుట్టిందని రేవంత్? రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అవినీతితో సంపాదించిన సొమ్ముల కోసం ఇప్పుడు వారి కుటుంబ సభ్యులు తన్నుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోశ్‌రావు కవితను లక్ష్యంగా చేసుకున్నారని, ప్రజలు ఎలా చూస్తారన్నది కాలమే చెప్పాలని అన్నారు. అది కేవలం వారి కుటుంబ వ్యవహారమేనని, కవిత పార్టీ పెడితే ఏం జరుగుతుందన్న దానికోసం మూడేళ్లు వేచిచూడాలని తెలిపారు. ఇప్పుడు పార్టీ పెడతామంటున్నవాళ్లు రేప్పొద్దున ఆస్తులు, పదవుల పంపిణీలో రాజీ కుదిరితే తామంతా ఒక్కటే అంటారని అందువల్ల వాళ్లను నమ్మలేమని అన్నారు. గోదావరి జలాల్లో ఎంత ఉపయోగించుకున్నదీ లెక్కలే లేవు : గోదావరి నది జలాల్లో తెలంగాణకు 968 టీఎంసీల హక్కు ఉన్నా అందులో ఇంతవరకూ ఎంత ఉపయోగించుకున్నామన్న లెక్కలే లేవని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ప్రాజెక్టులపై అప్పులకోసం ఒక ప్రాజెక్టు నీటివాటం, ఆయకట్టును మరోదాంట్లో చూపించారని, అందువల్ల ఇప్పటివరకూ ఏ ప్రాజెక్టులో ఎంత నీటిని వాడుతున్నారన్న స్పష్టమైన లెక్కలు లేవన్నారు. ఇప్పుడు తాము దాన్ని తేల్చేపనిలో ఉన్నట్లు చెప్పారు. గోదావరి మిగులుజలాలను తుమ్మిడిహెట్టిలో ఉపయోగించుకొనే అంశంపై మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. కృష్ణాజలాల్లో 904 టీఎంసీలు రాష్ట్రానికి రావాలని కోరుతున్నామని, అందులో నికర, మిగులు, వరదజలాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# ట్రంప్ బ్లండర్- భారత్‌కు గోల్డెన్ ఛాన్స్- ఎలా అంటే?

## మొదటి పేజి తరువాయి

శాస్త్రవేత్తలు, వైద్యులు, స్టార్టప్ ఫౌండర్స్‌గా అమెరికాలో సేవలు అందిస్తున్నారు. సిలికాన్ వ్యాలీలో పొందిన అత్యుత్తమ శిక్షణ, గత కొన్నేళ్లలో పొదుపు చేసుకున్న డబ్బులతో వారు భారత్‌లోకి అడుగుపెడతారు. అమెరికా నుంచి తిరిగొచ్చాక హైదరాబాద్, బెంగళూరు, పుణె, గుర్గావ్ నగరాలను వేదికగా చేసుకొని ప్రపంచానికి మనదేశం సత్తాను చూపుతారనే ఆశాభావ విశ్లేషణలు వెలువడుతున్నాయి.

#### అమెరికా యూనికార్న్‌ల వెనుక మనోళ్లు

దాదాపు రూ.8,800 కోట్లు విలువ కలిగిన కంపెనీలను యూనికార్న్‌లు అని పిలుస్తారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధిక యూనికార్న్ కంపెనీలు అమెరికాలో ఉన్నాయి. అగ్రరాజ్యంలో దాదాపు 700 యూనికార్న్‌లు పనిచేస్తున్నాయి. చైనాలో 400, భారత్‌లో 100కుపైగా యూనికార్న్‌లు ఉన్నాయి. అంటే ప్రపంచంలోని యూనికార్న్‌లలో సగం యూఎస్‌లోనే ఉన్నాయి. 1990వ దశకం నుంచి ఇప్పటి వరకు పెద్దసంఖ్యలో భారతీయ టెకీలను అమెరికన్ కంపెనీలు భర్తీ చేసుకున్న ఫలితంగానే అమెరికాకు ఇంతపెద్ద విజయం దక్కిందని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. భారత్ సహా పలు దేశాల టెక్ నిపుణుల శ్రమ, అంకితభావం, ఆవిష్కరణల వల్లే అగ్రరాజ్యంలోని ఐటీ, టెక్ కంపెనీలు గత 30 ఏళ్లుగా ఓ వెలుగు వెలుగుతున్నాయి. ప్రస్తుతం అమెరికా స్టార్టప్‌లలోని నాలుగో వంతు కంపెనీల్లో కనీసం ఒక విదేశీ వలసదారుడు వ్యవస్థాపకుడి(ఫౌండర్)గా ఉన్నారు. సిలికాన్ వ్యాలీలోని కంపెనీల్లోనూ సగం మందికిపైగా వ్యవస్థాపకులు విదేశీ వలసదారులే ఉన్నారన్న విషయాన్ని ట్రంప్ గుర్తుంచుకోవాలి. గూగుల్, ఇంటెల్, టెస్లా వంటి లెక్కలేనన్ని ఇతర కంపెనీల పురోగతిలోనూ విద్యార్థి వీసా లేదా హెచ్-1బీపై వచ్చిన విదేశీ వలసదారులే కీలక పాత్ర పోషించారని తెలుసుకోవాలి. టెస్లా, ఎక్స్ (ట్విట్టర్) కంపెనీల అధినేత ఎలాన్ మస్క్ కూడా ఒకప్పుడు హెచ్-1బీ వీసాపైనే అమెరికాకు వలస వచ్చారు.

#### బంగారు బాతులను తరిమేసే యత్నం

భారత్ సహా పలు దేశాల టెక్ నిపుణులను బంగారు బాతుల్లా వాడుకొని అమెరికా ఐటీ, టెక్ పరిశ్రమలు కాసుల వర్షాన్ని కురిపించుకున్నాయి. ఇంత కీలకమైన విదేశీ టెక్ నిపుణులతో ముడిపడిన హెచ్-1బీ వీసా ఫీజును ట్రంప్ ఏకంగా రూ.88 లక్షలకు పెంచారు. అంటే వారు అమెరికాకు రాకుండా తలుపులను మూసివేయాలనే దురాలోచనతో ఆయన ఉన్నారు. ట్రంప్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయం వల్ల విదేశీ టెక్ నిపుణులను అమెరికా కంపెనీలు రిక్రూట్ చేసుకోవడం కష్టతరమైన అంశంగా మారనుంది. దీనివల్ల భవిష్యత్‌లో గూగుల్, టెస్లా తరహా టాప్ క్లాస్ టెక్ కంపెనీలు అమెరికా అవతల భారత్ లాంటి దేశాల్లో ఏర్పాటయ్యేందుకు అవకాశం కలగనుంది. ట్రంప్ చేష్టల వల్ల ప్రపంచ స్థాయి నిపుణులు, మేధావులను అయస్కాంతంలా ఆకర్షించాలనే అమెరికా లక్ష్యం చెదిరిపోనుంది.

#### అందని ద్రాక్షలా గ్రీన్ కార్డ్!

విదేశీ టెక్, ఐటీ నిపుణులకు ఇప్పటివరకు అమెరికా ఏటా 85వేల హెచ్-1బీ వీసాలను జారీ చేస్తూ వచ్చింది. వీటిలో దాదాపు 75 శాతం వీసాలు భారత్‌కే దక్కాయని అంచనా. గత 30 ఏళ్లలో ఈ వీసాల ద్వారా లక్షలాది మంది భారతీయులు అమెరికాకు వెళ్లారు. అక్కడే స్థిరపడాలని భావిస్తున్న చాలామంది ఇండియన్స్ గ్రీన్ కార్డు కోసం అప్లై చేసుకున్నారు. గ్రీన్ కార్డు మంజూరైతే అమెరికాలోనే సెటిల్ కావచ్చు. అయితే అది అంత ఈజీ పనేం కాదు. గ్రీన్ కార్డుకు అప్లై చేసుకొని, ఆమోదం కోసం ఆశగా ఎదురుచూస్తున్న భారతీయుల సంఖ్య దాదాపు 12 లక్షలకుపైనే ఉంటుంది. కొందరి గ్రీన్ కార్డు దరఖాస్తుల వెయిటింగ్ పీరియడ్ 50 ఏళ్లకుపైగా ఉండటం గమనార్హం. హెచ్-1బీ వీసా ఫీజును పెంచే నిర్ణయంతో వీరందరి ఆశలపై ట్రంప్ నీళ్లు చల్లారు. దీంతో ఏం చేయాలి? ఎటువైపు వెళ్లాలి? అనే ప్రశ్నలకు సమాధానాలను వెతుకుతూ చాలా మంది భారతీయులు అయోమయంలో పడిపోయారు.

'వర్క్ ఫ్రం ఎనీవేర్' అవకాశం ఉందిగా!

ఇప్పుడు అమెరికాలోని భారతీయులకు గ్రీన్ కార్డ్ కంటే, హెచ్-1బీ వీసా అంశమే చాలా ముఖ్యమైంది. ఏటా రూ.88 లక్షల భారీ ఫీజును చెల్లిస్తూ పెద్దసంఖ్యలో విదేశీ టెక్ నిపుణులను అమెరికా కంపెనీలు దీర్ఘకాలం పాటు భరించలేవు. ఇక ఇదే సమయంలో భారతీయ టెక్, ఐటీ నిపుణులను వదులుకునేందుకు అగ్రరాజ్యంలోని చాలా కంపెనీలు ఇష్టపడవు. ఇందులో భాగంగా అవి కరోనా సంక్షోభ కాలం తరహాలో వర్క్ ఫ్రం ఎనీవేర్‌ను అమల్లోకి తేవచ్చు. భారత్‌లోని గుర్గావ్, బెంగళూరు, పుణె, హైదరాబాద్ వంటి నగరాల నుంచి రిమోట్‌గా పనిచేసే అవకాశాన్ని కల్పించవచ్చు. అంటే ఇండియన్స్ స్వదేశానికి తిరిగొచ్చాక కూడా చేతినిండా పని దొరికే సూచనలు ఉన్నాయి. ఒకప్పుడు అమెరికా హెచ్-1బీ వీసాలు తగ్గిపోతే, కాంట్రాక్టులు పోతాయని భారతీయ ఐటీ కంపెనీలు భయపడేవి. ఇకపై ఆ ఆందోళన అక్కర్లేదని మార్కెట్ పరిశీలకులు అంటున్నారు. నిపుణులు, ఇంజినీర్లు, మేధావులు ఎక్కడుంటే అక్కడి నుంచే టెక్, ఐటీ కంపెనీల కార్యకలాపాలు జరుగుతాయి. అమెరికా వీసాలు తగ్గిపోతే, భారతీయ ఐటీ కంపెనీలు సైతం స్వదేశం నుంచే కార్యకలాపాల వేగాన్ని పెంచుతాయి. వాటికి భౌతికంగా అమెరికాలోని ఆఫీసులు మాత్రమే దూరమవుతాయి. కానీ జూమ్ కాల్స్, ఏఐ పైప్‌లైన్‌లు నిత్యం తెరిచే ఉంటాయి. చురుకైన మానవ వనరులు ఎలాగూ ఇండియాలోనే లభిస్తాయి.

స్టార్టప్‌లతో ఇండియన్ టెకీలు తడాఖా చూపే ఛాన్స్?

అమెరికా నుంచి తిరిగొచ్చే ఇండియన్ టెకీల్లో కొందరు స్టార్టప్‌ల స్థాపనకు నడుం బిగించే అవకాశాలు ఉన్నాయి. ఈక్రమంలో వారు ప్రపంచ మార్కెట్లు, పెట్టుబడి మార్గాలు, సప్లై చైన్లు వంటి విభాగాల్లో తమకున్న సుదీర్ఘ అనుభవాన్ని వినియోగిస్తారు. భారత్‌లో స్వేచ్ఛగా, డైనమిక్‌గా జీవితాలను ముందుకు తీసుకెళ్తారు. ఒకవేళ ఒక్కసారిగా వేలాది మంది టెకీలు కంపెనీలను ప్రారంభించడానికి కసరత్తును మొదలుపెడితే మన దేశంలో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. అనుభవం కలిగిన టెకీలు ఏర్పాటు చేసే ఈ కంపెనీల్లో కొన్ని రాబోయే దశాబ్ద కాలంలో యూనికార్న్‌లుగా ఎదిగే ఛాన్స్ ఉంటుందని పరిశీలకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తద్వారా 2035లోగా భారత్‌లోని యూనికార్న్‌ల సంఖ్య రెట్టింపు అవుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు భారత్ రెడీగా ఉండాలని, సరైన సందర్భం కోసం సహనంతో వేచి చూడాలని సూచిస్తున్నారు. ఈ అంచనాలే నిజమైతే డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఒక తప్పుడు నిర్ణయం వల్ల భారతదేశ జీడీపీ 1 శాతం పెరుగుతుందని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

భారత్? పురోగతికి సువర్ణావకాశం!

హెచ్1బీ వీసా దరఖాస్తు ఫీజు పెంపు అమెరికానే ఉక్కిరిబిక్కిరి చేస్తుందని నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ తెలిపారు. ట్రంప్ విధించిన లక్ష డాలర్ల ఫీజు కారణంగా అమెరికాలో ఆవిష్కరణలు తగ్గిపోతాయని చెప్పారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. విదేశీ నిపుణులకు తలుపులు మూసేయడం వల్ల అమెరికాలో ఏర్పడాల్సిన ల్యాబ్స్, స్టార్టప్‌లు, పేటెంట్లు బెంగళూరు, హైదరాబాద్, పుణె, గురుగ్రామ్‌కు వచ్చేస్తాయని అమితాబ్ కాంత్ రాసుకొచ్చారు. తద్వారా భారత్‌లో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు అందుబాటులోకి వచ్చి వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహద పడే అవకాశం ఉందన్నారు. ట్రంప్ నిర్ణయం భారత్‌కు టర్బోఛార్జి లాంటిందని అమితాబ్ కాంత్ తెలిపారు.

ట్రంప్ నిర్ణయంతో అమెరికాకే ముప్పు!

హెచ్1బీ వీసాల దరఖాస్తు ఫీజును భారీగా పెంచడంపై అమెరికా చట్టసభ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడి నిర్ణయం అనాలోచితంగా ఉందని, ఐటీ పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. ఇన్నాళ్లు విదేశీ నిపుణుల రాకతో నూతన ఆవిష్కరణలు జరిగి తద్వారా పరిశ్రమలు ప్రారంభమై లక్షలాది మంది అమెరికన్లు ఉపాధి పొందేవారని చెబుతున్నారు. ట్రంప్ తాజా నిర్ణయంతో పలు రంగాల్లో అస్థిరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. విదేశీ నిపుణులను ఆకర్షించేందుకు ఇతర దేశాలు పోటీపడుతున్న తరుణంలో ఇలాంటి నిర్ణయం వెలువడటం విచారకరమని అమెరికా కాంగ్రెస్ చట్టసభ సభ్యుడు రాజా కృష్ణమూర్తి అన్నారు. లోపాలుంటే ఇమ్మిగ్రేషన్ వ్యవస్థను ఆధునీకరించి ఉత్తమ విధానాన్ని తీసుకురావడం సమస్యకు పరిష్కారమని సూచించారు. విదేశీ నిపుణుల రాకను నియంత్రిస్తే అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతుందని చెప్పారు. హెచ్1బీ వీసాదారులే చివరకు గ్రీన్ కార్డు పొంది చిన్నపాటి పరిశ్రమలను స్థాపించి అమెరికన్లకు ఉపాధి కల్పిస్తున్నారని రాజా కృష్ణమూర్తి గుర్తు చేశారు.

#### అమెరికాలో సంక్షోభం తప్పదు!

హెచ్1బీ వీసా ఫీజు పెంపు వల్ల అమెరికా సాంకేతిక రంగంలో సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని జో బైడెన్‌కు సలహాదారుగా వ్యవహరించిన అజయ్ భుటోరియా తెలిపారు. హెచ్1బీ విధానం ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులను ఆకర్షించి అమెరికాలో నూతన ఆవిష్కరణలకు ఆజ్యం పోషించిందని చెప్పారు. విదేశీ నిపుణులపై ఆధారపడే స్టార్టప్‌లు తాజా నిర్ణయంతో తమ కార్యకలాపాలను నిలిపివేసే ప్రమాదం ఉందని అజయ్ భుటోరియా హెచ్చరించారు. సిలికాన్ వ్యాలీ నుంచి విదేశీ నిపుణులు తరలిపోతే అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనపడుందని అన్నారు. సిలికాన్ వ్యాలీ బిలియన్ డాలర్ల కొద్ది సంపదను అమెరికా వ్యవస్థకు సమకూరుస్తుండటమే అందుకు కారణమని తెలిపారు. ట్రంప్ నిర్ణయంతో విదేశీ నిపుణులు అమెరికాకు పోటీగా ఉన్న కెనడా, ఐరోపా దేశాలకు వెళ్లిపోయే అవకాశం ఉందన్నారు. వీసా ఫీజు పెంపు కన్నా మెరిట్ ఆధారంగా ఉద్యోగులను నియమించుకునే విధానాన్ని తీసుకురావడం ఉత్తమని అజయ్ భుటోరియా అభిప్రాయపడ్డారు.

అక్షర విజేత

ఆదివారం-21-సెప్టెంబర్- 2025

# ఖమ్మం రీజియన్ ఆర్టిసి ఉద్యోగులకు తీపి కబురు

ఏ సరి రామ్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్



**అక్షర విజేత ఖమ్మం :** రీజియన్ లో కండక్టర్ లకు, డ్రైవర్ లకు మరియు శ్రామిక్ లకు పదోన్నతులు మరియు వారు కోరుకున్న చోటుకు బదిలీలు కల్పించినారు .సరి రామ్ బాధ్యతలు తీసుకున్న సంవత్సర కాలంలోనే రెండవసారి పదోన్నతులు మరియు బదిలీలు చేపట్టడం ద్వారా జిల్లాలోని ఉద్యోగులు అందరూ సంతోషంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.14 మంది శ్రామికులకు హెల్పర్స్ గా పదోన్నతి 14 మెకానిక్స్ /ఆర్టిజన్స్ లకు గ్రేడ్ వన్ మెకానిక్స్ గా పదోన్నతి14 గురు కండక్టర్ /డ్రైవర్ ఉద్యోగులకు ఎడిసిలుగా పదోన్నతి5 గురు ఏడీసీలకు టి 1, 3గా పదోన్నతి 11 మంది ఏడీసీలకు కోరుకున్న డిపోకు బదిలీలు 6 గురు టి 1, 3గలకు కోరుకున్న డిపోలకు బదిలీలు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా టీజీఎస్ఆర్టిసి ఉద్యోగులు రీజనల్ మేనేజర్ ఏ. సరిరామ్ ఉద్యోగుల సక్షేమం కోసం కృషి చేస్తున్నదుకుగానూ,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేసినార మరియు రిజినల్ మేనేజర్ సరి రామ్ కూడా ముందుగానే ప్రయాణికులందరికీ,మహాలక్ష్మిలు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియచేస్తూ, ప్రయాణికులెవరూ ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రత్యేక బస్సులను నడపాలని ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

# అక్టోబర్ 6 లోపు మైనార్టీలు దరఖాస్తులు సమర్పించాలి....

జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్.



**అక్షర విజేత :** మైనారిటీల కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన, రేవంతన్న కా సహారా పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఈ పథకాల క్రింద అందించనున్న సహాయం కొరకు జిల్లాలోని అర్హులైన మైనార్టీ మహిళలు, ఫకీర్, దూదేకులు అక్టోబర్ 6 లోపు https://tgobmms.cgg.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం క్రింద వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాధలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కొరకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు సహాయం, రేవంతన్నా కా సహారా పథకం క్రింద ఫకీర్, దూదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కొరకు ఒక్కొక్కరికి లక్ష గ్రాంట్ అందజేయనున్నట్లు, ఇతర వివరాలకు 9704003002 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నరేంద్రమోడీ కోసం బుగ్గ శివాలయంలో పూజ



**అక్షర విజేత బెల్లంపల్లి :** ప్రియతమ నేత, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశం అభివృద్ధి కోసం మోడీకి శక్తి ప్రసాదించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ప్రత్యేక పూజ చేశారు. మోడీ పేరు మీద అభిషేకం చేయించారు. మోడీ 75 వ పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు మోడీ సేవా పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా బుగ్గ శివాలయంలో ప్రత్యేక పూజ చేసి, అభిషేకం చేయించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల్ శర్మ దేశ అభ్యున్నతి కోసం పని చేస్తున్న మోడీకి శక్తి ప్రసాదించాలని దేవుణ్ణి ప్రార్థించారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావు లను ఆలయ సంప్రదాయం ప్రకారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోవర్ధన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడకుందాం



**అక్షరవిజేత బయ్యారం :** భావితరాలకు పచ్చని చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడి మంచి భవిష్యత్ ను ఇవ్వాల్సింది మీరే అని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకరెడ్డి అన్నారు.శనివారం బయ్యారం మండలం లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్స్ కార్య క్రమంలో భాగంగా గ్రీన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షపు నీటి కలుషితం కాకుండా సరంక్షణ చేయాలి,ఔషధ తోటలు,వృక్షారోపణ వంటి అం శాలపై విద్యార్థిని విద్యార్థులకు పచ్చదనం ప్రాధ్యాన్యతను వివరించారు.అనంతరం విద్యార్థులతో గ్రీన్ ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవేంద్రచారీ,మెంటార్ టీచర్ రవీందర్ నాయక్,కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య,ఫీల్డ్ కోఆర్డినేటర్ యాకయ్య,సునీత,లక్ష్మయ్య,ధనుంజయ,రామేశ్వరరావు,లక్ష్మి నారాయణ,దస్తగిరి,సుధాకర్,వి శ్రీనివాస్,శ్రీనివాస్,అరుణ శోభా కుమారి,హత్తిరామ్,రచ్చ వెంకటేశ్వర్లు,దేగం శ్రీనివాస్,విజయ,నజీమా మరియు స్కూల్ ఎర్త్ లీడర్స్ తది

# సాయి స్కూల్ విద్యార్థినుల ముందస్తు బతుకమ్మ సంబరాలు...





**అక్షరవిజేత మామడ :** తెలంగాణలో ఈ నెల 21వ తేదీ నుంచి బతుకమ్మ సంబురాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో ముందస్తు వేడుకులను నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థినులు వివిధ పుష్పాలతో బతుకమ్మలను పేర్చారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు.డీజే పాటలతో ఊరేగింపు నిర్వహించారు.

# ఉద్యోగుల పెన్నిధి,ఉద్యమాల సారధి ఏలూరి శ్రీనివాసరావుకు ఘన సన్మానం





**అక్షర విజేత ఖమ్మం:** –టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు టి ఈ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఉద్యోగుల పెన్నిధి ఉద్యమాల సారథి ఉద్యోగుల బాంధవుడు మనందరి గుండె ధైర్యం పెద్దలు ఏలూరి .శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ టీఎన్జీవో కల్లూరు యూనిట్ అధ్యక్షులు పి. సవర్జెన్ పాల్, టీఎన్జీవో వైరా యూనిట్ మాజీ అధ్యక్షురాలు కె .నాగ శివ సప్న, టీఎన్జీవో మాజీ జిల్లా గేమ్స్ సెక్రటరీ ఆర్. నారాయణ ప్రసాద్, కొనిజర్ల హాస్టల్ వెల్ఫేర్ అధికారిని షేక్ హసీనా తదితరులు కలిసి రాష్ట్ర ప్రభుత్వం వద్ద సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ పునరుద్ధరించడంలో కీలక భూమిక పాత్ర పోషించినందుకు ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం స్పందిస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న ఉద్యోగ బాంధవుడు పెద్దలు ఏలూ రి శ్రీనివాసరావు ని ఘనంగా సన్మానించారు అలాగే ఖమ్మం జిల్లా ఉద్యోగుల సంక్షేమంపై అహర్నిశలు శ్రమిస్తున్న టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి. శ్రీనివాసరావు ని, కార్యదర్శి కొనిదెన .శ్రీనివాస్ ని ,సత్కరించి సన్మానించారు ని ఉద్దేశించి ఏలూ రి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులకు అన్నివేళలా అండగా ఉంటానని ఉద్యోగుల శ్రేయస్ కోసం అను నిత్యం పోరాడుతూ అండదండగా ఉంటానని అన్నారు ఉద్యోగ సంఘాలు ఇచ్చే ప్రతి కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాల్గొనాలని కోరారు మన ఉద్యోగుల హక్కులకై పోరాడాలని బాధ్యతగా పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో టిఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర. రమేష్, సహాయ కార్యదర్శి తాళ్లూరి. శ్రీకాంత్ ,జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ .శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు బి. ప్రభాకర చారి, మున్సిపల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర పాలక కార్యాలయం ముందు విహెచ్ పి ఎస్ ఎం ఎస్ పి , ఎం.ఆర్.ఇ.ఎస్, సీపీహెపి ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా





**అక్షర విజేత ఖమ్మం:–** ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిఖమ్మం జిల్లా నాయకులు రేళ్ళ పుల్లమ్మ, ఉపేందర్, భూలక్ష్మి వికలాంగులు..... కూసు పూడి సత్యం మాదిగ ఖమ్మం నగర ఇన్చార్జి.... తూ రుగంటి అంజయ్య మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోమేము అధికారంలోకి రాగానే వికలాంగులకు 6000 పెన్షన్ను వెంటనే పెంచుతామని.సమస్త చేయూత పెన్షన్ దారులకు 4000 రూపాయలు పెన్షన్ పెంచుతామని, బహాటంగానే మాట్లాడారు కానీ తాను అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా ఉండి 22 నెలలు గడిచిన నేటికీ పెన్షన్లు పెంచకపోవడం యావత్తు పెన్షన్ దారులను నెట్ట నిలువునా ముంచాడని స్పష్టంగా కనబడుతున్నది ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే పెన్షన్లు నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు మంజూరు చేసి కాంగ్రెస్ పార్టీ హామీని నిలబెట్టుకోవాలని, లేకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులు, సమస్త చేయూత పెన్షన్ దారుల సత్తా చూపిస్తామని రాజకీయంగా దెబ్బతిస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నా కార్యక్రమం అనంతరం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ అసిస్టెంట్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది! ఈ మహా ధర్నా కార్యక్రమంలో వికలాంగులు సమస్త పెన్షన్ దారులు తంగిరాల సీతమ్మ, రాయబారపు దుర్గ, చాగంటి తిరపయ్య, కొమ్ము భద్రయ్య, సూరారపు ఉమ, ఆర్యంపుల మరియమ్మ, కొలిగపొంగు నాగమ్మ, మంగమ్మ, రమణ, మస్తాన్, మార్వస్ నగర అధ్యక్షులతో పాటు నాయకులు తూరు గంటి రామన్న, శ్రీను, మరికంటి శేఖర్, కీసరనాగరాజు, కొర్ని శేఖర్, చాగంటి నరసింహారావు, బుట్టి నాగేశ్వరరావు, కుక్కల లక్ష్మయ్య, తిరుమల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు స్వచ్ఛ భారత్ లో భాగస్వాములు కావాలి







బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు టి. సదానంద్ రెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రం దగ్గరలోని అనంతగిరి బండబావి అటవీ ప్రాంతంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు టి. సదానంద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాణి రుద్రమదేవి ఫౌండేషన్, యజ్ఞ ఫౌండేషన్, వికారాబాద్ ఐటి ఉద్యోగుల సంఘం ఉద్యోగులు కలిసి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. సదానంద్ రెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టిక్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్లాస్టిక్ ను నివారించకపోతే ప్లాస్టిక్ భూమిలో పొరగా ఏర్పడడం వల్ల భూమిలో నీరు ఇంకి పోకుండా వరదలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఆహార పదార్థాలు అటవీ ప్రాంతంలో తిని ప్లాస్టిక్ వ్యర్థాలను అక్కడే విడిచి పెట్టడం వల్ల పశువులు, పక్షులు తిని మరణించే అవకాశం ఉందని తెలిపారు. గత 2014 నుంచి ఇప్పటి వరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన స్వచ్ఛ భారత్ వల్ల దేశంలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయని, ఇంకా మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని పిలుపునిచ్చిన ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు బాధ్యతతో పాల్గొని, స్వచ్ఛ భారత్ ను ముందుకు తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రుద్రమదేవి ఫౌండేషన్ అధ్యక్షురాలు స్వాతి, యజ్ఞ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ ఉజ్వల్, బీజేపీ నాయకులు అమరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శివరాజ్ గౌడ్, బస్వలింగం, రఘు, సుధాకర్, మల్లేశం, శ్రీనివాస్,ఐటి ఉద్యోగులు శ్రీకాంత్ రెడ్డి, హేమంత్, పద్మనాభం, దినేష్, సంతోష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# పెన్షన్లు పెంచేవరకు ఉద్యమం ఆగదు







మున్సిపల్ కార్యాలయం ముందు ఎం ఆర్ పి ఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మహాధర్న

పి. ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలకు ఇతర ఆసరా పెన్షన్లు 4 వేలకు తీవ్రవైకల్యం గల వికలాంగులకు పదిహేను వేల రూపాయలు వెంటనే ఇవ్వాలనీ, హామీ ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలనీ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ అన్నారు.ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులు అందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలనీ అన్నారు.ఏఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ లేదా ఆర్డినెన్స్ ద్వారా నైనా అమలు చేయాలనీ,వికలాంగుల రక్షణ చట్టాన్ని మరింత పటిష్టం చేయాలనీ ,ఎస్సీ అట్రాసిటీ ఆక్ట్ మాదిరిగా వారికి కఠినమైన సెక్షన్లను వారి సంక్షేమం కోసం తయారు చేయాలనీ అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి. ఆర్టీసీలో నాలుగు శాతం బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలి, ఆర్టీసీ వ్యాపార సముదాయాలలో ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ, యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో ఒక వై ఆర్ డి ట్రస్ట్ ఏర్పాటు చేసి అవసరమైన స్థలం నిధులు కేటాయించి, ప్రారంభించాలనీ అన్నారు.ఐకెపి మెప్మా ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాలలో వికలాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆయా కారణాల వలన రుణాలు చెల్లించలేఖ పోయిన గ్రూపులను ఆయా అప్పులను మాఫీ చేసి ఆ గ్రూపులను పునరుద్ధరించాలనీ అన్నారు.అన్ని ప్రభుత్వ శాఖలు సంస్థలు స్థానిక సంస్థలలో ఐదు శాతం నిధులు వికలాంగుల వివిధ సంక్షేమ అభివృద్ధికి ఖర్చు చేయాలనీ, ఆర్థిక సహకారం విషయంగా రూ. 5 లక్షల నుంచి 15 లక్షల వరక అవసరాన్ని బట్టి గ్రాంట్ రూపంలో స్వయం ఉపాధి పథకం కింద అర్హులైన వ్యక్తులకు అందించాలనీ ,గ్రామ, మండల, నియోజకవర్గంలో, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సంబంధిత అన్ని రకాల రంగాల వ్యక్తులు సంస్థల భాగస్వామ్యంతో చట్టం అమలుపై విడివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.వికలాంగులకు అన్ని సంక్షేమ పథకాలలో గ్రామీణ ప్రాంతాలలో 1.5 నుండి 6 లక్షల పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల నుండి 10 లక్షలకు ఆదాయపరిమితి పెట్టాలి.ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు 150 పని దినాల నుండి 200 దినాలకు కల్పించి తేలిక పనులు ఇవ్వాలి. వికలాంగుల వివాహ ప్రోత్సాహక బహుమతులు రూ.లు 5 లక్షల కు పెంచాలి. వికలాంగుల పిల్లలకు కార్పొరేట్ స్కూల్లో, కాలేజీలలో ఉచిత ప్రవేశాలు కల్పించాలి, 18 సంవత్సరాల పైబడిన వికలాంగులకు చదువుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి మోటార్రైజెడ్ వెహికల్స్ ఇవ్వాలనీ అన్నారు.అలాగే నెలకు 15 లీటర్లు ఇస్తున్న పెట్రోల్ సబ్సిడీని పునరుద్ధరించి 30 లీటర్లకు పెంచాలి. ప్రధాన డిమాండ్లతో వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ల హక్కుల పోరాట సమితి, ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల మండల కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు మహాధర్నా ప్రదర్శన చేసి నినాదాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీ ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఇన్చార్జి గట్ట గళ్ళ ప్రశాంత్, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఊరడి శ్యాంప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య,మహిళా నాయకురాలు సునీత, వికారాబాద్ మండల ఇన్చార్జి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవిమాత మండపాలకు పట్టుచీరాల పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలో దసరా దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవిమాత మండపాలకు పట్టుచీరలను ధన్ పాల్ లక్ష్మీబాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దేవి నవరాత్రుల సందర్భంగా ఇందూర్ నగరంలోని దాదాపు 250 మండపాలకు పట్టుచీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ధన్ పాల్ లక్ష్మీబాయ్ %ఙ% విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్వాడి గల్లీ డిఎస్ ఎన్ కార్యాలయంలో నిర్వహించిన పట్టుచీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు, ట్రస్ట్ చైర్మన్ ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడుతూ గత 11 ఏళ్ల నుండి తన ట్రస్ట్ ద్వారా ఈ సేవ కార్యక్రమాలతో పాటు హిందూ పండుగలకు తమ వంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు. హిందూ ధర్మంలో శరన్నవరాత్రి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించిన సందర్భంగా ఈ పండుగను దుర్గాదేవికి అంకితం చేయబడిందని అన్నారు. హిందూ బంధువులు ఆడపడుచులు అంత ఐక్యతతో,భక్తి శ్రద్ధలతో నిర్వహించే దేవి నవరాత్రులకు తమ వంతు సహకారం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. హిందూ ధర్మరక్షణకు, హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడానికి ప్రతి కార్యానికి తన ట్రస్ట్ ద్వారా సేవాలాందించడానికి ముందుంటమన్నారు,అమ్మ ఆశీర్వాదం ఉంటే అన్ని ఉన్నట్లే అని రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రైతన్నలు సకాలంలో వర్షాలు కురిసి అధిక పంటలు పండించి సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజావెంకట్ రెడ్డి, ధన్ పాల్ లక్ష్మీబాయి, విఠల్ గుప్త ట్రస్ట్ సభ్యులు ఉదయ్ కుమార్, ప్రణయ్ కుమార్, బిజెపి నాయకులు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని ప్రేమించే వారిగా నేటి యువత ముందుకు అడుగులు వెయ్యాలి

**ఒక్కరోజులోనే మార్పు రాదు, నిరంతర ప్రక్రియ ద్వారానే సత్ఫలితాలు వస్తాయి**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**



**అక్షరవిజేత., లింగపాలెం :** లింగపాలెం లో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగముగా ఈ మాసం గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమములో అంగన్వాడి సెంటరు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, కిచెన్ గార్డెన్స్ లను పాల్గొని, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మొక్కలను నాటారు.అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో కలసి జిల్లా కలెక్టరు మొక్కలను నాటారు. పిల్లలతో కొంత సేపు గడిపి విద్యాబుద్ధులు నేర్పించారు. ఒక చిన్నారుని ఎత్తుకుని ముద్దాడారు.జిల్లా కలెక్టరు పేరు మీద గతంలో ఒక మొక్క నాటాము అని సిబ్బంది చెప్పగా జిల్లా కలెక్టరు ఆ మొక్కను చూసి సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మొక్కలను నాటారు. విద్యార్థిని, విద్యార్థులు చేత స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను జిల్లా కలెక్టరు చేయించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పూజ్య బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కేంద్రాన్ని అంతా పరిశీలించి జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమం ద్వారా ఐదు మంది శానిటేషన్ సిబ్బందికి సన్మానాలు చేశారు. ఐదు మంది రైతులకు కంపోస్టు ఎరువులు ప్యాకెట్స్ ను జిల్లా కలెక్టరు అందజేశారు. గోలి సాహితీ ఇంటికి వెళ్ళి కిచెన్ గార్డెన్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి మహిళ ప్రతి ఇంట తనకున్న కొద్దిపాటి స్థలంలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసుకోవాలని, దీనివల్ల కుటుంబానికి కొంత ఆసరా కలుగుతుందన్నారు. ఇందుకు డిఆర్డిఏ ద్వారా అవసరం అయితే బ్యాంకులు నుండి రుణాలు మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకుని భావితరాలు వారికి ఆరోగ్యకరమైన, ఆనందకరమైన వాతావరణం అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించు కుంటున్నామని తెలిపారు.ప్రతినెల ఒక థీమ్ తో నిర్వహిస్తున్నామని, గ్రీన్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఈ నెల కార్యక్రమాన్ని చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం విరివిగా వాడుతున్న ప్లాస్టిక్ ను దశలవారీగా నిషేధించేందుకు కృషి చేస్తున్నామని, ఇందుకు ప్రజలు మరింత సహకారం అవసరం అన్నారు. ఇది మనతోటే ప్రారంభించి క్రమేపీ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడమే కాకుండా, ప్రత్యామ్నాయాలను కూడా అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పారిశుధ్యాన్ని మెరుగు పరచడంలో క్లాప్ మిత్రాలు పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బందిని జిల్లా కలెక్టరు అభినందించారు. ఈ తరం ప్రజలు చేస్తున్న పొరపాట్లు రాబోయే తరాలకు నష్టాన్ని కలిగించరాదని, ప్రతి ఒక్కరూ ఆలోచన చేస్తే కొంత మార్పు తప్పక వస్తుందన్నారు. చెత్తతో భూమి, వాయువు, జలాలు కాలుష్యం కాకుండా ప్రజలు, పర్యావరణాన్ని కాపాడు కోవాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు ప్రతి ఒక్కరూ ఆలోచనతో ముందుకు అడుగులు వెయ్యాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అత్యంత ప్రమాదకరమైనదనే విషయం ప్రజలు గుర్తించాలని, పశువులు, మత్స్య సంపద, మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతికి ఎలాంటి హానిలేని శ్రేయస్కరమైన గుడ్డ సంచులు, స్టీల్, కాగితపు గ్లాసులనే వాడాలన్నారు. ప్రకృతిని ప్రేమించే వారిగా నేటి విద్యార్థులు ఎదగాలని ఆయన సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే పర్యావరణాన్ని పరిరక్షించు కోగలమని, మన నివాసంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హబీబ్ భాషా, జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ, డియల్డివో పి.వెంకటరత్నం, తహశీల్దారు యండి.నజీముల్లాషా, యంపిడివో కె.వాణీ, మండల అధికారులు, గ్రామ సచివాలయం, అంగన్వాడి, చెత్త నుండి సంపద తయారీ కేంద్ర సిబ్బంది, గ్రామ రైతులు, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహం అంటే కుటుంబానికి అండగ ఉంటామని చెప్పిన బాల్య స్నేహితులు



**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో స్నేహం అనేది కేవలం చదువుకునే రోజుల జ్ఞాపకాలకే పరిమితం కాదు, మిత్రుడు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడటమే నిజమైన స్నేహం" అని మరోసారి నిరూపించారు. పెద్ద మారూర్ గ్రామ పూర్వ విద్యార్థులు పెద్ద మారూర్ గ్రామానికి చెందిన డి. మధు ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందడం గ్రామంలోనే కాదు, అతని బాల్య మిత్రుల హృదయాల్లోనూ తీవ్ర శోకాన్ని నింపింది. పదవ తరగతి 2004 – 2005 బ్యాచ్ మిత్రులు పెద్ద మారూర్ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన మధు స్నేహితులు ఈ విషాదకర వార్త విని ఒక్క క్షణం కూడా ఆగలేదు. వెంటనే వాట్సాప్ గ్రూప్‌లో చర్చించి, అకాల మరణం చెందిన మధు కుటుంబానికి కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులపై చలించి, స్పందించారు. అతి తక్కువ సమయంలోనే పూర్వపు విద్యార్థులు సహృదయంతో ముందుకు వచ్చి మొత్తం రూ. 32500/- ముప్పై రెండు వేల ఐదు వందల రూపాయలు సేకరించి ఈ సహాయాన్ని శనివారం పెద్ద మారూర్ గ్రామంలో మధు భార్య సునీత కు అందజేశారు. మిత్రుల అండతో కన్నీటి పర్యంతమైపోయిన భార్య సునీత తల్లి నరసమ్మ నా కుమారుడు లేకపోయినా మీరంతా మా బలంగా నిలుస్తున్నారు. మీ అందరికీ ఆశీర్వాదం అంటూ హృదయాన్ని ముద్దాలిపేలా మాట్లాడారు. ఈ సందర్భంగా మిత్రులు మధు చిత్రపటానికి పూలమాల వేసి, కన్నీటి కళ్ళతో నివాళులర్పించారు. ఒకే పాఠశాలలో చదివిన మిత్రుడు ఇక లేడన్న నిజాన్ని ఒప్పుకోలేకపోయిన వారు, మధు లేని లోటు ఎప్పటికీ తీర్చలేం, కానీ అతని కుటుంబానికి అండగా నిలిచి మధు స్నేహాన్ని సజీవంగా ఉంచుతాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ బృందం బొల్లెద్దుల సురేష్, శరత్ కుమార్, లోకేష్ యాదవ్, ఎండి షాలు, కల్వకోలు రాఘవేంద్ర, కేతాఫగ శివ, పెద్ద దగడ చెన్నకేశవులు, కెవికె ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయ్ కుమార్, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు కు అండగ బి ఆర్ ఎస్ శ్రేణులు

**హరీష్ రావు పై కవిత ఆరోపణలు సరికాదు**

**బి ఆర్ ఎస్ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్**



**అక్షరవిజేత,టేక్మాల్ :** తెలంగాణకు జీవనాధారం కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపంచం మెచ్చిన గొప్ప అతిపెద్ద నీటిపారుదల ప్రాజెక్టు కాళేశ్వరం అంత మంచి చూసి రేవంత్ సర్కార్ కావాలనే కేసిఆర్,హరీష్ రావు పై ఏదో తప్పు జరిగిందని సీబీఐ కి ఈ కేసుని అప్పచప్పడం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నరని బిఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్,మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్పతో హైదరాబాదులోని హరీష్ రావు నివాసంలో కలిసి నీకు అండగా ఉంటామని తెలియజేశామన్నారు. తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే అద్భుతమైన ప్రాజెక్టు కాళేశ్వరం తెలంగాణ రైతుల జీవితాలను మార్చే నీటిపారుదల ప్రాజెక్టు కాళేశ్వరం ఈ ప్రాజెక్టుకు అవినీతి మరకలు అంటించి రేవంత్ సర్కార్ కేసీఆర్,హరీష్ రావు పై కక్ష సాధింపు లో భాగంగానే సిబిఐ కి ఈ కేసును అప్పజెప్పి వేధించే ప్రయత్నం చేస్తున్నారని కెసిఆర్ కు హరీష్ రావుకు యావత్ తెలంగాణ ప్రజలు అండగా ఉన్నారన్నారు.ఇక ఏది ఏమైనా సహించేది లేదు హరీష్ రావు పై కవిత నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదు కుటుంబం లాంటి పార్టీలో చిన్న చిన్న పొరపాట్లు జరుగుతుంటాయి వాటిని మీడియా ముఖంగా పెద్ద భూతద్దంలో పెట్టి చూపడం సరికాదు ఇప్పటికైనా కవిత హరీష్ రావు పై ఆరోపణలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శి భాస్కర్ హెచ్చరించారు.

# ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం ఒక పవిత్రమైన సేవ



**అక్షరవిజేత , రంగారెడ్డి ప్రతినిధి :** హైదరాబాద్ చందానగర్ లో హెూమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించి అన్న ప్రసాదం 150 వారం పంపిణీ కార్యక్రమంలో చైర్మన్ కొండ విజయకుమార్ ఆహ్వానం మేరకు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వెలుగంటి మధుసూదన్ రెడ్డి,జబర్దస్త్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

# మునగాల శ్రీ సాయి గాయత్రి ద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు







**అక్షరవిజేత,మునగాల :** దసరా ఉత్సవాల సందర్భంగా మునగాలలోని సాయి గాయత్రి విద్యాలయ లో బతుకమ్మ లను తయారుచేసి వాటిని పాఠశాల ఆవరణలో ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తోచిన విధంగా పూలను తీసుకొచ్చి బతుకమ్మలనుపేర్చి వాటిని అందంగా అలంకరించి బతుకమ్మ ఆడారు. వారితో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మరియు యాజమాన్యం, కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ అరవపల్లి శంకర్ సార్ మరియు చైర్మన్ ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వారు కూడా విద్యార్థిని విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు.

# చేయూత పెన్షన్ దారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముట్టడి

**పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రాన్ని అందజేసిన చేయూత పెన్షన్ దారుల సంఘం నాయకులు**




**అక్షరవిజేత,మునగాల :** మండల పరిధిలోని కలకోవ గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మునగాల మండలం కలకోవ గ్రామంలో చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ. ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వంఎన్నికలహామీలలో భాగంగా వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్ నుండి 6000 రూపాయలు ఇస్తామని ఇతర చేయూత పింఛన్ దారులకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ పెంచకపోవడం దారుణమని. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని పెన్షన్లు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు,కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేయూత పెన్షన్ దారుల సంఘంనాయకులు ఉప్పరి పిచ్చయ్య, పాతకోట్ల సందీప్, కుంబజడ వీరబాయి, బెల్లంకొండ భద్రమ్మ, గద్దల మంగమ్మ, మునగలేటి వెంకటయ్య, చిర్రా వెంకటయ్య, పాతకోట్ల గోపయ్య, రఘునాథం, పాతకోట్ల గురవయ్య, కొంపెల్లి ఎంకమ్మ,కుంభజడ కవలమ్మ, మునగలేటి సీతమ్మ, కందుకూరి నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యువత సరైన ప్రణాళిక పట్టుదలతో వ్యాపారంలో రాణించాలి

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**తిరుమల డిజిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**అక్షరవిజేత,షాద్నగర్ :** యువత వ్యాపారంలో సరైన ప్రణాళిక,పట్టుదలతో నిరంతర కృషితో సమాజంలోని మార్పులను గమనిస్తూ వాటికనుగుణంగా మెలకువలు పాటిస్తూ వ్యాపార రంగంలో అభివృద్ధి చెంది ఆర్థికంగా ఎదగాలన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల డిజిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా తిరుమల డిజిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మాధురి నందకిషోర్, ఈశ్వర్ రాజు,జూపల్లి కౌశల్య శంకర్,పిల్లి శారద శేఖర్,బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్,పాపి రెడ్డి గూడ మాజీ ఎంపిటిసి రాంచందర్,బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి,పల్లె రఘునాథ్ రెడ్డి,శేరి శ్రీనివాస్ రెడ్డి,జయంత్ రెడ్డి,దినేష్ సాగర్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్లను పెంచాలి : ఎమ్మార్పిస్ అధ్యక్షుడు వెంకట రమణ



**అక్షరవిజేత మామడ :** ప్రభుత్వం వృద్దులు, విలాంగులకు, వితంతువులు, ఒంటరి మహిళలకు అందించిన పెన్షన్ డబ్బులను రెట్టింపు చేయడంతో పాటు నూతన పెన్షన్లను పంపిణీ చేయాలని ఎమ్మార్పిస్ మామడ మండల అధ్యక్షులు పత్తిరి వెంకట రమణ అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులకు ఎమ్మార్పిస్, వికలాంగుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇందులో వినోద్ కుమార్, శంకర్ తదితరులు ఉన్నారు.

# పాడైపోయిన బ్రిడ్జిని నిర్మించాలి

**పొలాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న రైతులు**

**బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎండి రహీం**






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల ఘనపూర్ గ్రామం నుండి మొగిలిగుండ్ల, కాంకోల్ కి వెళ్లే దారిలో బ్రీ డ్జి పనులు గత కొంత కాలంగా నిలిపి వేయబడ్డాయనీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎండి రహీం అన్నారు.శనివారం ఎండి రహీం మీడియాతో మాట్లాడుతూ,అకాల వర్షాల కారణంగా రైతులు గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది కి గురవుతున్నారనీ అన్నారు.రాక పోకలకు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు చిన్న బైకులు సైతం రావడానికి కష్టంగా ఉందనీ ,వర్షాలు ఎక్కువ పడి జంతువులు కొట్టుకో పోయిన సందర్భాలు కూడా ఎక్కువే అని అన్నారు. దీని మీద పై అధికారులులకు ఎన్ని సార్లు చెప్పిన ఒక్కసారి కూడా మా గోస ఎవ్వరు పట్టించులేకపోతున్నారనీ ఆవేదనను వ్యక్తం చేశారు.ఘనపూర్ నుండి హైవె రోడ్ ఐదు కిలో మీటర్లే ఇకనైనా మా బాధ అర్థం చేసుకోవాలనీ అన్నారు. ఈ బ్రిడ్జి పంచాయతీ రాజ్ కిందికి వస్తుందనీ, తొందరగా పని పూర్తి చెయ్యాలని మా రైతు లందరు బాధను అర్థం చేసుకోవాలనీ అన్నారు.గత రెండు మూడు సంవత్సరాలు అవుతున్న పట్టించుకునే నాధుడు లేడనీ , ఈ పనులు త్వరిత్తగా పూర్తి చెయ్యాలని అన్నారు. రైతు లేనిది రాజ్యం లేదనీ, రైతు మేలుకోసమైనా పని మొదలు బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

# లింబాద్రిగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

**ఆలయాన్ని దర్శించుకున్న పోలీస్ కమిషనర్ వెల్లడి**







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** లింబాద్రిగుట్ట నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. శనివారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య భీంగల్ లోని శ్రీ లింబాద్రి నరసింహస్వామి గుట్టను దర్శించుకున్నారు. అనంతరం రాబోయే లింబాద్రి గుట్ట జాతర సందర్భంగా ఆలయంవద్ద పరిసరాలను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లపై సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రధానంగా భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్ అమలు చేయాలని, ఆలయం పరిసరాల్లో పార్కింగ్ ప్రాంతాలను సక్రమంగా గుర్తించి భక్తులను సులభంగా గమ్యస్థానానికి చేర్చేలా చూడాలని ఆదేశించారు. అలాగే భక్తులకు తాగునీరు, వైద్య సహాయం, లైటింగ్ వంటి ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పోలీస్ సిబ్బంది స్నేహపూర్వకంగా భక్తులకు మార్గదర్శనం చేయాలని, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ జాతర విజయవంతంగా, శాంతియుతంగా నిర్వహించబడేందుకు పోలీసులు, రెవెన్యూ, దేవాదాయ, స్థానిక సంస్థల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సిపితో పాటు భీంగల్ సీఐ సత్యనారాయణ, భీంగల్ ఎస్సై సందీప్, ఆలయ ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగకు ప్రయాణీకుల సౌకర్యార్థం 388 ప్రత్యేక బస్సులు

**జెబిఎస్ బస్టాండులో డిపోల వారిగా ప్రత్యేక ఆఫీసర్ల ఏర్పాటు**

**నిజామాబాద్ రీజియన్ మేనేజర్ టి. జ్యోష్న**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మొత్తం 388 ప్రత్యేక బస్సు సౌకర్యాలను కల్పిస్తోందని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకొవాలని నిజామాబాద్ రీజియన్ మేనేజర్ టి. జ్యోష్న ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ రీజియన్ నుండి సికింద్రాబాద్ (జెబిఎస్) వరకు, మళ్లీ తిరుగు ప్రయాణాలకు గాను అదనపు బస్సులు అందుబాటులో నడుపుతున్నామని తెలిపారు. నిజామాబాద్ రీజియన్ ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా జెబిఎస్ బస్టాండులో డిపోల వారిగా ప్రత్యేక ఆఫీసర్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలిపారు. సికింద్రాబాద్ (జెబిఎస్) తో పాటు ఇతర ప్రాంతాలకు అధిక సంఖ్యలో ప్రయాణికులు వెళ్ళే అవకాశం ఉన్నందున, ఎటువంటి రవాణా సమస్యలు తలెత్తకుండా నిజామాబాద్ రీజియన్ అన్ని ఏర్పాట్లు చేసిందని ఆర్ ఎం తెలిపారు. ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడిచే తేదీలతోపాటు బస్సుల వివరాలను వెల్లడించారు. దసరా పండగ సెలవుల సందర్భంగా ఈనెల 26వ తేదీన 50, 27న 80, 28న 68, 29న 50, 30న 50, అక్టోబర్ 1న 50 మొత్తం 388 ప్రత్యేక బస్సులు నడపబడతాయని ఆర్ఎస్ తెలిపారు. ప్రయాణికులు ముందస్తుగా రిజర్వేషన్ చేసుకోవడం ద్వారా సౌకర్యవంతంగా, ఇబ్బందులు లేకుండా ప్రయాణించవచ్చని, టికెట్ బుకింగ్ సౌకర్యం ఆర్టీసీ ఆన్‌లైన్ వెబ్‌సైట్ (tgsrtcbus.in) , టిఎస్ ఆర్టీసీ మొబైల్ యాప్‌లో అందుబాటులో ఉందని ఆర్ఎం తెలిపారు.

# బధిర విద్యార్థుల మధ్య బతుకమ్మ వేడుకలు

**విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేత తిరుపతి**





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయినిపల్లి 119 డివిజన్ హస్మత్ పేట లైన్ స్టోన్ కాలనీలో మూగ చెవిటి విద్యార్థుల పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు స్థానిక బిజెపి నాయకుడు ఏనుగుల తిరుపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులతో మమేకమై తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ను ప్రతిబింబిస్తూ బతుకమ్మ పండుగ ప్రశిష్టతను తెలియజేశారు. బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, సాయి, వినోద్ కుమార్,హర్జిత్ సింగ్,రమేష్ పాఠశాల యాజమాన్యం,సిబ్బంది, స్థానిక పెద్దల సంఘ సేవకులు రమణ, లీలా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కృపాల్ సింగ్ అందిస్తున్న సేవలు అభినందనీయం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** విద్యాశాఖకు విశిష్ట సేవలు అందించారని, ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఇప్పటికీ నిరుపేద విద్యార్థులకు సేవలు చేస్తూ ఆదుకుంటున్న కృపాల్ సింగ్ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని నిజామాబాద్ సౌత్ మండల ఎంఈఓ సాయిరెడ్డి కొనియాడారు. శనివారం నిజామాబాద్ అర్బన్ మండల విద్యాశాఖ కార్యాలయంలో సాయి రెడ్డి ఎంఈఓ అధ్యక్షతన పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షుడు కృపాల్ సింగ్ సోడిని మండల విద్యాశాఖ, సీఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, జూనియర్ అసిస్టెంట్ ఆఫీస్ సభార్డినేట్స్ ఎంఈఓ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సాయి రెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖకు విశిష్ట సేవలు అందించారని, ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఇప్పటికీ నిరుపేద విద్యార్థులకు సేవలు చేస్తూ ఆదుకుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఏపీ నైజర్, కంప్యూటర్ ఆపరేటర్లు శ్వేత, ప్రభాకర్, సీఆర్పీలు వినూత్న, సుష్మ, అరుణ, విజయనిర్మల, సుమలత ఆఫీస్ సభార్డినేట్స్ అప్సర్, చిన్నయ్య సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు ఎల్ఓసిలు అందచేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

(3,40,000)మూడు లక్షల నలభై వేయిల ఎల్.ఓ.సి.లు మరియు

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కొందుర్గు మండల బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా అందచేత





**అక్షరవిజేత,షాద్నగర్ :** కొందుర్గు మండలం వెంకిర్యాల్ గ్రామానికి చెందిన చాకలి లక్ష్మి మరియు టేకులపల్లి గ్రామానికి చెందిన డి.జ్యోతిలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను లబ్ధిదారుకు కొందుర్గు మండల స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అదేవిదంగా దేవరకద్ర నియోజకవర్గం లోని మదనాపూర్ మండలానికి చెందిన ఏ. కురుమన్న కి 2,00,000,మరియు చిన్న చింతకుంట మండలానికి చెందిన కే. రాముల నాయక్ కి 1,10,000 ఎల్.ఓ.సి లు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కొందుర్గు బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,పిఏసిఎస్ వై చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్,కొందుర్గు మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,మహదేవ్ పూర్ మాజీ సర్పంచులు రాజా రామేశ్వర్ రెడ్డి,రామచేంద్రయ్య,జిల్లెడ్ మాజీ సర్పంచ్ బాబురావు,ఉమెంతలా మాజీ సర్పంచ్ నర్సిమ,పార్వతపూర్ వెంకటేష్,గంగనగూడ మాజీ సర్పంచ్ శేఖర్,మాజీ యంపిటిసి మనయ్య, నాయకులు లింగం గౌడ్,అలీమ్ భాయ్,నాగిళ్ళ వెంకట్ ఖాలం,రవీందర్ గౌడ్,చెన్నారెడ్డి,డప్పు శ్రీనివాస్, నర్సిములు గౌడ్, నర్సిములు, కృష్ణయ్య,మల్ రెడ్డి, హరీష్ రెడ్డి,రవి గౌడ్,యాదయ్య,వేణు యాదవ్, సందీప్,రాజు,శ్రీకాంత్ రెడ్డి, గణేష్, రవి,క్రిష్ణ,రామ్ రెడ్డి, శివకుమార్, చెంద్రయ్య, ప్రవీణ్,శ్రీశైలం,నగేష్ రాజు,పెర్మల్ రెడ్డి,డోరేటి రాజు, కిష్టయ్య,గుట్ట యాదగిరి,సత్తి, ఉప్పరి సత్తయ్య,ఆవుల శ్రీకాంత్ లతీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి.ఎంపీఓ ....




**అక్షరవిజేత మామడ :** శనివారం మండలంలోని గాయుద్ పల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఎంపీఓ ఉపేందర్ పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీలోని పలు రికార్డులను పరిశీలించి, పారిశుద్ధ్యం లోపించకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణానికి విడుదల వారీగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లవి కిడ్జ్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత పటాన్చెరువు :** తెలంగాణ పండుగలు సాంప్రదాయాలు నేటి తరానికి ఎంతో అవసరమని అలనాటి నుండి వస్తున్న ఆ యొక్క సాంస్కృతి సాంప్రదాయాలను నేటి తరం విద్యార్థులు ముందుకు తీసుకెళ్లాలని కిడ్స్ పాఠశాల డైరెక్టర్ క్రాంతికుమార్ అన్నారు.. శనివారం నాడు అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నర్రగూడెం పల్లవి కిడ్స్ పాఠశాల సెంట్రల్ హెడ్ త్రివేణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని డైరెక్టర్ క్రాంతి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థినులకు తెలంగాణ ఆడపడుచులందరికి బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు అలరించిన బతుకమ్మ ఆటపాటలను ప్రత్యేకంగా తిలకించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కిడ్స్ పాఠశాల బీరంగూడ సెంట్రల్ త్రివేణి ఉపాధ్యాయులు రమాదేవి నూర్జాన్ సునీత లికిత తదితరులు పాల్గొన్నారు.

## పౌర సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్ కొంతం దీపిక హామీ



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ పరిధిలోని రెజిమెంటల్ బజార్, నాలా బజార్ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పౌర సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని 150వ వార్డు కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. ఆమె మార్గదర్శకత్వంలో కూడిన బృందం పౌర సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం కోసం కృషి చేస్తోంది. కాలువల శుభ్రత, రహదారి గుంతలు, డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల మరమ్మతు వంటి అంశాలపై అధికారులు త్వరగా స్పందించాలని కోరారు. ప్రజల సమస్యలే మా ప్రాధాన్యం. ప్రతి ప్రాంతాన్నీ పర్యటిస్తూ, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కృషి చేస్తామని కార్పొరేటర్ కొంతం దీపిక స్పష్టం చేశారు.

# మొక్కలు నాటితేనే మానవ మనుగడ

ప్రకృతి, పచ్చదనాన్ని కాపాడండి

ఎంపీడీవో జి. పార్వతి







**అక్షర విజేత మెంటాడ :** ప్రతి ఒక్కరూ మొక్కలను నాటినట్లయితే మానవ మనుగడకు దోహదపడతాయని ఎంపీడీవో జీ పార్వతి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ఆదేశాల మేరకు మెంటాడ గ్రామ సచివాలయం ముందు రెవిన్యూ, వెలుగు, ఉపాధి, ఆరోగ్య, అంగనవాడి, తదితర అధికారులతో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించి సచివాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం ఎంపీడీవో జీ. పార్వతి మాట్లాడుతూ ప్రకృతి పచ్చదనం లో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్కను నాటి దాన్ని పెంచే బాధ్యతను దత్తత తీసుకోవాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షమేరకు రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలంటే ప్రతి ఒక్కరి కృషి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతి తో పాటు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ భానుమూర్తి, తహసిల్దార్ అనుకుమారి, పంచాయతీ విస్తరణ అధికారి వాణిశ్రీ, ఏపీవో చిన్నప్పయ్య, ఏపిఎం అన్నపూర్ణ, మెంటాడ పిహెచ్సి వైద్యాధికారి లోకప్రియ, పంచాయితీ సెక్రటరీ కృష్ణ, మరియు సచివాలయ సిబ్బంది, మండల ప్రజాపరిషత్ కార్యాలయం సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు ,ఏఎన్ఎం ఆశా వర్కర్లు అంగన్వాడీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్. గౌనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 22 నుండి ఏడుపాయల్లో వన దుర్గాదేవి దసరా దేవీశరన్నవరాత్రోత్సవాలు



ఏడుపాయల ఈఓ చంద్రశేఖర్





**అక్షరవిజేత,పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రం లో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ ఏడుపాయల పుణ్యక్షేత్రం లో 22 నుండి వనదుర్గాదేవి దసరా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఏడుపాయల ఆలయ ఈఓ చంద్రశేఖర్ వెల్లడించారు. ఏడుపాయల ప్రధాన ఆలయం ముందు నుండి సింగూర్ వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న దృష్ట్యా రాజగోపురంలో ఉత్సవమూర్తి దుర్గాదేవి అమ్మవారికి నిత్య కైంకర్యాలు, అభిషేకాలు,పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ ఫంక్షన్ హాల్ లో దేవీ నవరాత్రుల ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక మండపాన్ని ముస్తాబు చేశామని,ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 11 రోజుల పాటు వన దుర్గాదేవి అమ్మవారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 9:30 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచన, రుత్విక్ వరణం, అఖండ దీపారాధన, కలశ స్థాపన, దేవి చతుష్షష్టి ఉపచార సహిత మహా పూజలతో దేవి శరన్నవరాత్రి దసరా మహోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఉత్సవాల సందర్భంగా వనదుర్గాదేవి అమ్మవారికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పట్టు వస్త్రాలను సమర్పించ నున్నట్లు తెలిపారు. వేద బ్రాహ్మణ పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో 22 సోమవారం నుండి అక్టోబర్ 2 వరకు ప్రాత కాల సమయంలో వనదుర్గాదేవి అమ్మవారికి అభిషేకములు, విఘ్నేశ్వర పూజ, చతుష్షష్టి సహిత ఆవరణ అర్చనలు జరుగుతాయని పేర్కొన్నారు. 22 సోమవారం శ్రీ బాలాత్రిపురసుందరి దేవి- శైలపుత్రీ దేవిగా, 23 మంగళవారం శ్రీ గాయత్రీదేవి- బ్రహ్మచారిని, బుధవారం శ్రీ అన్నపూర్ణ- చంద్రఘంట దేవిగా, గురువారం శ్రీ వనదుర్గా- కూశ్మ0డ దేవిగా- శుక్రవారం శ్రీ మహాలక్ష్మీదేవి - స్కందమాత దేవిగా, శనివారం శ్రీ లాలితాత్రిపురసుందరీ దేవిగా- క్యాత్యాయనీదేవీగా, ఆదివారం శ్రీ మహాచండీ దేవిగా- కాళరాత్రిదేవిగా, సోమవారం శ్రీ సరస్వతీ దేవీగా, మంగళవారం దుర్గాదేవి-మహాగౌరీ దేవిగా, బుధవారం శ్రీ మహిషాసురమర్ధినీ దేవిగా- సిద్ధరాత్రి ,గురువారం విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరిదేవిగా రోజుకో విశేష అలంకారంలో దుర్గాదేవి అమ్మవారు దర్శనమిస్తారని ఈఓ చంద్రశేఖర్ వివరించారు. 29 న సోమవారం వనదుర్గాభవాని మాత అమ్మవారికి బోనాలు తీసే కార్యక్రమం ఉంటుందన్నారు. అక్టోబరు 1న బుధవారం ఉదయం 11 గంటలకు సుహాసిని పూజ,చండీహోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దేవీ నవరాత్రుల్లో భక్తులు రూ.1116 చెల్లించి గోత్రణామాలతో దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించుకోవచ్చన్నారు. దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో పది రోజుల పాటు ప్రాతినిధ్యం అన్నదాన కార్యక్రమం భక్తులకు వనదుర్గా అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు.దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలలో ప్రతీరోజు భక్తిరసమయ సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలునిరంతరం కొనసాగుతాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పవిత్ర దేవీశరన్నవ ఉత్సవాల్లో పాల్గొని వన దుర్గాదేవి అమ్మవారి ని దర్శించుకొని తీర్థప్రసాదాలు ను స్వీకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈఓ చంద్రశేఖర్,ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి

విద్యాధికారి నిజాముద్దీన్




**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలంలోని మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన క్రీడలలో విద్యార్థులు ఎంతో ప్రతిభ చూయించి, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారాని,మండల విద్యాధికారి నిజాముద్దీన్ తెలిపారు, అలాగే ఆటలలో విద్యార్థులు విధిగా పాల్గొనడమే విజయానికి మొదటి మెట్టు అని, ఇదే స్ఫూర్తిని కొనసాగించి విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు, తరువాత ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్, మెడల్స్ ను అందించి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు నాగరాజు, నల్లే శివరాజ్, రాఘవేంద్ర, అనిల్, పిఈటి లు మీనా కుమారి, సౌమ్య, రవి, రాజు, నవనీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ప్రైవేటు యాజమాన్యం సహకారంతో మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన క్రీడలలో విద్యార్థులు ఎంతో ప్రతిభ చూయించి, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారాని,మండల విద్యాధికారి నిజాముద్దీన్ తెలిపారు, అలాగే ఆటలలో విద్యార్థులు విధిగా పాల్గొనడమే విజయానికి మొదటి మెట్టు అని, ఇదే స్ఫూర్తిని కొనసాగించి విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు, తరువాత ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్, మెడల్స్ ను అందించి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు నాగరాజు, నల్లే శివరాజ్, రాఘవేంద్ర, అనిల్, పిఈటి లు మీనా కుమారి, సౌమ్య, రవి, రాజు, నవనీత,సీఆర్పీ అమీన్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి అడ్డాగా మారిన ఆ పోలీస్ ఠాణా

పోలీసు శాఖకు మచ్చగా మారిన ఎస్సై తీరు

సీపీ దృష్టి సారిస్తేగాని మారని అక్రమ వ్యవహారాలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగర శివారులోని పోలీస్ స్టేషన్ అక్రమ వసూళ్లకు అడ్డాగా మారింది. ప్రతి కేసులోనూ మామూలు పుచ్చుకోనిదే ఆ ఎస్ ఐకి పూటగడవదు. మామూళ్ల మత్తులో అసాంఘిక కార్యకలాపాలకు అండగా నిలుస్తున్న ఆ ఎస్ఐ పనితీరుపై పోలీస్ బాస్ సైతం దృష్టి సారించకపోవడంతో వసూళ్లకు అడ్డూఅదుపు లేకుండాపోయింది. చిన్నా చితక గొడవలు జరిగినా ఆ సార్ కు ఎంతో కొంత ముట్టజెప్పాల్సిందే. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కొలువు దీరిన జిల్లా కేంద్రంలోని శివారులో ఈ తతంగం జరగడం గమనార్హం. ఇటీవల టాస్క్ ఫోర్స్ దాడిలో పట్టుబడిన వారినుంచి ఏకంగా పెద్ద మొత్తంలో ముడుపులు పుచ్చుకుని వారిని వదిలివేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఓ ఇంటి వద్ద జరిగిన గొడవ విషయంలోనూ ఓ బాధిత మహిళ నుండి మామూళ్లు గుంజినట్లు ఆరోపణలున్నాయి. ఆ ఎస్ఐ అవినీతి అక్రమ వ్యవహారాలపై నిఘా వర్గాల దృష్టి సారించకపోవడం ఆయన పలుకుబడి ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఆ పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున మొరం దందా, మట్కా, పేకాట బెట్టింగ్ తో పాటు ఆ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏకంగా 16 నుండి 20 బెల్ట్ షాపులు నడుస్తున్నట్లు తెలుస్తోంది. వీటి నుండి నెలవారిగా మామూళ్లు సదరు ఎస్ఐకి అందుతుండడంతో ఆయన అవినీతి ఏస్థాయిలో సాగుతుందో తెలుస్తోంది. ఈ బెల్ట్ షాపుల నుంచి ఓ హోంగార్డ్ ప్రతి నెల వసూళ్లు చేసి ఎస్ఐకి అందజేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పోలీసు ఉన్నతాధికారులు సదరు ఎస్ఐపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఓ చిరుద్యోగిని బదిలీచేసి చేతులు దులుపుకున్నారు. గత ఏడాది కిందటే బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఠాణాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. పోలీసు ప్రక్షాళనలో భాగంగా అవినీతిబాటపడుతున్న పోలీసులపై చర్యలు తీసుకుంటున్న పోలీస్ బాస్ వసూళ్లకు అడ్డాగా మారిన ఈ పోలీస్ స్టేషన్ పై దృష్టి సారించాలని బాధితులు కోరుతున్నారు.

# మహమ్మద్ ప్రవక్త ( స) జీవితం ప్రపంచ మానవాళికి మార్గదర్శకం

జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షురాలు

అస్మా అంజుమ్



**అక్షర విజేత ఖమ్మం:-** జమాతే ఇస్లామి హింద్ ఇందిరానగర్ నార్త్ శాఖ కార్యాలయంలో మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రవక్త సందేశ ప్రచార ఉద్యమంలో భాగంగా నేడు నార్త్ అధ్యక్షురాలు హుస్సేన్ బి అధ్యక్షతన మహిళా పండితుల సమావేశం నిర్వహించబడింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జమాతే ఇస్లామీ హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు అస్మా అంజుమ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త (సఅసం) జీవితం మనందరికీ మార్గదర్శకమని ఆయన ప్రజల పట్ల ఎంతో జాలి, కరుణ, ఆదరణ చూపించే వారనీ ఆయన నోటి ద్వారా చేతల ద్వారా ఎప్పుడు ఏ ఒక్కరిని ఇబ్బంది కలిగించలేదని ,ఆయన అనుచరులుగా మనం కూడా ఆయన్ను ఆదర్శంగా తీసుకొని మన జీవితాలను చక్కదిద్దుకోవాలన్నారు. మహమ్మద్ ప్రవక్త ఒక కొడుకుగా, ఒక తండ్రిగా, ఒక సోదరుడిగా, ఆదర్శ దైవదాసుడిగా ,గొప్ప పరిపాలకుడిగా, ఒక స్నేహితుడిగా, ఆయన ఆదర్శ జీవితం ఒక తెరిచిన పుస్తకంలా మన ముందున్నదని ఆయన జీవిత చరిత్రను తెలుసుకొని ఆచరించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆయన ఆదర్శ బోధనలు పాటిస్తే సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం సోదర భావం వెలసిల్లుతాయని తెలియజేశారు. అనంతరం ఇస్లాం మహిళా పండితుల అధ్యక్షురాలు ఖాసీమా షాహిన్ మాట్లాడుతూ ప్రవక్త మొహమ్మద్ (స ) బోధనలు ఉటంకిస్తూ ఆయన ఆదర్శ జీవితం ,ఉత్తమమైన నడవడిక, ఆయన గుణగణాలు గురించి శ్రోతల హృదయాలను కదిలించే విధంగా ప్రసంగించారు .నేటికి ఆయన జీవితం ముస్లింలకే కాక ప్రపంచ మానవులందరికీ ఆదర్శమని, ఆయన బోధనలను అందరూ తూ.చా .తప్పకుండా పాటించవలసిన అవసరం నేడు ఎంతైనా ఉందన్నారు. ఈ కారిక్రమంలో ఖమ్మం సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అంజుమ్ ,ఖమ్మం సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుమ్ జమాత్ సభ్యులు ఆరిఫా, హబీబా ,సాలే హ తస్లీమ్, జహరా ఫాతిమా, సబిహ , ఫాతిమా , తబస్సుం, ఆస్మా , నసీమా ,శంసున్నిసా మరియు మహిళా మహిళా ఇస్లామియా పండితులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాట్ల హైస్కూల్ లో పి టి ఎం సమావేశం-బడి బతుకమ్మ సంబరాలు









## బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆస్తిత్వం:హెచ్ ఎం కొమ్మవరపు కృష్ణయ్య

**అక్షర విజేత దాట్ల:-** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన పి టి ఎం సమావేశం మరియు బడి బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ పాఠశాలలో జరిగే విద్యా కార్యక్రమాలను పిల్లలు క్రమశిక్షణ తో నేర్చుకుంటే భవిష్యత్ లో ఉన్నత స్థితి చేరుకుంటారని, పేరంట్స్ గా మీరు ఇంటి వద్ద ఒక కంట కనిపెట్టాల్సిన అవసరం ఉందని, తద్వారా మీరు మేము పిల్లలకు ఉజ్వల జీవితం ఇవ్వవచ్చని, ఇదే విధంగా మీ సహకారం తో ఈసారి కూడ పదవ తరగతి లో నూటికి నూరు శాతం సాధిద్దామని వివరిస్తూ, బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆస్తిత్వం అని, దీని ద్వారా మన ఆచార, సంప్రదాయం, ఆడపడుచులు తొమ్మిది రోజులు వివిధ రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఒకదగ్గరికి చేరి ఆనందసందోహాలతో పల్లె జీవన విధానాన్ని బతుకమ్మ పాటల్లో పాడుతారని వివరించారు. అనంతరం పిల్లలు పేర్చిన బతకమ్మలు ఒక దగ్గర చేర్చి పేరెంట్స్ మరియు పిల్లలు అంగరంగ వైభోగంగా బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమం లో పిల్లల తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్, రోషిణి, యాక స్వామి, మాధవి, రిషిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణకై త్వరితగతిన భూసేకరణ

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో భూసేకరణ అంశంపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలను ఆయా జిల్లాల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందించాల్సిన పరిహారం, ఇప్పటికే పూర్తయిన పరిహారం చెల్లింపులు, మార్కెట్ రేటు, భూమి అప్పగించడంలో జాప్యం జరుగుతున్న చోట అందుకు గల కారణాలు తదితర విషాయల గురించి సీ.ఎస్ కలెక్టర్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సీ.ఎస్ సూచించారు. ఇప్పటికే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని, అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి భూసేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణ విషయంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, జాతీయ రహదారి సంస్థకు భూములు స్వాధీనం చేయాలని ఆదేశించారు. భూసేకరణ కోసం అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయని, పనులు చేపట్టేందుకు కాంట్రాక్ట్ ఏజెన్సీలు కూడా సమాయత్తం అయి ఉన్నందున భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చొరవ చూపాలని సూచించారు. ఆయా సెక్షన్ల పరిధిలో ఎంత పని పూర్తయ్యింది, ఇంకా ఎంత మిగిలి ఉంది, ఎక్కడ పెండింగ్ ఉంది అన్నది పరిశీలన జరుపుతూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేందుకు వీలుగా అవసరమైన భూమిని సేకరించి నేషనల్ హైవే అథారిటీకి అప్పగించాలని అన్నారు. అటవీ భూముల సేకరణకు సత్వర అనుమతుల విషయంలో ప్రత్యేక చొరవ కనబర్చాలని సూచించారు. భూ సేకరణ ఇబ్బందులను అధిగమించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే 74 హెక్టార్ల భూమికి సంబంధించి అవార్డు ప్రక్రియ పూర్తయ్యిందని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. కోర్టు స్టే కారణంగా మరో 19.3 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియ నిలిచిందని, ఇటీవలే కోర్టు స్టే తొలగినందున సత్వరమే భూసేకరణను పూర్తి చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎఫ్ఓ వికాస్ మీనా, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ డీ-సెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాస్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





**అక్షర విజేత గజ్వేల్ :** జగదేవపూర్ మండల కేంద్రంలోని సెయింట్ పీటర్స్ హై స్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ఆవరణలో వివిధ రకాల పూలతో బతుకమ్మ ను పేర్చి పాఠశాల విద్యార్థులు, మహిళా బోధనా సిబ్బంది కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అంతకు ముందు జిల్లా,మండల స్థాయి పోటీలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ కనబరిచిన సందర్భంగా పిఈటీఎన్ మధు, జ్యోతి నీ పాఠశాల కరస్పాండెంట్లలిత, ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి అభినందించి శాలువాతో సన్మానించి మెమొంట్ అందజేశారు.అనంతరం పాఠశాలలో దసరా వేడుకల్లో ఒక ముఖ్యాంశం రవణ దాహన్ పేరుతో రావణుడి భారీ దిష్టి బొమ్మను దహనం చేశారు.బతుకమ్మను పూలతో అందంగా అలంకరించి,మెదటి బహుమతి బి, యశస్విని, రెండవ, టీ,శరణ్య, 10 వ తరగతి %ా%, వైష్ణవి 7 వతరగతి మూడవ ,నాలుగవ, బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు.ఇది తెలంగాణ మహిళల సంస్కృతిక జీవితంలో భాగం కావాలన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించిన్నట్లు వారు తెలిపారు.ఈ పండుగ కుటుంబ బంధాలను ,ముఖ్యంగా నిత్రాల మధ్య స్నేహబంధాలను బలపరుస్తుందని పేర్కొన్నారు. శ్రీ చైతన్య పాఠశాల లో విద్యతో పాటు క్రీడల్లో, వివిధ సంస్కృతిక కార్యక్రమంలో నిర్వహించడంలో పాఠశాల ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మచ్చేందర్, రాజేష్,మధు,రమేష్,భరత్ రెడ్డి, స్వామి,సంధ్య,పద్మ,అరుణ,సరిత, కవిత,జోష్ణ,భవాని,ఉమా, ఆకాంక్ష , రేణుక , తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతుల కన్నీళ్లు తుడిచినా చంద్రన్న

## ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి



**అక్షర విజేత ఎమ్మిగనూరు :** కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటోంది. ముఖ్యంగా ఉల్లిపాయ ధరల పతనంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రభుత్వం పెద్ద శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఉల్లి పంట పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ. 50,000 ఆర్థిక సాయం అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కర్నూలు జిల్లాలోనే ఖరీఫ్ సీజన్లో 45,278 ఎకరాల్లో సాగు చేసిన ఉల్లిపాయ పంటకు ఈ ఆర్థిక సాయం ద్వారా 24,218 మంది రైతులు లబ్ధిపొందనున్నారు. ఎన్నికల ముందు రైతులకు ఏడాదికి రూ. 20 వేల పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పినట్లుగానే, ఇప్పటికే మొదటి విడతలో రూ.7 వేల రూపాయలు జమ చేయడం జరిగింది. దీని కోసం ప్రభుత్వం రూ. 3,700 కోట్లు ఖర్చు చేసింది. అంతేకాకుండా ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున కొనుగోలు ప్రారంభించడం జరిగింది. ఇది రైతు శ్రమకు గౌరవం ఇచ్చే చర్య.జగన్ రెడ్డి పాలనలో మాత్రం రైతులు తీవ్రంగా నష్టపోయారు. 2019 నుంచి 2024 మధ్య అనేకసార్లు ఉల్లిపాయ ధరలు కిలోకు రూ. 2%-%4 వరకు పడిపోవడంతో రైతులు రోడ్డెక్కిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా 2023 డిసెంబర్ నుంచి 2024 మార్చి మధ్యలో ఉల్లిపాయ ధరలు దాదాపు 40% వరకు పడిపోయాయి. ఆ సమయంలో ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదు. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తుంది. రైతుల శ్రమకు గౌరవం ఇచ్చి, వారికీ న్యాయమైన ధరలు రావడానికి కృషి చేస్తోంది. రైతు అన్నదాతను కాపాడడం కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

# మంగళ గూడెం హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు





**అక్షర విజేత ఖమ్మంరూరల్ :-** తెలంగాణ సాంస్కృతి కి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఖమ్మం రూరల్ మంగళ గూడెం హైస్కూల్లో ఉత్సాహంగా సంప్రదాయబద్ధంగా శనివారం నిర్వహించారు . పాఠశాల ఆవరణమంతా పూలతో అలకరించబడగా , పేరెంట్స్ , ఉపాధ్యాయునిలు , విద్యార్థినులు రంగురంగుల దుస్తుల్లో, విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయునిలు కలిసి సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను తయారుచేసి వాటి చుట్టూ తిరుగుతూ.. బతుకమ్మ పాటలు పాడారు . పాఠశాల ఆవరణమంతా పండుగ శోభను సంతరించుకుంది . ఈ వేడుకలో తల్లిదండ్రులు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . ఇది విద్యార్థులకు తమ సంస్కృతి , సంప్రదాయాలను పెద్దల నుంచి నేర్చుకోవడానికి మంచి అవకాశం కల్పించింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదు , ఇది ప్రకృతిని , జీవితాన్ని పూజించే పండుగ . మన సంస్కృతిని , వారసత్వాన్ని భావితరాలకు అందించడం చాలా అవసర మన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇలా కలిసి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు . ఈ వేడుకలు విద్యార్థులలో వారి కుటుంబాలలో సాంస్కృతిక స్ఫూర్తిని , ఐకమత్యాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమం ముగింపులో, సాంప్రదాయ పద్ధతిలో ఊరు చివరి వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి శ్రీనివాస , డివిఎస్ రెడ్డి కూద్దూస్ కిస్టు అమృత వర్షిని జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చర్మకారుల సమస్యల పరిష్కారానికి ఉద్యమం

## సుమాల అంతోని
## ఏపీ సివిఎస్ జిల్లా కార్యదర్శి



**అక్షర విజేత మంత్రాలయం :** చర్మకారుల సమస్యల పరిష్కారానికై ఉద్యమాన్ని నిర్వహిస్తామని ఆంధ్ర ప్రదేశ్ చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమల ఆంథోని తెలియజేశారు. శనివారం ఏపీ సివిఎస్ బృందం మంత్రాలయం మండల కేంద్రంలో పనిచేస్తున్న చర్మకార వృత్తిదారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ సివిఎస్ జిల్లా కార్యదర్శి సుమాల అంతోని, మాజీ జిల్లా అధ్యక్షులు హెచ్ జయరాజు, మండల నాయకులు వీరేష్, కెవిపిఎస్ మండల కార్యదర్శి జి అంజి, ఉపాధ్యక్షులు సురేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్మకారుల పెన్షన్ ఆన్లైన్ ను వెంటనే విడుదల చేయాలన్నారు. చర్మకార వృత్తిదారుల పెన్షన్ను 4వేల నుండి పదివేల కు పెంచి వృత్తి కేంద్రాలను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలన్నారు. వృత్తిదారులందరికీ ఉచితంగా ఇస్తామన్న వృత్తి పరికరాల హామీ ఇప్పటికీ నెరవేరలేదన్నారు. ఎక్కడికక్కడ గ్రామస్థాయి సంఘ నిర్మాణం చేపట్టి సమస్యలు పరిష్కారం అయ్యేదాకా ఉద్యమించేందుకు సిద్ధం కావాలని వారు తెలియజేశారు.

# గిర్మాజీ పేట్ మండలంలో స్వచ్ఛ భారథ్



**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** మన ప్రియతమ దేశ ప్రధాని నరేంద్రమోదీ 75 వ జన్మదినోత్సవ సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్ష-2025లో భాగంగా శనివారంరోజు భారతీయ జనతా పార్టీ గిర్మాజీపేట మండల ఉపాధ్యక్షుల జెటిలింగ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో వరంగల్ లోని మట్టెవాడ హై స్కూల్ పరిసర ప్రాంతాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ సా,బిజెపి జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్ పర్యవేక్షణలో స్కూల్ పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ గిర్మాజీపేట మండలం ప్రతినిధులు ముత్తినేని లక్ష్మణ్ రావు, చింతం మహేందర్, సందీప్, రఘుపతి,ఆడెపు ప్రసాద్, వరుణ్, చంద్రశేఖర్, సృజన్, కుమార్ తదితరులు భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏడుపాయల దేవిశరన్నవరాత్రోత్సవాల ఆహ్వానపత్రికను కలెక్టర్ కు అందజేసిన ఈఓ చంద్రశేఖర్



**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయలలో కొలువై ఉన్న శ్రీ వనదుర్గా భవాని మాత అమ్మవారి దేవస్థానంలో సెప్టెంబర్ 22 వ తేదీ నుండి జరిగే దేవీశరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆహ్వాన పత్రికను అందజేశారు. కలక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఆలయ అర్చకులు ఆశీర్వదించి, ఆహ్వానపత్రికను, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈఓ వెంట ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రధాన పూజారి శంకర్ శర్మ, తదితరులు ఉన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి, మండల కేంద్రంలోని ఆకెనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో భాగమైన బతుకమ్మ పండుగ సంబరాలను ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ మన తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాల పండుగలను నిర్వహించుకోవాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. బతుకమ్మ ఆటపాటల వేడుక అనంతరం పిల్లల చేత రంగురంగుల తీరొక్క పూలను తెప్పించి పాఠశాల ఆవరణంలో పెద్ద ముత్తయిదుల చేత బతుకమ్మలను పేర్చి కుంకుమ పసుపులతో గౌరమ్మను పెట్టి పూజ చేసిన అనంతరం బతుకమ్మ పాటలకు తగ్గట్టుగా నృత్యాలు చేస్తూ అంబరాన్నంటిన సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి జేరిపోతుల, ఉపాధ్యాయులు జ్యోతి కుదురుపాక, విద్యార్థుల తల్లిదండ్రులు కే వెంకటమ్మ, పి అనూష, బానమ్మ, సత్యమ్మ, వైద్య సిబ్బంది తిరుమల, పుష్పలతా, అంగన్వాడీ టీచర్స్, డి సత్యమ్మ, వరలక్ష్మి,ఎస్ పద్మ, ఎన్ శంకరమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాణి నికేతన్ హై స్కూల్ లో ముందస్తుగా ఘనంగా బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత ఇల్లంతకుంట :** పూలను పూజించే పండుగ అయిన బతుకమ్మ సంబరాలు వాణి నికేతన్ హైస్కూల్లో ఘనంగా జరిగాయి. బతుకమ్మ బ్లూమ్స్ కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులు, తల్లులు ఇంటి వద్ద నుండి బతుకమ్మలను తీర్చుకొని వచ్చారు. పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఉంచి లయబద్ధంగా పాడుతూ ఉత్సాహంగా గడిపారు. అనంతరం గ్రామ సమీపంలోని బిక్క వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధి ల తోపాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించిన

### తాసిల్దార్ రామా దేవి. మరియు ఎంపీడీవో. నూర్జహాన్. సిడిపిఓ. రాజేశ్వరి



**అక్షర విజేత మంత్రాలయం :** మంత్రాలయంలో ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయాల ముందర కుతూ అధికారులు స్వర్ణాంధ్ర స్వేచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు మొక్కలు నాటడం వల్ల పచ్చదనాన్ని పెంపొందించవచ్చుని అధికారులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామా దేవి ఎంపీడీవో నూర్జహాన్. సిడిపిఓ రాజేశ్వరి. సూపర్వైజర్ సుమిత్ర .ఎంపిటిసి వెంకటేశులు పారిశుద్ధ కార్మికులు తదితరుల పాల్గొన్నారు

## ఎర్రవల్లిలో జిల్లా స్థాయి కబడ్డీ శిక్షణ శిబిరం ప్రారంభం



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వారం రోజులపాటు ఎర్రవల్లి ఫంక్షన్ హాల్ లో కబడ్డీ శిక్షణ శిబిరం తేదీ 19 నుండి 24 వరకు నిర్వహించడం జరుగుతుంది. శిక్షణ అనంతరం ఈనెల 25 నుండి 28 వరకు నిజాంబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు . ఈ కార్యక్రమంలో కబడ్డీ సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సీ సంతోష్ గుప్తా ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ మరియు కోశాధికారి కుంట సత్యం సంయుక్త కార్యదర్శి మహేష్, యాదగిరి ,బాలకృష్ణ తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి తాజా మాజీ ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు మాజీ విడిసి కమిటీ చైర్మన్ వి కృష్ణారెడ్డి, సిద్దిపేట జిల్లా త్వైఖండో అసోసియేషన్ అధ్యక్షులు నారన్నగారి రామ్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతకాయల స్వామి, మాజీ ఉపసర్పంచ్ కనకయ్య వార్డు సభ్యులు గీసు మల్లేశం, పరశు రాములు, సలేంద్రం శ్రీశైలం, సంఘ నవీన్ ,కుంట బాలచంద్రం.పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని బాల బాలికలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని అన్నారు. సిద్దిపేట జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో మరియు జాతీయస్థాయిలో నిలబెట్టాలని తెలియజేయడం జరిగింది.

## శ్రీ సాయి సాగర్ ఎంక్లేవ్‌లో ఈటెల రాజేందర్ పర్యటన





**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఆదివారం ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్‌లోని శ్రీ సాయి సాగర్ ఎంక్లేవ్‌లో పర్యటించారు. స్థానిక ప్రజలు మరియు బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి ఆహ్వానం మేరకు ఆయన సందర్శించారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, వర్షపు నీరు చేరి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించిన ఆయన, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఈఈ గోవర్ధన్ గౌడ్, జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి ఎలక్ట్రిసిటీ డీఈ స్వప్న, ఎలక్ట్రిసిటీ డీఈ గోపాల్ రావు, కంటోన్మెంట్ సీఈఓ, వాటర్ వర్క్స్ జీఎం హరీష్ శంకర్‌లతో చర్చించారు. గౌరీనగర్‌లో 20 లక్షలు ఎం.పి నిధుల ద్వారా మంజూరు చేయించానని, డివిజన్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పిలిచినా వస్తానని, మల్కాజిగిరి పార్లమెంట్ అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, మాణిక్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మహిళా నాయకురాలు సుజాత, శేఖర్, హర్జీత్ సింగ్, అజయ్, కపిల్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు భార్గవ్, మనీష్, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్స్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ నియోజకవర్గంలోని సెయింట్ జోసెఫ్స్ స్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ఆవరణలో వివిధ రకాల పూలతో బతుకమ్మ ను పేర్చి పాఠశాల విద్యార్థులు, మహిళా బోధనా సిబ్బంది కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ సుష్మా,కరస్పాండెంట్ సిస్టర్ బ్రిడ్జిట్, సిస్టర్ శౌరి త్రెసా మాట్లాడుతూ .... తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు.ఇది తెలంగాణ మహిళల సంస్కృతిక జీవితంలో భాగం కావాలన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించిన్నట్లు ఆమె తెలిపారు. ఈ పండుగ కుటుంబ బంధాలను ,ముఖ్యంగా మిత్రుల మధ్య స్నేహబంధాలను బలపరుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు స్వచ్ఛ భారత్ లో భాగస్వాములు కావాలి

### బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పోలీస్ శ్రీనివాస్ రెడ్డి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని శనివారం వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలో పోలీస్ శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా కెరెల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పోలీస్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టిక్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్లాస్టిక్ ను నివారించకపోతే ప్లాస్టిక్ భూమిలో పొరగా ఏర్పడడం వల్ల భూమిలో నీరు ఇంకి పోకుండా వరదలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఆహార పదార్థాలు ప్లాస్టిక్ వ్యర్థాలను అక్కడే విడిచి పెట్టడం వల్ల పశువులు, పక్షులు తిని మరణించే అవకాశం ఉందని తెలిపారు. గత 2014 నుంచి ఇప్పటి వరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన స్వచ్ఛ భారత్ వల్ల దేశంలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయని, ఇంకా మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని పిలుపునిచ్చిన ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు బాధ్యతతో పాల్గొని, స్వచ్ఛ భారత్ ను ముందుకు తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా పరిసరాలను, గ్రామన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

## ఏకలవ్య మరణానికి కారణం ఆకాష్ కుటుంబమే నా...?.

### విదేశాల్లో ఉండవలసిన వ్యక్తి ఇబ్రహీంపట్నంలో ఎందుకు ఉన్నాడు..?.

### ఏకలవ్య డ్రగ్స్ కి అలవాటు పడ్డాడా..?.



ఆర్ఆర్ టిఫిన్ సెంటర్



ఆకాష్ అతని సోదరుడు..



మృతుడు ఏకలవ్య.



ఆకాష్ తల్లిదండ్రులు...

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** నిండా 30 సంవత్సరాలు కూడా లేని యువకుడు గుండెపోటుతో చనిపోయాడనే విషయం ఇబ్రహీంపట్నం ప్రాంతంలో తీవ్ర విషాదని నింపింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని ఓ జ్యూస్ పాయింట్ వద్ద మేడ ఏకలవ్య (29) తండ్రి భద్రయ్య బుధవారం సుమారు రాత్రి 8:30 గంటలకు జ్యూస్ తాగుతున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయి మృతి చెందాడని స్థానికులు తెలిపారు. ఏకలవ్య తన ఇంట్లో తల్లిదండ్రులకు పై చదువుల కొరకు లండన్ వెళ్తున్నానని చెప్పి గత రెండు సంవత్సరాల నుండి ఇబ్రహీంపట్నం లోని తలదాచుకున్నాడని సమాచారం. స్థానికంగా ఉండే ఆర్.ఆర్ టిఫిన్ సెంటర్ యజమాని కుమారుడు ఆకాష్, చనిపోయిన యువకుడు ఏకలవ్య ఇద్దరు స్నేహితులు కావడంతో ఆకాష్ ఉండే ప్రాంతంలోనే ఒక గదిని అద్దెకు తీసుకున్నాడు. ఏకలవ్యకు సిగరెట్లు, మద్యం సేవించే అలవాటు ఉందని ఆకాష్ అతని తండ్రులు మీడియాకు తెలిపారు. అతడు సిగరెట్లు, మద్యం మాత్రమే తాగేవాడా..? లేక మత్తు ప్రదార్థాల అలవాటు కూడా ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆకాష్ కుటుంబం ఏకలవ్య నుండి 3 లక్షల రూపాయలు తీసుకొని రోజువారీగా అతని ఖర్చులకు కొంత డబ్బు ఇస్తున్నామని తెలపడంలో ఆంతర్యం ఏమిటని, అతనికి ఇన్ని రోజులు తిండి పెట్టి తల్లిదండ్రులకు తెలుపకుండా రహస్యంగా ఇక్కడే ఉంచడానికి గల కారణం ఏమిటని పలు అనుమానాలకు దారితీస్తుంది. ఏది ఏమైనా పోలీసులు ఈ ఘటనపై లోతుగా దర్యాప్తు చేసి నిజా నిజాలను తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యువతను చెడు మార్గంలో వెళ్లకుండా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

**ఏకలవ్య నేను యూకే లో ఉన్నప్పటినుండి స్నేహితులం... ఆకాష్.**

చనిపోయిన ఏకలవ్య నేను యూకే లో స్నేహితులుగా పరిచయం అయ్యాము అని ఏకలవ్య స్నేహితుడు ఆకాష్ తెలిపాడు. ఆకాష్ మాట్లాడుతూ అక్కడ అతనికి వీసా సమస్య వస్తే నేను సహాయం చేశాను. అతనికి అతని కుటుంబంతో గొడవ వల్ల గతంలో ఒకసారి ఆత్మహత్యా ప్రయత్నం కూడా చేశాడు. అతనికి అతని కుటుంబం వద్దకు వెళ్లడం ఇష్టం లేక నాతోపాటు ఇబ్రహీంపట్నం వచ్చాడు. యు.కె నుండి వచ్చిన తర్వాత ఇద్దరం ఒకే రూమ్ లో మూడు నెలలు ఉన్నాం తర్వాత నేను మా ఫ్యామిలీతో ఉన్నాను. మేము అప్పులు చేసి వ్యాపారం నడిపిస్తుంటాం ఏకలవ్య మా పరిస్థితి చూసి మాకు ఆర్థికంగా సహాయం చేస్తానని 3 లక్షల రూపాయలు నా సోదరుడు పృథ్వి పాటిల్ బ్యాంకు ఖాతా కి పంపడం జరిగింది. ఇందులో నుంచి ప్రతి రోజు అతని ఖర్చులకు కొంత డబ్బు తీసుకునేవాడు. దసరా తర్వాత మా ఇంటికి వెళ్తానని చెప్పడం జరిగింది. ఇదే విషయం మా సోదరుడు ఏకలవ్య బావ మనోజ్ కు చరవాణి ద్వారా చెప్పాడని ఆకాష్ తెలిపాడు.

**ఏకలవ్య మా దగ్గరే తినేవాడు ఆకాష్ తల్లిదండ్రులు.**

ఏకలవ్య మా కొడుకు ఆకాష్ మిత్రుడిగా లండన్ నుంచి వచ్చినట్లు మాకు పరిచయమై మా టిఫిన్ సెంటర్ దగ్గరే తినేవాడు. సపరేట్గా రూమ్ తీసుకొని ఉన్న భోజనం మాత్రం మా దగ్గరే తినేవాడు, మేము అతనిని కొడుకు మాదిరి చూసుకున్నామన్నారు. ఏకలవ్య ఎక్కువగా మందు, సిగరెట్ తాగేవాడు కాబట్టి రోజు అతని ఖర్చులకు డబ్బులు ఇచ్చే వారమని ఆకాష్ తల్లిదండ్రులు తెలిపారు.

**పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చాకే పూర్తి వివరాలు తెలుపుతాం పోలీసులు.**

ఈ సంఘటనపై ఇబ్రహీంపట్నం పోలీసులు ఏకలవ్య మృతికి సంబంధించిన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాతే ఈ కేసుకి సంబంధించిన పూర్తి వివరాలు తెలుపుతామని పత్రిక ముఖంగా తెలిపారు.

## అడవులను పెంచుతూ, వనసందనను ప్రతి ఒక్కరూ కాపాడాలి









### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

### సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు

### సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి డీఎంఎఫ్టీ నిధులు

### నీలాద్రి అర్బన్ పార్క్ లో పలు అభివృద్ధి పనులు, అటవీశాఖ మీటింగ్ హాల్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల.

**అక్షర విజేత సత్తుపల్లి :** సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి, గురువారం సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చైన్ లింక్ ఫెన్సింగ్, ఎకోఫ్రెండ్లీ సఫారీ వెహికల్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్, సిసిఎఫ్ భీమా నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్ధ్ విక్రం సింగ్ లతో కలిసి ప్రారంభించారు. బ్యాటరీ అపరేటెడ్ వెహికల్ లో కలెక్టర్ ను ప్రక్కన కూర్చోపెట్టుకొని మంత్రి డ్రైవింగ్ చేస్తూ పార్క్ మొత్తం వీక్షించారు. తర్వాత సత్తుపల్లి ఖమ్మం ప్రధాన రోడ్డులోని అటవీశాఖ డివిజన్ కార్యాలయం నందు అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగూచ్ఛం ఉంచి నివాళులు అర్పించి మొక్కను నాటారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పోడియంను ప్రారంభించారు. అనంతరం అటవీశాఖ సత్తుపల్లి కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అడవుల సంరక్షణ పర్యవేక్షణ కోసం అటవీ సిబ్బందికి రక్షణ పరికరాలు, మొబైల్ ఫోన్ లను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ సుందరీకరణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజల హృదయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు చిరస్థాయిలో నిలిచిపోతారని అన్నారు.బేతుపల్లి హై లెవెల్ కెనాల్, వేంసూరు ఎత్తిపోతల పథకం వంటి కొన్ని అభివృద్ధి పనులను భగవంతుడు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో పూర్తిచేసే అవకాశం సత్తుపల్లి ప్రజలు తనకు అందించారని మంత్రి తెలిపారు. రాజకీయాల, పార్టీలకతీతంగా సత్తుపల్లి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే లైన్, నీటి పారుదల సౌకర్యం కల్పన అభివృద్ధి పనులు జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సత్తుపల్లి గౌరవం కాపాడే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేయాలని అన్నారు. నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు తయారు చేస్తే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. సత్తుపల్లిలో జరిగే పని రాష్ట్రమంతా విస్తరించేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న చెరువు, బడి, కళాశాల, రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థిక పరిస్థితులకు ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. సింగరేణి వల్ల సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలో ఉత్పన్నమయ్యే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ నష్టపోయిన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా సంబంధిత శాఖ మంత్రి, సింగరేణి ఎండితో చర్చిస్తామని, దీనికి అనుగుణంగా సమగ్ర రిపోర్టు తయారు చేయాలని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద యాతాలకుంట టన్నెల్, ఇతర పనులు పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేస్తే రాబోయే జూన్ నాటికి గోదావరి జలాలను తీసుకుని వస్తానని మంత్రి తెలిపారు. వేంసూరు మండలానికి కృష్ణ జలాలతో పాటు గోదావరి జలాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు విస్తరిస్తున్న నేపథ్యంలో కల్లూరు గూడెంలో మరో ఫ్యాక్టరీ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ పంట ఉత్పత్తి పెరిగేందుకు తెనే టీగలను పెంచాలని అన్నారు. చిన్నపిల్లలు ఆకర్షితులయ్యే విధంగా జంతువులు, ఇతర వసతులను పార్కులో ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన పూర్తి సహాయ, సహకారం ప్రభుత్వం తరపున అందిస్తామని అన్నారు. మొక్కల పెంపకం ప్రణాళిక ప్రకారం చేయాలని, రోడ్ల విస్తరణ ప్రణాళికలు ఉన్న ప్రదేశాలలో రోడ్లకు కొంత దూరంలో మొక్కలు పెట్టాలని, కరెంట్ తీగలు క్రింద ఎటువంటి మొక్కలు పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ మైనింగ్ ద్వారా వచ్చే దుష్పరిణామాలను తగ్గించేందుకు వీలుగా అర్బన్ పార్క్ ను వీలైనంత మేరకు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, మంత్రితో కలిసి నీలాద్రి అర్బన్ పార్క్ లో అభివృద్ధి పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. అర్బన్ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆటవీ శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. సాంకేతికతను వినియోగిస్తూ నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ లో మనం సృష్టించిన వన సంపదను శాశ్వతంగా కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ సంరక్షణ కోసం అటవీ శాఖకు డ్రోన్ కెమెరాలను అందించడం జరుగుతుందని, వెలుగు మట్ల, నీలాద్రి అర్బన్ ఫారెస్ట్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ ఫారెస్ట్ సందర్శనకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చేలా చూస్తే వన సంపద సంరక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు. వీకెండ్స్ లో పిల్లలు అర్బన్ పార్కు వచ్చి సరదాగా గడిపేలా ఏర్పాట్లు చేయాలని, దీని ద్వారా పార్క్ ఆదాయం పెరిగి పార్క్ నిర్వహణకు నిధులు ఉపయోగ పడతాయని అన్నారు. పార్కులో ఆనిమల్స్ పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి నెలా అటవీ సంరక్షణ కోసం ఎఫ్.పి.సి. కమిటీ సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో ఉత్పన్నమయ్యే చిన్న, చిన్న సమస్యలు ఏర్పాటుకు పరిష్కరించుకోవాలని అన్నారు. అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఎస్ మంజుల, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ప్రభుత్వం : మంత్రి వివేక్

### దళిత జర్నలిస్ట్ ఫోరం డిమాండ్స్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా : వెన్నెల గద్దర్.

### 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: ఫోరం అధ్యక్షుడు కాశపోగు జాన్.







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** దళిత జర్నలిస్ట్ ఫోరం డిమాండ్స్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలన్నీ పరిష్కారం అయ్యే విధంగా చూస్తారని, కార్మిక శాఖ మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం హైదరాబాదు రవీంద్ర భారతి లోని దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలకు మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మరి అదే విధంగా సంస్కృతిక శాఖ సారథి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మేడి రమణ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, దళిత జర్నలిస్ట్ ఫోరం సలహాదారులు కృష్ణారెడ్డి, ఏ.జి.పి మునగరి కృష్ణ, ఏఐసీసీ నాయకుడు కేతూరి వెంకటేష్, దరువు ఎల్లన్న, ఉస్మానియా యూనివర్సిటీ నాయకుడు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కరణ్ సింగ్, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్, రాష్ట్ర నాయకులతో కలిసి, మంత్రి వివేకు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.... దళితుల అభివృద్ధికి కాక వెంకటస్వామి ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా తను కూడా దళిత జాతి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు తను అండగా ఉంటారని ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని తెలిపారు. వెన్నెల గద్దర్ మాట్లాడుతూ... సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే కలం యోధులందరికీ, దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో విలేకరుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జర్నలిస్టులను మెమొంటోస్ తో ఘనంగా సత్కరించారు. మంత్రి వివేక్ జర్నలిస్టులకు బ్యాగులను అందజేశారు. జాతీయ అధ్యక్షుడు కాశపోగు జాన్, కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథులను ఘనంగా శాలువా మమెంటోస్ తో ఘనంగా సన్మానించారు. దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు ప్రతి ఒక్కరిని శాలువతో సన్మానించి, మెమొంటో, సర్టిఫికెట్, బ్యాగ్ లను అందజేశారు. కళాకారుల ఆటపాటలు ఎంతో చైతన్యాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం తెలుగు రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, తెలంగాణ వర్కింగ్ కార్యదర్శి ధనుష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, జగత్ ప్రకాష్, యాదగిరి, కర్రోళ్ల అన్నమ్మ, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, సీనియర్ జర్నలిస్టు వార్త రాములు, కార్యవర్గ సభ్యులు రఘురాజు, యాదగిరి, శ్రీకాంత్, రాయుడు, వివిధ జిల్లాల దళిత జర్నలిస్ట్ లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీనివాస హైస్కూల్ లో బతుకమ్మ దసరా సంబరాలు







**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** కొంగరకలాన్ శ్రీనివాస హై స్కూల్ లో విద్యార్థి, విద్యార్థినుల తో బతుకమ్మ, దసరా ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి, బతుకమ్మ సంబరాలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ లక్కరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలలో జరిపే ప్రతి సంస్కృతిక కార్యక్రమాలకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులందరికీ పాఠశాల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. మన పండుగలు, సాంప్రదాయాలను కాపాడే బాధ్యత ప్రతి పాఠశాలపై ఉంది అన్నారు. డైరెక్టర్, ప్రిన్సిపాల్ లక్కరాజు రాధిక మాట్లాడుతూ... బతుకమ్మ, దసరా తెలంగాణలో అత్యంత ముఖ్యమైన పండుగలు. దసరా నవరాత్రుల్లో అమ్మవారిని ఘనంగా పూజించి మన మొక్కులను పూర్తి చేసుకుంటాము అలాగే బతుకమ్మ పండగ సందర్భంగా అమావాస్య ఎంగిలి బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు రోజుకు ఒక పేరుతో బతుకమ్మను పిలుస్తూ ఆడపడుచులందరూ ఆ అమ్మవారిని తలుచుకుంటూ ఆడి పాడే వేడుకగా బతుకమ్మ సంబరాలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకలో శ్రీనివాస హై స్కూల్ ఇన్‌ఛార్జ్ శ్రీశ్ల సౌజన్య,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ బి ఎఫ్ ఏ పి సి సీట్ సంపాదించిన జశ్వంత్ తేజ్ ని అభినందించిన పి యల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య



**అక్షర విజేత, చేవెళ్ల :** మర్పల్లి మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్య అమృతమ్మ దంపతుల రెండవ కుమారుడు జస్వంత్ తేజ్ చిన్నప్పటి నుంచి చదువులో మంచి జ్ఞానం కలిగి చదువుకుంటాడు అదేవిధంగా తన కోరిక ఇంజనీర్ కావాలి అని రాత్రనకా పగలనకా రేయి పగలు కష్టపడి చదువుకోవడం జరిగింది హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ బ్యాచిలర్ ఆఫ్ ఆర్టికల్చర్ కాలేజీలో తనకు సీటు రావడం ఎంతో సంతోషమని పిఎల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ తోటే విజయకుమార్ సీనియర్ రిపోర్టర్ మచ్చ రమేష్ దర్బార్ సుభాష్ అభినందించారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఫోన్ ద్వారా మాట్లాడి అభినందించడం జరిగింది తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఐపీఎస్ రిటైర్డ్ సెంట్రల్ పార్లమెంట్ స్పీకర్ ఫోన్ చేసి జస్వంత్ తేజ్ ని అభినందించడం జరిగింది. కష్టపడి చదవాలి మంచి ప్రయోజకులుగా కావాలి ఈనాటి పిల్లలే రేపటి పౌరులు అని వారికి అభినందించారు ఇలాంటి వాళ్లే మట్టిలో మాణిక్యాల లాంటి వాళ్ళు అన్నారు డాక్టర్ ఆరెపల్లి రాజేందర్ ఎన్ టి పి సి రిటైర్డ్ ఎండి అభినందించడం జరిగింది గ్రామంలో గ్రామంలో అందరూ అభినందించడం జరిగింది.

# విద్యార్థులు తమకోసం సమాజంలో ఉన్నతమైన విలువలను పెంపొందించుకోవాలి






**అక్షర విజేత, చేవెళ్ల :** సమాజం గర్వించదగ్గ స్థాయిలో తల్లిదండ్రులు తమ పిల్లలను చూసి గొప్పగా భావించేటట్టు దేశానికి విలువైన ఆస్తిగా తమను తాము మలుచుకోవాలని సిబిఐ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం నాడు చేవెళ్లలోని కే జి ఆర్ గార్డెన్ లో సత్యసాయి సేవా సంస్థలు రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో చేవెళ్ల సత్యసాయి సేవా సంస్థ మానవతా విలువలపై కళాశాల విద్యార్థులకు సెమినార్ నిర్వహించింది. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులందరూ తమకోసం గాక దేశం కోసం ధర్మం కోసం తన కన్న తల్లిదండ్రుల కోసం సమాజంలో ఉన్నతమైన విలువలను పెంపొందించడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు ఈ దేశం మనకేమిచ్చిందని గాక మనమే దేశానికి ఏమి ఇచ్చామని ఆలోచించాలని ఉద్బోధించారు. ప్రముఖ సైకాలజిస్ట్ మరియు మోటివేటర్ మల్లేష్.మాట్లాడుతూ పాప బీతి సంగనీతి దైవప్రీతి ఈ మూడు విషయాలపై విద్యార్థులు ఫోకజెయ్యాలని పిలుపునిచ్చారు మనకు నిజమైన హీరోలు సినిమా వాళ్లు కాదని దేశ దేశ భద్రత కోసం పోరాడుతున్న సైనికులు అహర్నిశలు తమ కోసం పాటుపడుతున్న తల్లిదండ్రులు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉపాధ్యాయులు నిజమైన హీరోలని ఆయన అన్నారు దేశం కోసం ధర్మం కోసం జీవితాన్ని అర్పించడమే నిజమైన మానవతా విలువలకు చిహ్నమని ఆయన భావించారు. ప్రముఖ మోటివేటర్ సైకాలజిస్ట్ గంప నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆలోచించి అడుగు వేయాలని ఒక చిన్న తప్పు జరిగిన జీవితంలో సరిదిద్దుకోలేని పొరపాటు అవుతుందని నొక్కి చెప్పారు ఆడుతూ పాడుతూ చదువుకుంటూ భవిష్యత్తులో దేశం కోసం నిరంతరం పాటుపడాలని పిలుపునిచ్చారు. నార్కోటిక్స్ విభాగం ఎస్పీ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా దూరంగా ఉంటూ తమను తాము ఉన్నతమైన వ్యక్తులుగా రూపొందాలని అన్నారు చెడు సావాసం చేసి జీవితాన్ని బలి చేసుకోవద్దని హితువు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ రేగళ్ల అనిల్ కుమార్ , స్టేట్ విద్యా విభాగం కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు శ్రీ యాదగిరి రావు, శ్రీ శ్రీ గోపాల చారి, వివేకానంద కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ జైపాల్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి , పి ఎస్ సి ఐ చైర్మన్ దేవర వెంకట రెడ్డి, సమత, చేవెళ్ల సత్యసాయి సేవా సంస్థల సభ్యులు, వివేకానంద కళాశాల, చైతన్య కళాశాల, బిజెఆర్ కళాశాల,ప్రభుత్వ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# శివార్ వెంకటాపూర్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు




**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచి రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ అనగా బతుకు అంటే జీవితమని అమ్మ అంటే తల్లి అని ప్రపంచంలో ఎక్కడ లేని సంస్కృతి సాంప్రదాయాలు తెలంగాణల ప్రత్యేకతగా నిలుస్తుందని.తొమ్మిది రోజులు ఘనంగా నిర్వహించేటువంటి ప్రకృతితో మమేకమై నిర్వహించేటువంటి పండుగ బతుకమ్మ పండుగ అని దీనిని అందరూ ఆనందంగా జరుపుకోవాలని మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ విద్యార్థులకు రేపటినుండి సెలవు కాబట్టి ఇంటి దగ్గర క్రమశిక్షణతో జరుపుకోవాలని సూచించనైనది. విద్యార్థులకు అదేవిధంగా తల్లిదండ్రులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్, సృజన,పద్మజ మధు, ముత్తయ్య,విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోరుమల్ల సన్ రైజ్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి:** దసరా ఉత్సవాల సందర్భంగా మేడిపల్లి మండల పోరుమల్ల గ్రామంలో బతుకమ్మ లను తయారుచేసి వాటిని పాఠశాల ఆవరణలో ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తోచిన విధంగా పూలను తీసుకొచ్చి బతుకమ్మలనుపేర్చి వాటిని అందంగా అలంకరించి బతుకమ్మ ఆడారు. వారితో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మరియు యాజమాన్యం, కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ఎడ్వర్డ్ జోయల్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వారు కూడా విద్యార్థిని విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు..

# ఎంబీబీఎస్ లో సీట్ సాధించిన ప్రొబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థిని

### అభినందించిన ఉపాధ్యాయ బృందం



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన బొల్లి బాబు ప్రేమలత ల కూతురు బొల్లి భవ్య శ్రీ మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ హైస్కూల్లో 10వ తరగతి వరకు చదివి అనంతరం విద్వాన్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని ఎంబిబిఎస్ ఆసిఫాబాద్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థినికి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని కష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకుపేరుతీసుకొచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఇలాగే ప్రతి విద్యార్థిని కష్టపడి జీవితంలో తమ లక్ష్యాల్ని సాధించాలని కోరారు.కార్యక్రమం లో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

# అక్రమ మైనింగ్ పై చర్యలు ఉంటాయి.. తాసిల్దార్ ఉషా శారద



**అక్షర విజేత ఎర్రుపాలెం :** అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ మన్నే ఉషా శారద పేర్కొన్నారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ అక్రమ మైనింగ్ పై అపోహలకు పోవద్దని ఎవరైనా అనుమతులు లేకుండా మట్టితోలకాల తోలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎర్రుపాలెం మండలంలోని మైనింగ్ సంబంధించిన క్వారీలు రాజుపాలెం,మామునూరు, తాటి గూడెం,పెద్ద గోపవరం గ్రామాలలో అనుమతులతో కూడిన క్వారీలు నిర్వహిస్తున్నట్లు ఆమె విలేకరుల దృష్టికి తెచ్చారు. త్వరలో పోలీసుల సహకారంతో మైనింగ్ ప్రాంతాలను పరిశీలించి అక్రమ తవ్వకాలు జరిగినట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ఇసుక కూపన్లు ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి 10 ట్రక్కుల ఇసుక అనుమతి ఉందన్నారు. మండలంలో జి పి ఓ లు 16 మంది అవసరం కాగా 14 మంది విధుల్లో చేరినట్లు ఆమె తెలిపారు. రేమిడిచర్ల ఒకటి, రెండు ఖాళీలుగా ఉన్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు ,సిబ్బంది పాల్గొన్నారు

# 19వ డివిజన్లో కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన కార్పొరేటర్



**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్ లో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు నాలుగు చెక్కులు రావడం జరిగింది. ఈరోజు సాయంత్రం ఎమ్మార్వో ఆఫీస్ నుంచి వచ్చిన అధికారులతో కలిసి 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి రెండు చెక్కులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఏర్గట్లలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం




**అక్షర విజేత, ఏర్గట్ల :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వస్తినారి శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా ఏర్గట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా నిజామాబాద్ నుండి డాక్టర్లు రావడం జరిగింది. డి.ఎం.హెచ్.ఓ రాజశ్రీ ఆదేశాలనుసారం 9 మంది డాక్టర్లు స్పెషలిస్టులు గైనకాలజిస్ట్, ఆప్తమాలజిస్ట్, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్ డెర్మటాలజీ, పీడియాట్రిక్స్, సైకియాట్రిస్ట్, డెంటల్, ఈ ఎన్ టీ స్పెషలిస్ట్ డాక్టర్ లు రావడం జరిగింది .ల్యాబ్ పరీక్షలు హెచ్ బి టెస్ట్ లు అవసరం ఉన్నవారికి టెస్టులు చేసి ఉచితంగానే మందులు ఇవ్వడం జరిగింది ఇందులో డిఎంహెచ్ఓ రాజశ్రీ ప్రోగ్రాం ఆఫీసర్ నాగరాజ్ డాక్టర్ రక్షిత ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎంపీ ఓ శివ చరణ్ ,సెక్రెటరీ జాకీర్ పి హెచ్ ఎన్ ఇందిరా సూపర్వైజర్ విజయ హెల్త్ అసిస్టెంట్ పండరి మోహన్ ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

# పెన్షన్ లు పెంచాలని ధర్నా



**అక్షరవిజేత, బోథ్ :** అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలము లోని, దేగామా గ్రామ పంచాయతీలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, బీడీ కార్మికులకు, పెన్షన్ పెంచాలని, డిమాండ్ తో ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోధుమల అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు,మరియు వితంతువులు, వికలాంగులు,పాల్గొన్నారు.

# ఆకుపాముల మాంటిసోరి ప్రైమరీ స్కూల్లో బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత మునగాల:-** మండలంలోని ఆకుపాముల మాంటిసోరి ప్రైమ్ స్కూల్లో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ఆకారాలలో పూలతో బతుకమ్మలను పేర్చి నృత్యాలను ప్రదర్శించారు. ఈ నృత్యాలు సూపర్లను ఆకర్షితులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఉల్లాసానికి క్రీడా నైపుణ్యానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దూరం చేస్తాయి. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు...

# తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో ఆకట్టుకున్న పప్పెట్రీ ప్రదర్శన



**అక్షర విజేత, చేవెళ్ల :** శనివారం 10 గంటలకు బాలురు ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత లు మాట్లాడుతూ దసరా సెలవుల్లో పిల్లలతో తల్లిదండ్రులు తగిన సమయాన్ని గడపాలని, విద్యార్థులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజూ ఒక గంట చదువుకునేలా చూడాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకునే విధంగా వారికి స్ఫూర్తివంతమైన వ్యక్తుల గురించి, కథలు చెప్పాలని, కుటుంబ విలువల గురించి వివరించాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిర్వహిస్తున్న వివిధ వినూత్న కార్యక్రమాలను వివరించారు.ఈ సమావేశంలో విద్యార్థులు ప్రదర్శించిన పప్పెట్రీ ప్రదర్శన అందరినీ అలరించింది. అనంతరం విద్యార్థులు వివిధ పూలను సేకరించి బతుకమ్మను పేర్చి , బతుకమ్మ పాటలకు నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు




**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సన్నిధానంలో శనివారం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రం ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు సూచనలతో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్మించారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పవిత్ర దేవాలయం ప్రాంగణంలో బిజెపి నాయకులు దేవరకొండ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటి వన సంరక్షణ మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ దేవరకొండ కోటేశ్వరరావు,మాజీ మండల అధ్యక్షులు మొక్కపాటి శ్రీనివాసరావు,జిల్లా నాయకులు ఉప్పాల చంద్రమౌళి,ఉపాధ్యక్షులు ధనుంజయ శర్మ,ప్రధాన కార్యదర్శి పిట్ల గోపాలరావు, యువమోర్చా అధ్యక్షుడు కన్నా రామకృష్ణ,ఓబిసి మండల అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్,మాజీ కిషన్ రైతు మండల అధ్యక్షుడు మిరియాల వెంకటేశ్వరరావు మీనవోలుబూతు అధ్యక్షులు పురం వెంకటరమణ, మేకపోతుల పుల్లారావు,పురం గోపాల్ రావు,జిల్లేపల్లి వెంకటేశ్వరరావు, కృష్ణారావు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్లో మరమత్తు పనులు

### సోనియా గాంధీనగర్ ఫేస్ 2,3లో విద్యుత్తు ఏఈ బాల్ రాజ్ బృందం పర్యటన..



**అక్షర విజేత, కాప్రా చర్లపల్లి :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని చెర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆదేశాల మేరకు శనివారం సోనియా గాంధీ నగర్ ఫేజ్2,3 లో విద్యుత్ సమస్యల విషయమై ఎస్ పి డి సి ఎల్ ఏఈ బాల్ రాజ్ బృందం తో కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంధీ నగర్ ఫేజ్ -2 ప్రెసిడెంట్ కనకయ్య,ఫేజ్ -3 ప్రెసిడెంట్ కనకయ్య,పరశురామ్, బాల్ నరసింహ,రాజా రత్నం,ప్రభాకర్,వెంకటేష్, విక్రమ్,సత్యనారాయణ,హీరా లాల్ నాయక్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి,బత్తుల శ్రీకాంత్ యాదవ్,గోపాల్ యాదవ్, కుందనపల్లి సిద్ధరాములు తదితరులు పాల్గొన్నారు. మరియు వారు మాట్లాడుతూ కాలనీలోని అనేక సమస్యలు ఉన్నాయి విద్యుత్ సమస్య ఒకటే కాదు రోడ్లు డ్రైనేజీ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుచున్నాడు.

# ఇచ్చిన మాట ప్రకారం 24 గంటల్లోపే మనమత్తులు చేయించిన ముప్పు శ్రీనివాసరెడ్డి

### హర్షం వ్యక్తం చేసిన సమీపంలోని కాలనీవాసులు..




**అక్షర విజేత,కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్వీనగర్ మెయిన్ రోడ్ లో గత రెండు రోజుల క్రితం వర్షానికి గుంతలు పడ్డ విషయాన్ని వాట్సఅప్ గ్రూపుల్లో పెట్టిన వెంటనే స్పందించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి వెనువెంటనే సందర్శించి తప్పకుండా 24 గంటల్లో దానికి పరిష్కారం చూపిస్తారని డిఈ మరియు తో మాట్లాడటం డిఈ కూడా సానుకూలంగా స్పందించి అన్న ప్రకారం 24 గంటల్లోపు తాత్కాలిక మరమ్మతులు చేపించినారు యాక్సిడెంట్లు జరగకుండా చేసారు, ఒకటి రెండు రోజుల్లో వర్షం వాతావరణం చూసుకొని డాంబర్ రోడ్ కూడా వేస్తారని చెప్పడం జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డికి మరియు సంబంధిత అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించినందుకు అక్కడి ప్రజల ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# పచ్చదనం పరిశుభ్రత మన అందరి లక్ష్యం - ప్రధాని నరేంద్ర మోడీ

### బిజెపి నాయకుల ఆధ్వర్యంలో హిందూ స్మశాన వాటికలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం..





**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాపుర మండలం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ మరియు ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్ అన్న సూచన మేరకుజవహర్ నగర్ పశ్చిమ శాఖ అధ్యక్షులు కలికోట కమలాకర్ %ఽ% ఓబిసి మోర్చా ఆధ్వర్యంలోమన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు మరియు సేవా పక్షంలో భాగంగా బాలాజీ నగర్ హిందూ స్మశాన వాటిక లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. హిందూ స్మశాన వాటికలో పిచ్చి మొక్కలను తొలగించి అక్కడ ఉన్న వ్యర్థ పదా పదార్థాలను, పనికిరాని వస్తువులను స్వచ్ఛభారత్ పేరిట శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, జవహర్ నగర్ బిజెపి ఇన్చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఈ కార్యక్రమానికి ఓబీసీ మోర్చా జిల్లా ఇన్చార్జిలు గొంగళ్ళ రాజా రమేష్, సుజాత నాయుడు, జవహర్ నగర్ పశ్చిమ శాఖ బిజెపి అధ్యక్షులు కమల్ మరియు రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, రాష్ట్ర బిజెవైఎం కార్యదర్శి ఉడుత సంతోష్ గుప్తా, రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి సుజాత, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు లక్ష్మినారాయణ, బీజేవైఎం మాజీ అధ్యక్షులు రామ్ నాయక్, స్థానిక బిజెపి ప్రధాన కార్యదర్శులు వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్, రాజేశ్వరి, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి, గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు నాయక్, ఓబీసీ మోర్చా కార్యదర్శి మహేందర్, భవాని, రామ్‌లాల్ నాయక్, ఈశ్వర్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు





**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ పూలను పేరుస్తూ బతుకమ్మ పాటలను పాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ ఈ పండుగ శుభప్రదమైన ప్రారంభాలను చేకూర్చాలని, ఇది చెడుపై మంచి విజయాన్ని,ధర్మం,సత్యం న్యాయం యొక్క విజయాన్ని సూచిస్తుందన్నారు ప్రజలు తమ సొంత బలహీనతలను అధిగమించడానికి ప్రోత్సహిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఎడతెరిపిలేని వర్షాలతో కాలనీలు ముంపుకు గురికాకుండా చర్యలు తీసుకుంటాం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..





**అక్షర విజేత,కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరుసగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలతో కాలనీలు వరద ముంపుకు గురికాకుండా ఉండేందుకుగాను అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పోచమ్మ గుడి మెయిన్ రోడ్డుపై శనివారం వరద నీటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ల మరమ్మతు పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీఐఎల్ టి ఐ ఎఫ్ ఆర్ గ్రౌండ్ నుంచి గత నాలుగు రోజులుగా వస్తున్న భారీ వరద నీళ్లు సాయి నగర్ కృష్ణారెడ్డి బంజారా కాలనీ నాగార్జున నగర్ ఫేస్ 1 శివ సాయి నగర్ మీనాక్షి నగర్ లక్ష్మీ నరసింహ కాలనీ తదితర కాలనీలను ముంచెత్తి స్థానిక కుటుంబాలు ఇబ్బందులు పడిన విషయమై ఆవేదన వ్యక్తం చేశారు. ఈసీఐఎల్ చౌరస్తా నుంచి కుషాయిగూడ మీదుగా అదే విధంగా ఈసీఐఎల్ టీ ఐ ఎఫ్ ఆర్ గ్రౌండ్ లో నుంచి వస్తున్న వరద నీళ్లు సాయి నగర్ మీదుగా పోచమ్మ గుడి వద్ద ప్రధాన రహదారి మలుపు వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైను మరమ్మతులకు గురి కావడం మూలంగా వరద నీళ్లు వెనక్కి తన్నుతూ కాలనీలను ముంచేత్తుతుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. పోచమ్మ గుడి వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుంచి వరద సాఫీగా కాప్రా నాగారం చెరువుల మధ్య నాలా లోకివెళ్లేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సాయి నగర్ అధ్యక్ష, కార్యదర్శులు సార. వినోద్ కుమార్, సింగిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోశాధికారి భళ్ళమూడి రవి ప్రసాద్, ఆలయం అధ్యక్షుడు గోపాల కృష్ణ రాజు, చాడ నర్సింహారెడ్డి, శ్రీ కాంత్ రెడ్డి, వెంకటేష్, బలేశ్ స్థానిక నాయకు లు సార అనిల్ కుమార్, గంపా కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, జై కృష్ణ, శేఖర్ , బాలాజీ, ప్రసాద్ , రెడ్డి , చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ స్వరూప్ నగర్ కాలనీ లో విస్తృతం గా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి

### అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం..

### ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి..





**అక్షర విజేత,ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని స్వరూప్ నగర్: కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్లోని స్వరూప్ నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి స్వరూప్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి ,మరియు పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి వివరించారు. స్వరూప్ నగర్ కాలనీలో సిసి రోడ్డు తో పాటు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు స్వరూప్ నగర్ కాలనీలో సిసి రోడ్డు తోపాటు, డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,ఈఈ హరి లాల్ , హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారి సత్యనారాయణ ,డిఈ వెన్నెల గౌడ్ ,డిఈ చందన ,ఏఈ రాజ్ కుమార్ ,స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,వెంకటేశ్వర రెడ్డి,సిద్దేశ్వర్ రావు ,పిసటి అంజి రెడ్డి ,మోదుగు మోహన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,అమరేందర్ ,సంతోష్,సత్యనారాయణ,నరేష్,జ్ఞానేశ్వర్ గుప్తా,ఆనంద్ ప్రభు ,భాస్కరెడ్డి,పూజారి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి మేధవిద్యాలయంలో రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి వైభవంగా సంబరాలు











### ప్రత్యేక పూజలు నిర్వహించిన కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి

### సంప్రదాయ దుస్తులతో ఆడి, పాడిన విద్యార్థులు ఉపాధ్యాయులు

**అక్షర విజేత, తాండూరు :** తెలంగాణ సంస్కృతి కి ప్రతీక అయిన బతకమ్మ పండుగను తాండూర్ పట్టణంలోని శ్రీ సాయి మేధ ఉద్యాలయం, ఆపిల్ కిడ్స్ పాఠశాలల్లో శనివారం సంప్రదాయపద్ధంగా బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. చిన్నారులు, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణమంతా పూలతో అలకరించి రంగురంగు పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పూజలు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ బ్రతుకమ్మ పండగ కేవలం పూల పండుగ మాత్రమే కాదు, ప్రపంచంలోనే ప్రకృతిని జీవితాన్ని పూజించే గొప్ప సంస్కృతీ, సంప్రదాయాలు తెలంగాణ ప్రజల సొంతమని, బతుకమ్మ పండుక తెలంగాణ సంస్కృతికి ప్రతీకని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో ముగిసిన బొడ్డమ్మ సంబురాలు



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలోతొమ్మిది రోజులుగా బొడ్డమ్మ వేడుకలు శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. బొడ్డెమ్మ చివరి రోజు మహిళలు, చిన్నపిల్లలు, గ్రామ పెద్దల పాల్గొని భక్తి శ్రద్దలతో, ఆటపాటలతో ముగింపు వేడుకలు ఉమామహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బొడ్డెమ్మపండగ వేడుకలు ముగిసాయి. ఈకార్యక్రమంలొ మాజీ ఉపసర్పంచ్ ఆకుల తిరుపతి, మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు పోతుల విజేందర్ ,సింగల్ విండో డైరెక్టర్ పూజారి రాజేందర్, మత్స్య సంఘం అధ్యక్షులు ఆకుల రాజన్న, గౌడ సంఘం అధ్యక్షులు నారగాని ఎల్లాస్వమి గౌడ్,మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు బాపని రాజయ్య, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కడారి బాబు,సమితి సభ్యులు పనికెలా వసంత, దూలం అన్నపూర్ణ, బెనికి రాజు, పనికెల శివకృష్ణ, గందే ప్రకాష్, వాలా నర్సింగరావు, సింగం రాజవిరు, ఆరెందల శంకరయ్య, ఆలేటి తిరుపతి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

### విద్యార్థులకు చదువుతోపాటు పండుగలు, ఆచారాల పట్ల అవగాహన ఉండాలి.

### ప్రధానోపాధ్యాయురాలు వెంకట వరలక్ష్మి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆదిభట్ల మున్సిపాలిటీ ఎంపీ పటేల్ గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు బతుకమ్మలను పేర్చి, ఆట పాటలతో మేళ తాళాలతో ఉత్సాహంగా బతుకమ్మల చుట్టూ తెలంగాణ సంప్రదాయంలో నృత్యాలు చేశారు. విద్యార్థులకు చదువుతోపాటు మన తెలంగాణ సాంప్రదాయాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాల పట్ల, భారతదేశ పండుగలు వాటి విశిష్టత పట్ల విజ్ఞానాన్ని అందించడానికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోలామన్, వెంకటేష్, అరుంధతి, చైతన్య, జగన్, గోపాల్, సుదర్శన్ రెడ్డి, బొందయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ







**అక్షర విజేత: చిగురుమామిడి:** ప్రకృతిని పూలను పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోల రాంచంద్రారెడ్డి అన్నారు. శనివారం రోజున చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించే ప్రకృతిలో సహజంగా దొరికే పూలతోనే కొలిచే పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు. విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. సాంప్రదాయ దుస్తులను ధరించి బతకమ్మ పాటలు పాడుతూ ఆడారు. విద్యార్థినిలు, విద్యార్థుల తల్లులతోపాటు పాఠశాల ఉపాధ్యాయినీలు బతుకమ్మ పాటలు ఆలపిస్తూ ఉల్లాసంగా ఆడారు. విద్యార్థినిలకు మరియు విద్యార్థుల తల్లులకు రెండువేల రూపాయలు విలువ చేసే కోళలను మహదేవ పూజా స్టోర్స్ కరీంనగర్ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు కలువల సువర్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు డి.నర్సింహస్వామి, పి అనురాధ,ఎం. అనితాకుమారి, కె.ప్రేమలత,వి. రవీందర్ అంగన్వాడీ టీచర్, జి.పద్మ ,విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు

# నీట్ పరీక్షల్లో మెరిసిన ఆణిముత్యం

### ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించిన గుడ్ల కీర్తన



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ లో గుడ్ల రాధ శ్రీనివాస్ ,కుమార్తె గుడ్ల కీర్తన ఎంబీబీఎస్ సిట్ ఉస్మానియా మెడికల్ కాలేజ్ (ఓయూ ) సాధించారు ఎంతో కష్టపడి చదివి డాక్టర్ సాధించడం మా కుటుంబ సభ్యులు ఎంతో సంతోషం గా ఉన్నారు, ఇలాగానే చదివి భవిష్యత్తు లో ఉన్నత స్థాయి కీ వెళ్ళాలి అని కోరుకుంటూన్నాము గుడ్ల కీర్తన కు హృదయ పూర్వక శుభాకాంక్షలు కుటుంబ సభ్యులు,

# ఎస్డీఎఫ్ ఫండ్స్ ను వెంటనే మంజూరు చేయాలి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35వ డివిజన్లో లిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజ్ అవుట్లెట్ సమస్య తన దృష్టికి రావడంతో, ఆ ప్రాంతంలో ప్రత్యక్షంగా పరిశీలించారు. డ్రైనేజ్ నీరు మరియు అధిక వర్షపాతం సమయంలో బడంగ్పేట్, బాలాపూర్ పై ప్రాంతాల నుండి విపరీతంగా వర్షపు నీరు చేరి డ్రైనేజ్ వ్యవస్థ పొంగిపొర్లుతోందని అతి ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు అవస్థలు ఎదుర్కొంటున్నారని స్థానికులు వివరించారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, ఎస్ఎన్డిపి నాలా అధికారులతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకై మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, హయాంలో మంజూరైన ఎస్డిఎఫ్ ఫండ్స్ తక్షణమే మంజూరు చేయాలని రేవంత్ సర్కార్ కు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కమిషనర్, డీఈ సహా ఇతర అధికారులు, స్థానిక మాజీ కార్పొరేటర్ సౌందర్య విజయ్, అర్కల కామేష్ రెడ్డి, శీను నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, మదారి రమేష్ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పల్లె జంగయ్య గౌడ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యం







## పెరుమాళ్ల ఎడ్యూకేటషనల్ సొసైటి చైర్మన్ పి. వెంకట్ రెడ్డి
## శ్రీసాయిమేధాలో అట్టహాసంగా ఇన్వెస్టిచర్ సెర్మనీ

**అక్షర విజేత, తాండూరు :** ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు జవాబుదారితనం పాటించేలా తయారు చేయాలని పెరుమాళ్ల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, శ్రీ సాయి మేధ విద్యాలయ కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణం శివాజీ చౌక్ లోని శ్రీ సాయి మేధ విద్యాలయంలో విద్యార్థులకు నాయకత్వ బాధ్యతల అప్పగింత (ఇన్వెస్టిచర్ సెర్మనీ)పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ పీపుల్ లీడర్ (విద్యార్థి, విద్యార్థిని) క్లబ్ జనరల్ సెక్రెటరీ, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఆరోతరగతి నుంచి పదో తరగతి వరకు (గ్రీన్, రెడ్, ఎల్లో, బ్లూ) గ్రూపుల కెప్టెన్లను ఎన్నుకోగా వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే విద్యార్థులు అంకితభావం, చిత్తశుద్ధితో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రపంచానికి నైతికత, దూరదృష్టి కలిగిన నాయకత్వం అవసరమన్నారు. పాఠశాలలో విద్యార్థినీవిద్యార్థులకు హెడ్ బాయ్, హెడ్ గర్ల్ పదవుల కోసం ఎన్నికలు పెట్టి.. మరోవైపు చట్టసభలకు ప్రజాప్రతినిధులకు ఎన్నుకున్నట్టుగా ఎన్నికల పోలింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించిన ఉపాధ్యాయులను అభినందించారు. ముఖ్యంగా, విద్యార్థి కౌన్సిల్లో ఎన్నుకోబడిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నాయకత్వం అంటే కేవలం అధికారం కాదు, సేవ చేయడమన్నారు. పదవి బాధ్యతలు తీసుకున్న విద్యార్థులు సహ విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు చక్కటి మార్గనిర్దేశం చేసి, వారిలోని నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మంజుల రెడ్డి, కల్పన, ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిందితుని అరెస్టు చేసిన పోలీసులు

## సిఐ మహేందర్ రెడ్డి,ఎస్సై దామోదర్



**అక్షర విజేత గజ్వేల్ :** ఇరు కుటుంబాల మధ్య గొడవలో మహిళ మృతి చెందిన ఘటన పాములపర్తి గ్రామంలో చోటుచేసుకుంది. రూరల్ సిఐ మహేందర్ రెడ్డి,ఎస్సై దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం పాములపర్తి గ్రామానికి చెందిన అయ్యనోళ్ళ భూపాల్ తండ్రి సత్తయ్య అనే వ్యక్తి కొద్ది రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన కొండి ఎల్లమ్మ అనే మహిళను అయ్యేనుళ్ళ భూపాల్ నెట్టి వేయడం వల్ల కడుపులో బలమైన గాయమై చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మరణించినది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇట్టి కేసు విషయంలో అయ్యనోళ్ళ భూపాల్ ను తేది 20 శనివారం రోజు గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్,ఎస్సై దామోదర్ నేరస్తుడిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# ప్రజాస్వామ్య విధానం- ఎన్నికల అవగాహన

## ఇటిక్యాల మోడల్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు




**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్ లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు పూలతో బతుకమ్మలు పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. అదే సందర్భంలో పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలను కూడా నిర్వహించారు. విద్యార్థులకు ప్రజాస్వామ్య విధానం, ఎన్నికల నియమాలు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని పాఠశాల వర్గాలు చేపట్టాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కల్లూరి సంతోష్ మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి,మాజీ సర్పంచులు మరిపెల్లి నారాయణ గౌడ్,నీరటి శ్రీనివాస్,సామల వేణు,మాజీ ఎంపిటిసి ఆదిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కదార్ల చంద్రశేఖర్,గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, నాయకులు నల్ల గంగారెడ్డి, అమ్మబడి కమిటీ అధ్యక్షులు జవ్వాజి వనిత, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు నర్సయ్య, రమేష్, రాంబాబు, శ్రీధర్, నరేష్, శ్రీలత తదితరులు హాజరయ్యారు.

# డాక్టర్ ఏఎస్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి




**అక్షర విజేత,కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని ఏఎస్ రావు నగర్ డివిజన్లో పద్మభూషణ్ డాక్టర్ ఎ. ఎస్. రావు (అయ్యగారి సంభాశివరావు) 111 వ జయంతి సందర్భంగా ఈ రోజు డా. ఎ. ఎస్. రావు నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి న ఎం ఎల్ ఏ బండారి లక్ష్మారెడ్డి , మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, కార్యదర్శి కుమార స్వామి, బేతల బాలరాజు, ఎస్. ఎ. రహీమ్, మురళి పంతులు, మహేష్ గౌడ్, సింగారం రాజు, మనెమ్మ, కృష్ణ, మాట్లగిరి, ఊట్ల మొగులయ్య, సాయి రెడ్డి, యాకయ్య, వెంకట్ రాజు, భవాని నగర్ మొగులయ్య, శివ, సత్యనారాయణ, బసవయ్య, ప్రకాష్, రాజు గౌడ్, నాగపురి రాజు, తిరుమలయ్య మరియు వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రోడ్డుపైనే లైటింగ్ పోల్స్ విద్యుత్ స్తంభం అదమరిస్తే అపాయం

## బిజెపి పట్టణ అధ్యక్షులు నగరం మల్లేశం




**అక్షర విజేత, తాండూరు :** తాండూరు పట్టణంలోని మెయిన్ రోడ్డు బస్టాండ్ మార్గంలో గల రోడ్డు వైండింగ్లో అలాగే వదిలేసి నాడీ రోడ్డు మీదికి వచ్చినటువంటి విద్యుత్ స్తంభాలు లైటింగ్ పోల్స్ జియో బిఎస్ఎన్ఎల్ పోల్స్ వల్ల ప్రయాణికులకు పాదాచార్లకు వాహనదారులకు చాలా ఇబ్బంది అవుతుంది కొన్ని ఆక్సిడెంట్లు కూడా అయినాయి చాలా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి వెంటనే మున్సిపల్ సిబ్బంది విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి నడిరోడ్డు పైన ఉన్నటువంటి స్తంభాల అన్నిటినీ కూడా ఒక సైడ్ కి పాదాచార్లకు ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కాకుండా చూడగలరని చెప్పేసి తాండూరు బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు నాగారం మల్లేశం బిజెపి పార్టీ తరఫున పత్రికా ముఖంగ మున్సిపల్ కమిషనర్ అదేవిధంగా విద్యుత్ డిఈ ఏఈ కోరడం జరుగుతుంది. రోడ్ వెండింగ్ లో ఏ విధంగా అయితే జెసిబి లు పెట్టి రోడ్ అప్రోచ్ అయిన వాళ్లను ఏ విధంగా అయితే తీశారో అదే విధంగా చిత్తశుద్ధితోటి లైటింగ్ పోల్స్ విద్యుత్ స్తంభాలను జియో పోల్స్ బిఎస్ఎన్ఎల్ పోల్సు ప్రైవేట్ పోల్స్ అన్నీ కూడా ఒక సైడ్ కి తీసుకురావాలని చెప్పేసి మనవి చేయుచున్నాను ప్రైవేటు యజమాని కూడా పత్రికాముఖంగా కోరడం జరుగుతుంది లేనియెడల మీ మీ కార్యాలయ ముందు ధర్నా చేయాల్సి వస్తుంది.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**అక్షరవిజేత,షాబాద్ :** అంతారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులు పూలతో అలంకరించిన బతుకమ్మలను సాంప్రదాయ గీతాలతో ఆడిపాడుతూ పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంగా మార్చారు. పూల సోయగం, పిల్లల ఉత్సాహం కలసి ఆహ్లాదకర దృశ్యాన్ని సృష్టించాయి. ఈ వేడుకలో పాల్గొన్న మాజీ సర్పంచ్ బుచ్చయ్య, ఏపీసీ చైర్పర్సన్ మమత విద్యార్థులను అభినందిస్తూ, చిన్నారుల్లో సాంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంలో బతుకమ్మ వేడుకల ప్రాధాన్యతను వివరించారు. ప్రధానోపాధ్యాయుడు శేఖర్ గౌడ్, ఉపాధ్యాయులు శ్రీలత, సుజాత, అంగన్వాడీ టీచర్ ఇందిర విద్యార్థులకు సాంప్రదాయం, సంస్కృతి రెండింటినీ కలిపి నేర్పడం పాఠశాల లక్ష్యమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు సంగీత, మాధవి, ఉదయరాణి, హంస, బాలమని, పెంటమ్మ, యాదగిరి, అంజిలయ్య, నర్సింలు తదితరులు పాల్గొని కార్యక్రమానికి మరింత భిన్నమైన అందాన్ని తెచ్చారు. పూల వాసనలతో, బతుకమ్మ గీతాలతో కళకళలాడిన ఈ వేడుక గ్రామస్థుల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచింది.

# మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నరేష్


**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం మధుట్ల గ్రామానికి చెందిన చెట్పల్లి నరేష్ ను మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నరేష్ అందజేసి అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటితో పేదింటి కల నెరవేర్చింది

## ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన లబ్దిదారులు



**అక్షర విజేత కామారెడ్డి జిల్లా :** బిచ్కుంద మండలం కేంద్రానికి చెందిన మక్కాయి సాయిలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో సొంత ఇంటి కల నెరవేరిందన్నారు. గత 30 సంవత్సరాలుగా ఉండడానికి ఇల్లు లేక ఎన్నో అవస్థలు పడ్డామని తెలిపారు. శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతారావు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందన్నారు. ఇంటి నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు అకౌంట్ లో పడిన సందర్భంగా ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల కొరకు నిరంతరం పనిచేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిరంతర ప్రక్రియని, ప్రతి పేదోనికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రవి పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, కొంద్ర బాలకృష్ణ, చింతల్ హన్మండ్లు, సంతోష్ అప్ప, యూత్ ఉపాధ్యక్షులు యోగేష్ సెట్, అసద్ అలీ, బొగడ మీది సాయిలు, తుకారాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండలం బాబుల్గావ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధినీ చూసి పార్టీలో చేరామన్నారు. శాసనసభ్యులు తోటరాక్షన్ కాంతారావు ఆధ్వర్యంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిలు, యాసీన్, రాజు, విష్ణు, శివకుమార్ శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 22న దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ





**అక్షర విజేత ఖమ్మం రూరల్:-** దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో 22వ తేదీన జరగనున్న ఫ్రెషర్స్ పార్టీకి శుభారంభం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు అద్భుతమైన స్వాగత వేదికను సిద్ధం చేసి, స్నేహపూర్వక వాతావరణంలో ఫ్రెషర్స్ పార్టీ జరపబోతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ఫ్రెషర్స్ పార్టీకి సంబంధించిన ప్రత్యేక ఫ్లెక్స్ను ఆవిష్కరించడం విశేషం. ఈ వేడుకలో కళాశాల అధిపతి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కిరణ్ పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని, కళాశాల విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలలోనూ ముందంజలో ఉండాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చైతన్య , విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానస, రాజ్, సోమశేఖర్ నవీన్, వెంకటరావు , శ్రావణి రేహమతి సాదిక్ పుల్లయతో పాటు ఇతర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఫ్రెషర్స్ మరియు సీనియర్స్ కలిసి ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.

# తెలంగాణ ప్రజల సంస్కృతి సంప్రదాయాల ప్రతీక "బతుకమ్మ పండుగ"


## విజ్డం హై స్కూల్ లో ఘనంగా ముందస్తు దసరా, బతుకమ్మ సంబరాలు




**అక్షరవిజేత,రాయికల్:** మండలంలోని విజ్డం హై స్కూల్ లో ముందస్తు దసరా, బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అందరూ రంగు రంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి,కోలాటం,ఆటపాటలతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి మాట్లాడుతూ పండుగ అంటే దేవుళ్లను పూలతో పూజిస్తారు కానీ పూలనే పూజించే పండుగ మన బతుకమ్మ పండుగ అని,బతుకమ్మ అంటే జీవితాన్ని ఆహ్వానించు అని అర్థం అన్నారు. ఇది తెలంగాణకు ప్రత్యేకమైన పండుగ, ముఖ్యంగా స్త్రీలచే జరుపుకోబడుతుందని ఈ పండుగలో పార్వతి దేవి (గౌరీదేవి)ని పూజిస్తారు, ప్రకృతిని గౌరవిస్తారు మరియు భూమి, నీటితో మానవులకున్న సంబంధాన్ని జరుపుకుంటారన్నారు. బతుకమ్మ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం

## ఆర్థిక సహాయం అందించిన మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు అశోక్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి గ్రామాల్లో ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు సహాయం అందిస్తున్నారని మండల బి ఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు అశోక్ అన్నారు. శనివారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన ఒగ్గు శివమ్మ ఆకస్మికంగా మరణించడం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల కొరకు 5000 ఆర్థిక సహాయం పంపడం తో పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిర అశోక్ మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. పాల్గొన్న వారు పార్టీ అధ్యక్షులు గొల్లముసలి అశోక్, ఒగ్గు గోపాల్, ఒగ్గు అంజయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ తుమ్మల సంగయ్య, మాజి గ్రామ పంచాయతీ మెంబెర్స్ ఒగ్గు నర్సిములు, ఒగ్గు శ్రీశైలం, జోగిని గోపాల్, జోగిని రాచయ్య, తుమ్మల నాగేష్, తుమ్మల నర్సిములు, కిష్టయ్య, ఒగ్గు వెంకట్, బంటు అంతయ్య, బంటు బాలప్ప, ఒగ్గు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు






**అక్షరవిజేత. దేవరకొండ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏబీవీపీ నల్గొండ విభాగ్ హాస్టల్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ ప్రధానంగా మహిళలకు ప్రాముఖ్యత బతుకమ్మ పండుగ ఉంటుంది, మన దేశ సంస్కృతి లో గోవుని గోమాత, భూమిని భూమాత, అన్నం ని అన్నపూర్ణ దేవి మాత , చదువును చదువుల తల్లి సరస్వతిగా పైసలను లక్ష్మీదేవిగా కొలుచుకుంటాం అనీ అన్నారు . దేవుడికి పూజ చేయడానికి పూలు ఉపయోగిస్తారు కానీ మన తెలంగాణ రాష్ట్రంలో పువ్వులను సైతం పూజిస్తూ ప్రత్యేక పండుగ మనము రంగురంగులు పువ్వులు పేర్చి వేరువేరు పేర్లతో గౌరమ్మని కొలువు తీర్చి తొమ్మిది రోజులపాటు ఘనంగా జరుపుకుటామని అన్నారు.ఈ కార్యక్రమం లో మోడల్ కళాశాల కార్యదర్శి బీ. వినయ్, విక్రమ్, ఐతరాజు కొండల్, భూషరాజు రాకేష్, మణి,శివ, మౌనిక,శిల్ప శిరీషష్, శ్రావణి , నందిని తదితరులు పాల్గొన్నారు

# ఓట్ చోరీ పై రాహుల్ గాంధీ కి తోడుగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ మద్దతు

## వేజెండ్ల సాయికుమార్ ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు







**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా కేంద్రంలోని 316%ఽ%317 బూత్ లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ బాయ్,కో.ఇంచార్జ్ లు భవ్య కే.ఆర్.రోషి కుశాల్ జైస్వాల్ ఆదేశానుసారం ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ ఇంటి ఇంటికి వెళ్ళి ఓట్ చోరీ అంశంపై ప్రజలకు వివరించారు,ప్రజల నుంచి సంతకాలు సేకరించారు.ఈసందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ మాట్లాడుతూ ఓట్ చోరీ పై ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి తామంతా అండగా ఉన్నామన్నారు.దొంగ హామీలు,దొంగ ఓట్లతో గద్దెనెక్కిన మోడీ ప్రతి ఏటా యువతకు 2,కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తుందని విమర్శించారు.మోడీ సర్కార్ ఈసీ కుమ్మక్కై దేశ ప్రజల ఓట్లను దొంగిలించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్స్ బెజ్జంబాలగంగాధర్, ఆదర్శ నాయుడు, ఖమ్మం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఖైజర్ చల్లగుండ్ల సాయితేజ, ఆకాష్.జిల్లా సోషల్ మీడియా కో ఆర్డనేటర్ బెల్లం సాయి తేజ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డనేటర్ దేనేష్ నాయుడు 27వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి ఉపేందర్ సేవాదళ్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జానీ ఖమ్మం మాజీ నియోజకవర్గ అధ్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు సంపత్, అఖిల్, ప్రవీణ్, మధు, ప్రశాంత్, శివ పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ దసరా ఉత్సవాలు









**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ మరియు దసరా పండగలు శనివారంరోజు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాలలో ఆరడుగుల ఎత్తులో రకరకాల పూలు, ఆకులతో బతుకమ్మను తయారు చేసి పాఠశాల ఆవరణలో బతుకమ్మను పెట్టి విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. అనంతరం పట్టణంలోని రహదారి గుండా ర్యాలీ చేసి పలుకూడలు లలో విద్యార్థులు నృత్యాలు చేస్తూ కోలలు వేస్తూ అలరించిచూపర్లను ఆకట్టుకున్నారు. తదుపరి విద్యార్థులు పాఠశాల డైరెక్టర్ సమక్షంలో మహిషాసుర సంహార కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యార్థులు మన తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ అండగా గొప్పతనం గురించి , దసరా పండుగ ల ప్రాముఖ్యత గురించి వివిధ భాషలలో ఉపన్యాసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు,ప్రిన్సిపాల్ జె. వేణుగోపాల్ రావు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల ముందు నిరసన తెలిపిన వృద్ధులు వికలాంగులు



గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి వినతి పత్రం అందించిన పింఛన్ దారులు





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు వితంతుల వికలాంగుల నిరసన తెలిపి గ్రామ సెక్రెటరీ కి వినతిపత్రం లు ఇచ్చారు దీనికి ముఖ్యఅతిథిగా ఎం ఎస్ పి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి రావుగ లా బాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ,మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులు వితంతువులు వికలాంగులను ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000, ఇతర ఆసరా పెన్షన్లు 4000, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000, వెంటనే ఇవ్వాలి ఆమీ ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులు అందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలి లేకపోతే వృద్ధులు వితంతువులు వికలాంగుల సత్త ఏందో త్వరలోనే చూపిస్తాం ఆవేదన వ్యక్తం చేశారు ఈరోజు నిరసన తెలిపిన గ్రామాలు కల్వకోల్ . గట్టుపల్లి. నాగారం. దుబ్బచర్ల . ఆకన్ పల్లి. మంచన్పల్లి. నాగిరెడ్డిపల్లి. సుభాన్ పూర్ . పెండ్యాల. రావిరాల. గంగారం. తుమ్మలూరు. తదితర గ్రామాల్లో నిరసన తెలుపడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ ఎం ఎస్ పి మహేశ్వరంమండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ మాజీ మండల అధ్యక్షుడు జంగన్న మాదిగ మండల ప్రధాన కార్యదర్శి అని కూడా అర్జున్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల్ సోషల్ మీడియాకన్వీనర్ శ్రీకాంత్ మాదిగ గూడెం రాములు మాది,ఆశ పల్లి శంకరయ్య మాదిగ, కొండని మహేందర్ మాదిగ, అన్ని గ్రామాల నుండి వృద్ధులురు వితంతువులు వికలాంగులు అందరూ భారీ ఎత్తున పాల్గొన్నారు,

# ప్రభుత్వ పాఠశాలలో సన్న బియ్యం బువ్వ ఎక్కడ







నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండటం గమనించిన ఎమ్మెల్యే , సంబంధిత మున్సిపల్ అధికారులు, డీఈ తదితరులను అక్కడికే పిలిపించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరువాత విద్యార్థులతో సబితా ఇంద్రారెడ్డి, మాటామంతీ జరిపి, పాఠశాలలో అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సన్న బియ్యం ఇవ్వాలి కానీ, దొడ్డు బియ్యాన్ని వాడుతూ విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు. “సన్న బియ్యం అందిస్తున్నామని అబద్ధాలతో బ్రతికిస్తున్న రేవంత్ సర్కార్ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు క్షీణిస్తున్నాయి” అని ఆవేదన వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజనం సరఫరా చేసే వారికి బిల్లులు ఇవ్వకపోవడంతో, వారు స్వంతంగా ఖర్చు పెట్టి పిల్లలకు భోజనం పెడుతున్న పరిస్థితి ఉందని అక్కడి సిబ్బంది ఎమ్మెల్యే గారికి వివరించారు. దీనిపై సబితా ఇంద్రారెడ్డి,తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, “ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యా వ్యవస్థపై దృష్టి సారించాలని” డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, నాదర్గుల్ మరియు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి







జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలిరావాలి

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడమే

టీడబ్ల్యూజెఎఫ్ ప్రధాన లక్ష్యం

టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన

మహాసభల జిల్లా ఆహ్వాన కమిటీ కన్వీనర్ సురేష్

టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు

ఆహ్వాన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్

**అక్షర విజేత మహేశ్వరం :** ఈనెల 26న కందుకూరులో నిర్వహించే టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ రంగారెడ్డి జిల్లా 3 వ మహాసభలను విజయవంతం చేయాలని మహాసభల జిల్లా ఆహ్వాన కమిటీ కన్వీనర్ సురేష్ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు,ఆహ్వాన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ అన్నారు. శుక్రవారం నాడు బడంగ్ పేట మున్సిపల్ లో నిర్వహించిన టిడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో మహాసభల జిల్లా ఆహ్వాన కమిటీ కన్వీనర్ సురేష్, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు,ఆహ్వాన కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ మహేశ్వరం నియోజకవర్గం యూనియన్ అధ్యక్షుడు తడక నరసింహ, కార్యదర్శి సురేందర్, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యులతో కలిసి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నో జర్నలిస్టు సంఘాలు పనిచేసినప్పటికీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడం విఫలం అయ్యాయని అన్ని సంఘాల కన్నా భిన్నంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం వారి సంక్షేమమే లక్ష్యంగా ప్రధాన ఎజెండాగా టిడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తుందని అన్నారు. జిల్లా మహాసభలను ఎంతో వైభవంగా నిర్వహించాలని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొందరు ఈ మహాసభలను ఇబ్బందులు పెట్టాలని కొన్ని కుట్రలు చేస్తున్నారని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఇబ్బందులు పెట్టిన మహాసభలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం వారి సమస్యలను జిల్లా మహాసభల సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చండీశ్వర్, టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ అధ్యక్షులు తడక నర్సింహా, కార్యదర్శి సురేందర్, చంద్రశేఖర్, నాగేష్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ చేస్తున్న ఆరోపణలు నిరాధారం.. కాంగ్రెస్ పార్టీ ఖండన

**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సిపిఎం పార్టీ వారు గత కొద్ది రోజులుగా చేస్తున్నటువంటి ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని కాంగ్రెస్ మండల కమిటీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం ఎర్రుపాలెం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. భీమవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి పై పదేపదే తప్పుడు రాతలతో సోషల్ మీడియా, పార్టీ పత్రిక నవ తెలంగాణలో ప్రచురించటం అర్థరహితం అని గ్రామంలో కొన్ని లక్షల రూపాయల తన సొంత నిధులు వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న సంగతి ఆ పార్టీ వారికి కూడా తెలిసిన విషయమే అన్నారు. కానీ ఓ వ్యక్తి విషయమైన భూమి వివాదంలో సర్వేనెంబర్ 190 కి చెందినటువంటి ఇద్దరు రైతులు క్రయం పొందిన 3 ఎకరాలు 26 సెంట్లు భూమికి గాను పట్టాదారు పాస్ పుస్తకం లో 3 ఎకరాలు 75 సెంట్లు భూమిని అక్రమంగా నమోదు చేసుకొన్నారని, అటువంటి వారి విషయంలో సిపిఎం పార్టీ నాయకులు తప్పుడు రికార్డు ప్రకారం మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి రికార్డు ప్రకారం తమకు భూమిని చూపించాలని అధికారులను పదేపదే గత రెండు సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా అట్టి భూమికి సరిహద్దుగా ఉన్న ఎన్నెస్పి కి సంబంధించిన భూమిని, రైతులు రహదారిగా ఉపయోగించుకునే భూమిని విడగొట్టి రైతులకు కలపమని మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు చేస్తూ, విడగొట్టమని సిపిఎం నాయకులు ఒత్తిడి చేస్తున్నారు. సదరు రైతులకు వాస్తవంగా ఆ సర్వే నెంబర్ లో రికార్డ్ ప్రకారం. అర్హత కలిగి ఉన్నట్లయితే కోర్ట్ కి వెళ్లి ఉత్తర్వులు తెచ్చుకొని న్యాయ బద్ధంగా హక్కు పొందవచ్చు కదా. అలా కాకుండా వారు క్రయం పొందిన భూమి కంటే అదనంగా తప్పుడు రికార్డుల ను సృష్టించి అధికారులపై, రాజకీయా నాయకులపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.తప్పుడు రికార్డు నమోదు చేయించుకున్న వారిని సిపిఎం నాయకులు వెనకేసుకుని రావడం వారి విజ్ఞత కె వదిలేస్తున్నామన్నారు. తప్పుడు రికార్డు ను కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్ణచంద్రారెడ్డి, గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు కాబట్టి అట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సిపిఎం పార్టీ వారు గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న రైతులను సిపిఎం పార్టీలో చేర్చుకొని పైన తెలిపిన విధంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సోదర సిపిఎం పార్టీ వారు ఆరోపణలు మానుకోవాలని గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని భీమవరం గ్రామ కాంగ్రెస్ నాయుకుడిపై సీపీఎం మండల కమిటీ ఆరోపణలు చేయటం తగదని మండల కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సమావేశంలో మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శీలం శ్రీనివాసరెడ్డి, నాయకులు అనుమోలు కృష్ణారావు, కంచర్ల వెంకట నరసయ్య, యన్నం పిచ్చిరెడ్డి, గుడేటి బాబురావు, దేవరకొండ శ్రీనివాసరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, జంగా రవీందర్ రెడ్డి, దేవరకొండ అనిల్, తదితరులు పాల్గొన్నారు






# స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**అక్షరవిజేత. దేవరకొండ :** దేవరకొండ మున్సిపాలిటీ లో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా, జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ స్కూల్ లో స్వచ్ఛతా ప్రతిజ్ఞ స్వచ్ఛత కాంపిటీషన్లో ప్రైజెస్ డిస్ట్రిబ్యూషన్ చేయించి గ్రౌండ్ మొత్తం క్లీనింగ్ చేయించి ప్లాస్టిక్ వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి ఇంటి వ్యర్థాలను తడి, పొడి మ ప్రమాదకరమైన వర్గాలుగా విభజించడం యొక్క ప్రాముఖ్యత గురించి స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ , స్కూల్ పి టి సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, మున్సిపల్ మేనేజర్ రాకేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్స్ సక్కు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు ఆఫీసర్స్, విద్యార్థినిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ లో పాల్గొనాలి

పరిసరాలు బాగుంటేనే మనం బాగుంటాం

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం పురస్కరించుకుని సేవా పక్షం సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం వికారాబాద్ పట్టణంలో గల శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి గుడి పరిసరాలను శుభ్రపరచటం జరిగిందనీ బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగించడం వల్ల జంతువులు, మానవులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వేయకూడదని, ప్లాస్టిక్ ను తక్కువ మోతాదులో ఉపయోగించాలని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మాధవి, ఉపాధ్యక్షులు గదిగె శివరాజ్,కార్యదర్శి రఘుపతి, ఎర్రోళ్ల లక్ష్మయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ రాఘవేందర్, మీడియా కన్వీనర్ మోహన్ రెడ్డి, కోశాధికారి హనుమంత్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ధన్నారం శ్రీనివాస్, సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి, భాస్కర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాకేష్, పట్లోళ్ల విజయ్ కుమార్, బూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, నరేష్ గార్లు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నియామక పత్రాన్ని అందజేసిన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ.

**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** హన్మకొండ వైష్ణవి గ్రాండ్ హోటల్ లో శుక్రవారం నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం హన్మకొండ లోని వైష్ణవి గ్రాండ్ హోటల్ శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను బీసీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ప్రకటిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ లు, డ్యాగల శ్రీనివాస్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘంలో గత 15 సంవత్సరాలుగా బీసీ కులాల బలోపేతమే తన ఆయువుగా బీసీ జెండానే తన ప్రాణంగా అనునిత్యం పరితపించే పని విధానాన్ని గుర్తించి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు తెలిపారు.

**ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ...**

జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు నన్ను గుర్తించి నాకు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా అధికారికంగా ప్రకటిస్తూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉందని డ్యాగల శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. నన్ను గుర్తించి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ సభ్యులు తాటికొండ విక్రమ్ గౌడ్, యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గొడుగు మహేష్ యాదవ్ రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు మనిమంజరి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు పెండ్యాల రాజు, బీమగాని యాదగిరి గౌడ్, ఎస్టీ, ఎస్సీ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు నర్సింహ నాయక్, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరంగేట్రం నాగరాజు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా కార్యదర్శులు నీలం సుధాకర్ ముదిరాజ్, కౌడగాని రాజీరు, జిల్లా సహాయ కార్యదర్శి మట్ట రమేష్ యాదవ్, నర్సంపేట నియోజకవర్గ నాయకులు మేరుగు శంకర్ లింగం, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజు గౌడ్, దుగ్గొండి మండల ఉపాధ్యక్షుడు చొప్పరి భాస్కర్ ముదిరాజ్, యూత్ మండల ఉపాధ్యక్షుడు బండారి ఉదయ్ కుమార్ చెన్నారావుపేట మండల యూత్ ఉపాధ్యక్షుడు ఎగితి రాము తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్‌లో బీజేపీ నేతలు

సీతాఫల్మండి వీధుల్లో శుభ్రతా కార్యక్రమం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా సేవా పక్వాడ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సీతాఫల్మండి బిజెపి నాయకుడు నరేష్ తెలిపారు. డివిజన్ లోని ఇందిరానగర్ కాలనీలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి, వైష్ణవి స్కూల్లో ఆత్మనిర్భర్, భారత్ వికసిద్భారత్, ఆపరేషన్ సింధూర్ వంటి కార్యక్రమా ల పై పెయింటింగ్ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులను అందించామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ,సేవా పకోడా రాష్ట్ర కన్వీనర్ మల్కా కొమురయ్య పాల్గొన్నారని వివరించారు.

**స్వచ్ఛ భారత్ కార్యక్రమం, వీదులు శుభ్రం చేసిన బీజేపీ నేతలు**

సీతాఫల మండి డివిజన్ ఇందిరా నగర్ రోడ్డు నెంబర్ రెండులో స్వచ్ఛభారత్ నిర్వహించినట్లు సీతాఫల్మండి బిజెపి నేత నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కొమరయ్య,బిజెపి రాష్ట్ర ఉపాధ్య క్షురాలు బండ కార్తిక్ రెడ్డి పాల్గొని స్థానిక వీదులను శుభ్రం చేసినట్లు తెలిపారు.స్వచ్ఛ భరత్ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రవి ప్రసాద్ గౌడ్, మేకల సారంగ పాణి, కృష్ణమూర్తి, రవి ప్రసాద్ గౌడ్, కనకట్ల హరి, భాస్కర్,గిరి ,అంబల రాజేష్, ఆకారం రమేష్, దిలీప్, శ్యామ్, కుమారస్వామి, సందీప్, ప్రభుదాస్ సురేష్, ఉపేందర్, నరహరి శోభ రాణి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడకుందాం



**అక్షరవిజేత బయ్యారం :** భావితరాలకు పచ్చని చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడి మంచి భవిష్యత్ ను ఇవ్వాల్సింది మీరే అని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ యానాల వెంకరెడ్డి అన్నారు. శనివారం బయ్యారం మండలం లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్స్ కార్య క్రమంలో భాగంగా గ్రీన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షపు నీటి కలుషితం కాకుండా సరంక్షణ చేయాలి,ఔషధ తోటలు,వృక్షారోపణ వంటి అం శాలపై విద్యార్థిని విద్యార్థులకు పచ్చదనం ప్రాధ్యాన్యతను వివరించారు. అనంతరం విద్యార్థులతో గ్రీన్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవేంద్రచారీ,మెంటార్ టీచర్ రవీందర్ నాయక్,కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య,ఫీల్డ్ కోఆర్డినేటర్ యాకయ్య, సునీత, లక్ష్మయ్య, ధనుంజయ, రామేశ్వరరావు,లక్ష్మి నారాయణ, దస్తగిరి, సుధాకర్,వి శ్రీనివాస్, శ్రీనివాస్, అరుణ శోభా కుమారి, హత్తిరామ్, రచ్చ వెంకటేశ్వర్లు, దేగం శ్రీనివాస్, విజయ, నజీమా మరియు స్కూల్ ఎర్త్ లీడర్స్ తది

# వెదురుగట్ట లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**అక్షర విజేత, చొప్పదండి :** బతుకమ్మ అనగానే తెలంగాణ ప్రజలకు ప్రత్యేక మైన పెద్ద పండుగ.



ప్రతి యెడు ఈ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు మహిళలు పెద్ద ఎత్తున జరుపుకుంటారు. ఇందులో భాగంగా చొప్పదండిమండల పరిధిలోని వెదురుగట్ట ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. రేపటి నుండి ప్రభుత్వ విద్య సంస్థ లకు ప్రభుత్వం అధికారికంగా బతుకమ్మ పండుగ సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు పాఠశాల విద్యార్థులు గునుగు, తంగేడు, బంతి చామంతి గుమ్మడి ఇలా తీరొక్క పూలతో బతుకమ్మ ను అందంగా పేర్చి అందులో గౌరమ్మ ను పెట్టి పాఠశాల ప్రాంగణం లో కులమాత బేధాలు లేకుండా అందరు కలసి బతుకమ్మ వేడుకను ఆటపాటలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఉపాధ్యాయులు లక్ష్మణ చారి, ఎల్లయ్య, కల్పనదేవి, మధుసూదన్, వెంకటస్వామి, శ్రీనివాస్,ప్రైమరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, అనిత, మహేష్, భాగ్యలక్ష్మి లతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హైబీపీ హైబీపీ ఉన్నవారు తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే.. వీటిని తింటే మీ గుండె సేఫ్..!



ప్రస్తుత తరుణంలో అధిక శాతం మంది ప్రజలు హైబీపీ సమస్యతో బాధపడుతున్నారు. అందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అధిక ఒత్తిడి, ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్తమైన జీవన విధానం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు వంటివన్నీ హైబీపీ వచ్చేందుకు కారణం అవుతున్నాయి. పూర్వం హైబీపీ అంటే కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే వచ్చేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులో ఉన్న వారు కూడా హైబీపీ బారిన పడుతున్నారు. అయితే హైబీపీ ఉందని తేలితే కచ్చితంగా డాక్టర్ సూచన మేరకు జీవితాంతం మందులను వాడాల్సిందే. దీనికి మరో ప్రత్యామ్నాయం లేదు. ఓ వైపు మందులను క్రమం తప్పకుండా వాడుతూనే మరోవైపు వ్యాయామంపై దృష్టి పెట్టాలి. అలాగే పోషకాహారం కూడా తీసుకోవాలి. బీపీని నియంత్రించడంలో ఆహారం ఎంతగానో ముఖ్య పాత్ర పోషిస్తుంది. కనుక హైబీపీ ఉన్నవారు కచ్చితంగా పౌష్టికాహారం తీసుకోవాల్సి ఉంటుంది.

పండ్లు, కూరగాయలు..

బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది. ఈ బెర్రీ పండ్లలో ఆంథో సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తాయి. కనుక హైబీపీ ఉన్నవారు ఈ బెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. అరటి పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారు రోజుకు ఒక అరటి పండును తింటున్నా ఉపయోగం ఉంటుంది. పాలకూర, తోటకూర, కొత్తిమీర, పుదీనా వంటి ఆకుకూరల్లో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. అందువల్ల వీటి జ్యూస్‌ను రోజూ తాగుతున్నా కూడా బీపీని నియంత్రణలో ఉంచుకోవచ్చు. హైబీపీ తగ్గేందుకు బీట్ రూట్ సైతం మేలు చేస్తుంది. బీట్ రూట్‌లో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. ఇవి రక్త నాళాలను ప్రశాంత పరుస్తాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. రోజూ బీట్ రూట్ జ్యూస్‌ను తాగుతుంటే హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

తృణ ధాన్యాలు, చేపలు..

నారింజ, గ్రేప్ ఫ్రూట్, నిమ్మ వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి, ఇతర సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి కూడా రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచి బీపీ తగ్గేలా చేస్తాయి. యాపిల్, కివి, అవకాడోలు, డ్రై యాప్రికాట్స్ వంటి పండ్లను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. చిలగడ దుంపలు, టమాటాలు, బ్రోకలీని కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి కూడా బీపీని అదుపులో ఉంచుతాయి. ఓట్స్, బ్రౌన్ రైస్, హోల్ వీట్ బ్రెడ్, పాస్తా, కినోవా, బార్లీ వంటి తృణ ధాన్యాలు కూడా బీపీ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తాయి. రక్త సరఫరాను మెరుగు పరిచి బీపీని తగ్గిస్తాయి. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. బీపీ నియంత్రణలో ఉండేలా చేస్తాయి. వారంలో ఒకటి లేదా 2 సార్లు చేపలను తింటుంటే మేలు జరుగుతుంది. పప్పు దినుసులు, శనగలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు.

గింజలు, విత్తనాలు..

హైబీపీ ఉన్నవారు టోఫు, సోయా ఉత్పత్తులను తీసుకోవాల్సి ఉంటుంది. సోయా టోఫు, సోయా పాలు, మీల్ మేకర్ వంటివి మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే వృక్ష సంబంధ ప్రోటీన్లు గుండె ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. హైబీపీ ఉన్నవారు కొవ్వు ఉన్న పాలను తాగకూడదు. కొవ్వు లేని పాలను తాగాలి. పెరుగు కూడా కొవ్వు లేని పాలతో తయారు చేసింది అయితే మంచిది. ఇక హైబీపీ ఉన్నవారికి బాదంపప్పు, పిస్తా, వాల్ నట్స్, అవిసె గింజలు, చియా విత్తనాలు, గుమ్మడికాయ విత్తనాలు మేలు చేస్తాయి. వీటిని అన్నీ కలిపి రోజుకు గుప్పెడు తిన్నా చాలు ఎంతో మేలు జరుగుతుంది.

# ఫెడరేషన్ పేరును బదనాం చేస్తే సహించేది లేదు..

టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్




**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ సమావేశం శనివారం దేశాయిపేటలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పాలడుగుల సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వరంగల్ జిల్లా అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా మూడవ మహాసభలు 5 జూలై 2025 న పోచం మైదాన్ లోని కెమిస్ట్రీ భవన్లో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర జాతీయ కమిటీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించి నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. కానీ ఇటీవల ఒకే దినపత్రికకు చెందిన కొంతమంది విలేకరులు గత వారం రోజులుగా టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక అంటూ జిల్లా అధికారులను ప్రజాప్రతినిధులను విలేకరులను తప్పుదారి పట్టిస్తున్నట్లు సమాచారం. అలాంటి వారిని నమ్మకూడదని సహకరించవద్దని అయన విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వారు జిల్లా కమిటీ వేసుకున్న ఆ కమిటీకి ఎటువంటి గుర్తింపు ఉండదని ఆ కమిటీ చెల్లదని రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాము. ఆ కమిటీ చెల్లదని కమిటీ పై చర్యలు కూడా తీసుకుంటామని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించిన విషయాన్ని గమనించగలరు. ఈ సమావేశంలో టి డబ్ల్యూ జేఎఫ్ కార్యదర్శి బొట్ల స్వామి దాస్ ఉపాధ్యక్షులు వెల్ది రాజేందర్, సహాయ కార్యదర్శి బావండ్లపెల్లి కిరణ్ కుమార్ రాంపల్లి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు పెండెల శ్రీనివాస్,సతీష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ఇబ్రహీంపట్నం ఎస్.హెచ్.ఓ ఎం.మహేందర్ రెడ్డి.

సైబర్ నేరాల పై నాగురునానక్ ఇంజినీరింగ్ కాలేజీలో సదస్సు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ నేరాల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పాటించవలసిన పద్దతుల గురించి తరచుగా ఇబ్రహీంపట్నం పోలీస్ లు ప్రజలతో, విద్యార్థులతో మమేకమై అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో సైబర్ నేరాల పట్ల విద్యార్థుల్లో మరింత అవగాహన కల్పించడానికి ఇబ్రహీంపట్నం పోలీస్ ల సౌజన్యంతో శనివారం నాగురునానక్ ఇంజినీరింగ్ కాలేజీలో సదస్సు ఏర్పాటు చేసి ప్రికుస్ ప్రైవేట్ లిమిటెడ్ అదినేత, ప్రఖ్యాత గాంచిన ఇంట్రెప్రెనేర్ శ్రీ ప్రమీల్ అర్జున్ తో విధ్యార్థులకు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరానికి గురైన వెంటనే డయల్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి, అలాగే ఇన్స్టాగ్రామ్ కానీ పేస్ బుక్ లో కొత్త వ్యక్తులు పరిచయం అయినపుడు జాగ్రత్తగా ఉండాలని, కేవైసీ గురించి అలాగే బ్యాంకు డిటైల్స్ ఎవరైనా అడిగిన చెప్పకూడదని విద్యార్థులకు వివరించారు.

# కృష్ణవేణి హై స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి మండలంలోని కృష్ణవేణి హై స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులురకరకాల పూలు సేకరించి బతుకమ్మలు విద్యార్థినీలు సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిది రోజుల బతుకమ్మల ఉత్సవాలపై విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాంబ రాజు ఇన్చార్జి మేడి శంబయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని నారాయణపూర్ గ్రామంలో విషాదం





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనా మండలం లోని నారాయణపూర్ గ్రామానికి చెందేనా గజ్జల తిరుపతి అనే వ్యక్తి తరచు తాగుతూ భార్యతో గొడవలు పడుతూ ఉండేవాడు అదేవిధంగా శుక్రవారం తెల్లవారుజామున 6 గంటలకు భార్య స్రవంతి తో గొడవ పడుతూ తాగిన మైకంలో పక్కనే ఉన్న గొడ్డలి తో భార్య ను నరకడం జరిగింది. మృతురాలికి ఇద్దరూ పిల్లలు ఒక కొడుకు కూతురు కలరు. మృతురాలి తమ్ముడు టేకుమట్ల సంజయ్ పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసిన ఎస్సై రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన మహిళ దారుణ హత్యకు గురైన విషయం తెలుసుకున్న జిల్లా ఏ ఎస్పీ చిత్తరంజన్ కుమార్ రెబ్బెన సీఐ సంజయ్ ఎస్సై వెంకటకృష్ణ తో కలసి నారాయణపూర్ గ్రామానికి వెళ్లి హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com